09-06Pg1exHMNWJQE:Layout 1 6/9/23 12:11 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 129, పేజీలు : 10+6 వెల : 6.50

కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ డాల్ లేక్ 13లో
గ్యాంగ్‌స్టర్ హత్యకు రూ. 20 లక్షల సుపారీ

## ఉత్తమ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు

### అవార్డులు ప్రదానం చేస్తామన్న సిఎం జగన్

### 12 నుంచి విద్యాకానుక కిట్ల పంపిణీ

### నాడు, నేడు రెండోదశ కింద పాఠశాలల అభివృద్ధికి రూ. 3,287.08 కోట్లు

### డిసెంబర్‌కు పనులన్నీ పూర్తి: సిఎం జగన్



గురువారం 2023-24 విద్యాక్యాలెండరును విడుదల చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆశయాలకు తగినట్లుగానే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 10వ తరగతి విద్యార్థులు సాధించిన విజయాలు ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలకు నిదర్శనమన్నారు. అన్ని తరహా ప్రభుత్వ పాఠశాలల్లో టాప్-10 ర్యాంకులను 64 మంది విద్యార్థులు సాధించారనే అధికార నివేదికను గమనిస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ఇదే పరిస్థితి ప్రభుత్వ కళాశాలల్లో ఉందన్నారు. టాప్-10 ర్యాంకులను 27 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంతటి ప్రతిభను చూపించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ఇస్తామన్నారు. విద్యాశాఖపై సిఎం జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. 2023-24 విద్యాక్యాలెండరును ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటి బాలికలకు, రెండోది కో-ఎడ్యుకేషన్‌గా ఉండాలన్నారు. జనభా అధికంగా ఉన్న ఆ మండలంలోని రెండు గ్రామాలు, పట్టణాల్లో రెండు హైస్కూళ్లను ఏర్పాటు చేసి, వాటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. నాడు, నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు. సరిపడిన సిబ్బంది లేని చోట కొత్త సిబ్బందిని నియమించాల ≫2



## నింగిలోకి దూసుకెళ్లిన 'అగ్ని' జ్వాల

### 'ప్రైమ్' పరీక్ష సక్సెస్

**బాలాసోర్, జూన్ 8:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన వ్యూహాత్మక, అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని' ప్రైమ్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని శ్రేణి క్షిపణుల్లో ఒకటైన దీనిని ఒడిశా తీరంలోని బాలాసోర్ వద్ద బుధవారం పరీక్షించారు. ఈ ప్రయోగంలో అగ్ని ప్రైమ్ నిర్ణీత లక్ష్యాలను ఛేదించి ≫2

## ఎ-8 అవినాష్

### వివేకా హత్యకేసులో అవినాష్‌ను 8వ నిందితుడుగా చేర్చిన సిబిఐ



- కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో అవినాశ్, భాస్కర్‌రెడ్డి ప్రమేయం
- తండ్రీ, కుమారుడు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు యత్నం
- శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే హత్యాస్థలికి అవినాష్ చేరిక
- భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే
- భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక విషయాలు
- అవినాష్‌ను అరెస్ట్ చేసిన విషయాన్ని సిబిఐ గోప్యంగా ఉంచడం మరో ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై గురువారం సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. దీనిపై శుక్రవారం సిబిఐ కోర్టు తీర్పును వెలువరించనుంది. కాగా, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో సిబిఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ కేసులో సిబిఐ ఎనిమిదో నిందితుడగా చేర్చింది. గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో అవినాష్‌రెడ్డిని సహనిందితుడిగా పేర్కొన్నారు తప్ప ఎక్కడా కూడా నిందితుడిగా చెప్పలేదు. కానీ, ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో మాత్రం ఏ8గా సిబిఐ ప్రస్తావించింది. వివేకా హత్యకు కుట్ర, సాక్ష్యాలను చెరిపివేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని, దీనికి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సిబిఐ పేర్కొంది. కేసును పక్కదారి పట్టించే విధంగా, సాక్షులను ప్రభావితం చేసేందుకు భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి అడుగడుగునా ప్రయత్నిస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఎన్. శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి చేరారు.

ఉదయం 5.20కి ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. కేసు పెట్టొద్దని పోస్టుమార్టం వద్దని సిఐ శంకరయ్యకు అవినాష్, శివశంకర్ంరెడ్డి చెప్పారు. సిబిఐకి, కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభపెట్టే ప్రయత్నం చేశారు. ఇలా దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి అనేక ప్రయత్నాలు చేశారు. వివేకా హత్య విషయం సిఎం జగన్‌కు ఉదయం 6.15కి ముందే తెలుసని సిబిఐ పునరుద్ఘాటించింది. వివేకా పిఏ బయటకు చెప్పక ముందే జగన్‌కు తెలుసని దర్యాప్తులో గుర్తించామని సిబిఐ పేర్కొంది. ఈ దశలో భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే దర్యాప్తును, కీలక సాక్షులను ప్రభావితం చేస్తారు. కడప, పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్‌రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి, అతన్ని అరెస్ట్ చేసినప్పుడు కడపలో జరిగిన ధర్నాలు, ప్రదర్శనలే భాస్కర్‌రెడ్డి బలానికి నిదర్శనం. భాస్కర్‌రెడ్డి బయట ఉంటే చాలు ≫2



## కేరళను తాకిన రుతుపవనాలు

### తెలుగు రాష్ట్రాలకు ఆలస్యమయ్యే అవకాశం!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారత వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారమే కేరళను తాకినట్లు అధికారికంగా ప్రకటించింది. అంతకు ముందు శుక్రవారం రుతుపవనాలు కేరళను తాకొచ్చని ఐఎండి అంచనా వేసింది. అయితే ఒకరోజు ముందుగానే చేరుకుంది. రుతుపవనాల రాక ప్రభావంతో రానున్న 48 గంటల్లో కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

ఇక తెలుగురాష్ట్రాల్లో కాస్త ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశించి అవకాశం ఉందని చెబుతోంది. వారం తర్వాతే అంతటా వర్షాలు ఉంటాయని పేర్కొంది. ఈ యేడాది దోబూచులాడిన రుతుపవనాలు, ఆలస్యంగా ≫2



ఈ-ఆటోలకు ఫ్లాగ్‌జెండా ఊపుతున్న సిఎం జగన్

## చెత్త సేకరణలో ఇ-ఆటోలు

### పారిశుద్ధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు

### జెండాఊపి ఇ-ఆటోలను లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంతటా ఆరోగ్యవంతమైన వ్యవస్థ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సిఎం పునరుద్ఘాటించారు. అందుకు అనుగుణంగా రాష్ట్రానికి క్షేత్రస్థాయి నుంచి నగర పాలక సంస్థలవరకు స్వచ్ఛంగా ఉంచుతున్నామన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరుస్తూ, క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందిస్తున్నారు. చిన్న, చిన్న మున్సిపాలిటీలను సైతం చెత్త రహితంగా మారుస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు వీలుగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా చిన్న పురపాలక ≫2

## ఎపికి 5 తెలంగాణకు 12

### కొత్త మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం

### దేశ వ్యాప్తంగా 50 కాలేజీలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** దేశంలో కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణలో 12 కొత్త మెడికల్ కాలేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో (ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం జిల్లాల్లో) ఐదింటికి ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీల్లో 150 సీట్లతో మొదలు కానున్నట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్‌లలో కొత్త కాలేజీల ఏర్పాటుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో ఆరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సిఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో ఫాదర్ కొలంబో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మిగిలిన అన్ని కాలేజీలు ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే వైద్య రంగంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ మొదటి స్థానం సాధించడమే లక్ష్యంగా ఆ శాఖ ప్రణాళికలు రచిస్తోంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు కావడం చాలా గర్వకారణమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో మంకమ్మతోట పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నగర మేయర్ సునీల్‌రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేయడంతో పాటు కరీంనగర్ జిల్లా మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపితో 'నువ్వా, నేనా'!

### 450 సీట్లలో అధికారపార్టీపై ఒకే విపక్షం పోటీ!

### ఎవరి బలం ఉన్న చోట ఆ పార్టీ బరిలోకి

**న్యూఢిల్లీ, జూన్8:** వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఉమ్మడిగా ఎదుర్కొనే విషయంలో వ్యూహాన్ని రూపొందించడానికి ప్రతిపక్ష పార్టీలు ముహూర్తం ఖరారు చేశాయి. ఈ నెల 23న బీహార్‌లోని పాట్నా వేదికగా విపక్ష నేతలు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా అభ్యర్థుల ఎంపికలో ఓ ముఖ్యమైన ఎజెండాపై ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అత్యధిక స్థానాల్లో బిజెపిపై ద్విముఖ పోరుకు దిగాలని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో కనీసం 450 స్థానాల్లో ఈ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలని విపక్షాలు భావిస్తున్నట్లు సమాచారం. అంటే ఈ స్థానాల్లో బిజెపి అభ్యర్థిపై ప్రతిపక్షాల్లో కేవలం ఒకపార్టీ నుంచే అభ్యర్థిని నిలబెడతారన్న మాట. బిజెపి వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆలోచన చేసినట్లు తెలుస్తున్నది. జూన్23న ఈ వ్యూహంపై ప్రధానంగా చర్చించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యూహంలో భాగంగా ప్రాంతీయ పార్టీలు తమకు బాగా పట్టున్న నియోజవర్గాల్లో బిజెపిపై నేరుగా బరిలోకి దిగుతాయి. ఇక జాతీయ పార్టీలు అధికార బిజెపికి ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న రాష్ట్రాల్లోకాంగ్రెస్, ఆయా జాతీయ పార్టీల అభ్యర్థులను నిలబెట్టనున్నారు. ఈ ఫార్ములాను తొలుత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. అయితే ఆచరణలో ఇది సాధ్యమేనా?అన్నదే ఇక్కడ ప్రధాన సమస్య. ఎందుకంటే జాతీయ స్థాయిలో విపక్షాలైన రెండు పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. దీంతో ఈ అంశంపైనా విపక్షాలు చర్చించనున్నట్లు సమాచారం.

విపక్షాల భేటీకి పాట్నా వేదికగా ఎంచుకున్నందుకు ఓ కారణం ఉంది. ఈ నగరం విపక్ష రాజకీయాలకు హబ్‌గా పేరొందింది. గతం లోనూ ఇక్కడ ప్రతిపక్షాల సమావేశం జరిగింది. ఎమర్జెన్సీ తర్వాత నాటి అధికార కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఆ భేటీ జరిగింది. అయితే ఈ సారి బిజెపికి వ్యతిరేకంగాజరుగుతున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ కూడా పాల్గొంటుంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలో జరిగే సమావేశానికి కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, హాజరయ్యేందుకు అంగీకరించారు. ఇంకా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఝార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఎన్సీపి, శివసేన అధినేతలు శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే తదితరులు పాల్గొంటున్నారు.

ముక్కలుగా కోశాడు.. కుక్కర్‌లో ఉడికించాడు! 13లో
● శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య ● ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని ఘాతుకం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి

## అంబాపురం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అరెస్ట్

### విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లు నమోదు చేసిన కేసులో అరదండాలు

**విజయవాడ క్రైం,జూన్ 8,ప్రభాతవార్త:** విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లుగా టు టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసులో అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి రవీంద్రరెడ్డిని అరెస్ట్ చేసినట్లు డిసిపి వేజెండ్ల అజిత పేర్కొన్నారు. గురువారం విజయవాడ, టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా, యటపాక మండలం, రాఘవాపురానికి చెందిన యువతి విజయవాడ, అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో 2017 నుండి 2020 వరకు జిఎన్‌ఎం నర్సింగ్ కోర్సు చదివింది. ఆ సమయంలో సదరు కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి తనతో అనేక సార్లు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు అదే విధంగా సర్టిఫికెట్‌లను ఇవ్వనని భయపెట్టి, బలవంతంగా పలుమార్లు ≫2

09-06Pg2exHMNWJQE:Layout 1 6/9/23 12:12 AM Page 1





గురువారం బెల్గ్రేడ్‌లో సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ రాష్ట్రపతి ముర్ముకు ఘనస్వాగతం పలికిన దృశ్యం

# జగనన్న ఆణిముత్యాలు

>> న్నారు. వరుసగా నాలుగవ ఏడాది జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు.విద్యాకానుకలో ఏ వస్తువులో నాణ్యత లేకుండా చూడాలన్నారు.జూన్12వ తేది నుంచి పాఠశాలలు తెరుస్తున్నందున ఆ రోజుకు విద్యాకానుక అందాలన్నారు.ఒక వారోత్సవంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు విద్యాకానుక నాణ్యత విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.నాణ్యత పాటించేలా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాతో నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు.ఇప్పటికు 93శాతం విద్యాకానుక వస్తువులను నిర్దేశిత కేంద్రాల్లో పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. సిఎం ఆదేశాలకు మేరకు పుస్తకాలన్నింటికి కుడా సిద్ధం చేసామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.మొదటి దశ నాడు,నేడు పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ఆరో తరగతి పైబడిన తరగతుల్లో ఐఎఫ్‌సీ ప్యానెల్స్ ఏర్పాటుపైన సిఎం జగన్ సమీక్ష నిర్వహించారు.ప్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపైన సిఎం జగన్ ఆరా తీసారు.ఫ్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపై సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు. ప్యానెల్స్ ఎలా వినియోగించాలన్న అంశంపై వీడియో కంటెంట్ టీచర్లుకు పంపించాలని సిఎం జగన్ అన్నారు. కంపెనీల ప్రతినిధులు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీలకు శిక్షణ ఇస్తారని,వీరి ద్వారా టీచర్లుకు శిక్షణ ఇస్తామని అధికారులు సీఎం జగన్ తెలిపారు.ఐఎఫ్‌పీలతో పాటు స్మార్ట్ టీవీల వినియోగం, ట్యాబులు,బైజూస్ యాప్‌పైనా టీచర్లుకు శిక్షణకు అందిస్తామన్నారు. నాడు,నేడు రెండో దశ కింద చేపట్టిన పనుల ప్రగతిని సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షించారు. నాడు,నేడు రెండో దశ కింద ఇప్పటికే రూ.3,287.08 కోట్లు ఖర్చు చేసామని అధికారులు వెల్లడించారు.22,224 స్కూళ్లలో రెండో దశ నాడు,నేడు పనుల జరుగుతాయన్నారు. డిసెంబరు నాటికి నాడు,నేడు రెండో దశ పనులు పూర్తవుతాయని తెలిపారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు,ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సీఎం జగన్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. ఏటా గోరుముద్ద అనే మధ్యాహ్నం భోజనంలో రాగి జావ ఇవ్వడం వలన ప్రభుత్వంపై రూ.86 కోట్లు అదనపు భారం పడుతుంది. రాగి జావ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తం మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లుతో,పాఠశాలలవ విద్యార్థులతో మాట్లాడారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిల్లలకు సదుపాయాలు కల్పించడం సహా మేధో వికాసం పెంచడంపై ప్రత్యక దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు.అలా చేయడం వలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్ధంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయకూడదన్నారు.ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబిరెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ ఎంవి శేషగిరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం హాజ్‌యాత్రికులతో కలిసి మాట్లాడుతున్న సిఎం జగన్

## హాజ్ యాత్రికులతో కలిసి సిఎం జగన్ ప్రార్ధనలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:**ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు.హాజ్ యాత్రికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు.వారికి ప్రభుత్వం ఆర్దికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు, గురువారం సాయంత్రం గుంటూరుజిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఏర్పాటు చేసిన హాజ్ యాత్రికులు శిబిరానికి సీఎం జగన్ వెళ్ళారు.అక్కడ నుంచి హాజ్‌యాత్ర బృందం బయలుదేరనున్న సమయంలో సిఎం జగన్ వారిని కలిసారు.వారితో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. హాజ్ యాత్రికులు తొలిసారిగా నంబూరు శిబిరం నుంచి బృందంగా బయలుదేరుతున్నారు. వారితో కలిసి ప్రార్ధనలు చేసిన అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం తరపున హాజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం ప్రభుత్వ ప్రజాభ్యున్నతి,సంక్షేమ కార్యక్రమాల గురించి, ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని సిఎం జగన్ తెలిపారు. హాజ్ యాత్రలో మీకు ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందన్నారు.హాజ్ యాత్రలో ఇబ్బంది తలెత్తకుండా కమిటీని పంపిస్తున్నామని తెలిపారు.హాజ్ యాత్రికులకు ఏ సమస్య వచ్చినా అంజాద్ బాషా చూసుకుంటున్నారన్నారు.తనతో పాటు, అంజాద్‌పాషా, అధికారులు మీకు అందుబాటులో ఉంటారని సీఎం జగన్ హాజ్ యాత్రికులకు సీఎం జగన్ భరోసా ఇచ్చారు.సీఎం జగన్ ముస్లిం మైనార్టీలకు ఇస్తున్న సహకారం పట్ల డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎ-8 అవినాష్

>> పులివెందులలో సాక్షులు ప్రభావితమైనట్లే. భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే. సాక్షులను,ఆధారాలను ప్రభావితం చేస్తే కేసుకు పూడ్చలేని నష్టం. దర్యాప్తునకు సహకరించానని భాస్కర్‌రెడ్డి చెప్పడం అబద్ధం. కడప ఎస్పీ సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డిపై గతంలో 3 కేసులు ఉన్నాయి.
పేలుడు పదార్థాల చట్టం సహా 3 కేసులు గతంలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో రెండు కేసులు వీగిపోగా, మరొకటి తప్పు కేసుగా తేల్చి కొట్టివేశారు. కేసుల ప్రకారం భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. వివేకా హత్య కేసులో ప్రమేయాన్ని చూసినా.... భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకమే. ఏప్రిల్ 16 నుంచి జైల్లో ఉన్నంత మాత్రాన బెయిల్‌కు కారణం కారాదు. దస్తగిరి విషయంలో దర్యాప్తు నిష్పక్షపాతంగానే ఉంది. దస్తగిరికి కడప కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దస్తగిరి అరెస్ట్ చేసి రూ.20వేలు,ఇద్దరి పూచీ కత్తుతో బెయిల్‌పై విడుదల చేశాం. రక్తం మరకలు తుడవక ముందే ఫోటోలు,వీడియో తీశారు కాబట్టి సాక్ష్యాలకు ఆటంకం లేదన్న వాదన సరికాదు. బెయిల్ సమయంలోనే సాక్ష్యాలను లోతుగా పరిశీలించడం తగదు.ప్రస్తుత దశలో సాక్ష్యాలను పరిశీలించడం ప్రాసిక్యూషన్‌కు నష్టం అని సిబిఐ వెల్లడించింది. ఇదిలా ఉండగా, వివేకానందరెడ్డి హత్య కేసులో గోప్యంగా కీలకపరిణామం చోటు చేసుకున్నట్లు తెలిసింది.
ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని గత శనివారం (జూన్ 3,2023) అరెస్ట్ చేసి, ఆ వెంటనే విడుదల చేసినట్లు సమాచారం. మే31న హైకోర్టు ముందస్తు బెయిల్ ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులు, రూ.5లక్షల పూచీకత్తుపై అవినాష్ రెడ్డిని విడుదల చేసినట్లు తెలిసింది. అవినాశ్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే విడుదల చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసిన సిబిఐ, వివేకా హత్యకేసులో ఇప్పుడు అవినాష్‌రెడ్డిని ఏ8గా చేర్చడం గమనార్హం. అవినాష్‌రెడ్డి అరెస్ట్‌ను సిబిఐ గోప్యంగా ఉంచడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్ అని పేర్కొన వచ్చు.

**భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు: సునీత**

వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత కోరారు. ఈమేరకు సిబిఐ కోర్టులో లిఖితపూర్వక వాదనలు సమర్పించారు. వివేకా హత్య కేసు లోతుగా దర్యాప్తు జరగాల్సి ఉందని, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులను,దర్యాప్తును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. భాస్కర్‌రెడ్డి ప్రమేయంపై పలువురు సాక్షుల వాంగ్మూలాలు ప్రస్తా వించారు. మరోవైపు వివేకాహత్య కేసులో సిబిఐ న్యాయవాదికి సాయంచేసేలా అనుమతించాలని సునీత దాఖలు చేసిన పిటీషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16కు సిబిఐ కోర్టు వాయిదా వేసింది.

# 'అగ్ని' జ్వాల

>>నట్లు అధికారులు గురువారం వెల్లడించారు. ఎపిజె అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డివో) బుధవారం రాత్రి ఈ ప్రయోగంనిర్వహించింది.
అభివృద్ధి దశల్లో మూడుసార్లు విజయవంతంగా పరీక్షించారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి వాటిని విభిన్న లొకేషన్లలో అమర్చి దీన్ని ప్రయోగించారు. క్షిపణిపూర్తిస్థాయి సామర్థ్యం అందుకుందని ఈ పరీక్షతో తేలింది.

# కేరళను తాకిన రుతుపవనాలు

>> ప్రవేశించాయి. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పడమట గాలులు కొనసాగుతున్నాయి. అంతకుముందు పశ్చిమ గాలుల లోతులో పెరుగుదల, ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్, కేరళ తీర ప్రాంతాలపై మేఘావృతం ఉధృతం కావడం వంటి పరిణామాలు కనిపించాయి. తెలంగాణలో మూడు రోజుల పాటు అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది వాతావరణ శాఖ. అయితే గురు, శుక్రవారాల్లో ఆదిలాబాద్, కొమరంబీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎపికి ఉపశమనం కాస్త ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తోంది.

# ప్రిన్సిపాల్ అరెస్ట్

>> తనతో లైంగికదాడికి పాల్పడ్డాడని, మూడు సార్లు గర్భ నిరోధక మాత్రలతో గర్భస్రావం చేయించాడని, అనంతరం అనారోగ్య సమస్యల వలన జిఎన్‌ఎం నర్సింగ్ ట్రైనింగ్ చేయలేక స్వగ్రామం వెళ్లిపోయానని, ఈ నెల5న ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడని న్యూస్ ఛానెల్స్‌రాగా సదరు యువతి టు టౌన్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేసింది. ఫిర్యాదుపై ఫోక్సో చట్టంతో పాటు ఎస్‌సి ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం,తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు. సదరు సంఘటనపై నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని, తన పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, టు టౌన్‌సిఐ ఎ.సుబ్రహ్మణ్యం,వారి సిబ్బందితో సదరు ఘటనపై విచారించి, నిందితు డైన ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

## మాగుంట రాఘవ్‌కు బెయిల్... సుప్రీంకు ఈడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** ఢిల్లీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు బెయిల్ పిటీషన్‌ను తిరస్కరిస్తే ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చిందని కోర్టు దృష్టికి అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) తీసుకొచ్చారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై వెంటనే విచారణ చేపట్టి స్టే ఇవ్వాలని ఏఎస్‌జీ కోరారు. ఈడీ దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపడతామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ రమేశ్ బిందాల్‌తో కూడిన వెకేషన్ బెంచ్ తెలిపింది. మాగుంట రాఘవకు 15రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ బుధవారం ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# చెత్త సేకరణలో ఇ-ఆటోలు

>> సంఘాల్లో చెత్త సేకరణకు పర్యావరణ హితంగా ఉండే విద్యుత్తు ఆటోలు(ఈ- ఆటోలను) ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఒక్కొక్కటి రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తంగా రూ.21.18కోట్లు వ్యయంతో కొనుగోలు చేసారు. దీని వలన చెత్తసేకరణ సులభతరం కావడంతో మున్సిపాలిటీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి.ఇది మున్సిపాలిటీలపై పెద్దగా ఇంధన భారం పడకుండా నియంత్రిస్తుంది. గురువారం తాడేపల్లిలోని తన కార్యాలయం వద్ద సిఎం జగన్ ఈ ఆటోలను క్లాప్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వీటిని 36 మున్సిపాలిటీలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ఆరంభించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ "ఈ- ఆటోల " డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సాధికారతను కల్పించడం కోసం ఈ-ఆటోల బాధ్యత అప్పగించిందన్నారు.79 యుఎల్‌బీలలోని గృహాలనుండి వేరు చేయబడి వ్యర్థాల సేకరణ కోసం గ్రేడ్-11 , దిగువ గ్రేడ్ యుఎల్‌బిల్లో ఈ-ఆటోలను సరఫరా చేయాలనే నిర్ణయం చేసామన్నారు. వినియోగదారుల చార్జీ నుంచి డీజిల్ / సీఎన్‌జి ఆటోల నిర్వహణ, నిర్వహణ ఖర్చులను భరించలేని, బలహీనమైన ఆర్థికస్థితిని కలిగివున్న యుఎల్‌బిలు ఈ- ఆటోలను అమలు చేయడానికి ప్రతిపాదించబడినట్లు తెలిపారు.జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72కోట్లతో 123 మున్సిపాలిటీల్లోను 40లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం,ఆకుపచ్చ,ఎరుపు రంగుల్లోని 120లక్షల చెత్తబుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్,సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లును వినియోగిస్తోంది. గుంటూరు, విశాఖపట్టణంలో వేస్టు టు ఏనర్జీ ప్రాజెక్టులను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.
రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్దికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. గ్రామాలు. పట్టణాల్లో శానిటేషన్,క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సివుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు.కార్యక్రమం అమలులో చిత్తశుద్దిలోపించకూడదన్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలుండాలన్నారు. వాటిని అనుసరించి అన్ని విధాలుగా ఆలోచించి కార్యచరణను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామం.పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.
మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలన్నారు.చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఎర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు,మంత్రి ఉషాశ్రీచరణ్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**శంఖవరం, జూన్8, (ప్రభాతవార్త):** విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం కొత్త ముసలయ్య పేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురంకు చెందిన ముగ్గురు మోటారు సైకిల్‌పై ఒంటి మామిడి నుండి శ్రీరాంపురం వెళ్తుండగా ముసలయ్య పేట వద్ద ట్రాక్టర్ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారని తెలిపారు. ముగ్గురు యువకులు కాకినాడ జిల్లా వాసులు కావడంతో ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే శ్రీరాంపురం గ్రామస్థులు శోక సంద్రంలో మునిగారు.

**ప్రకాశం జిల్లాలో మరో ముగ్గురు మృతి**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని మర్లపాడు వెళ్లే రహదారిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన బందిల కోటిరత్నం(35) అనే మహిళ, బందిల ప్రవీణ్ కుమార్(16), ఎం.నిడమానూరుకు చెందిన మేలం దిలీప్‌కుమార్(22)లు మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురెదురుగా వచ్చే మోటారు సైకిల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఖాదర్ భాషా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:08/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 687593
2nd Prize Rs.7000/- 79209
3rd Prize Rs.3500/-
15609 43430 43789 45997 61457
64758 76845 84326 91150 92656
4th Prize Rs.200/-
1986 2237 2352 3274 5631 7533 7774
7800 8104 9113
5th Prize Rs.100/-
0139 0709 2143 2443 2642 3036 7139
7653 7874 8305
6th Prize Rs.50/-
0012 1978 3828 5252 6194 7453 8886
0263 2035 3973 5290 6217 7470 9019
0408 2177 3987 5295 6334 7512 9118
0463 2240 4144 5367 6398 7591 9152
0567 2345 4220 5368 6431 7608 9256
0796 2408 4274 5565 6453 7709 9446
0814 2672 4533 5570 6495 7935 9577
0819 2946 4576 5588 6566 8066 9682
0825 3021 4602 5603 6671 8162 9711
1220 3323 4765 5630 6706 8339 9792
1376 3440 5006 5641 6770 8446
1445 3485 5031 5752 6885 8620
1694 3563 5047 5861 6990 8661
1720 3646 5098 6088 7019 8761
1739 3740 5127 6142 7039 8870

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 168530
2nd Prize Rs.7000/- 27913
3rd Prize Rs.3500/-
00068 03620 07000 30132 39574
43829 53204 72094 83834 89692
4th Prize Rs.200/-
0070 2641 3230 3813 5206 5256 5774
6081 6281 8705
5th Prize Rs.100/-
0855 1718 3048 3154 5057 5528 6601
7748 9594 9956
6th Prize Rs.50/-
0076 1348 2440 4696 5976 7318 8484
0147 1350 2626 4841 6004 7326 8498
0293 1361 3015 5118 6200 7463 8607
0428 1392 3096 5219 6251 7609 8820
0444 1450 3162 5244 6292 7803 8916
0472 1477 3247 5261 6348 7834 9030
0556 1527 3347 5266 6362 7954 9184
0582 1554 3492 5327 6371 7964 9430
0727 1682 3525 5359 6376 7966 9501
0783 1780 3794 5496 6430 7972 9746
0849 1886 4009 5579 6437 8146
1047 2027 4451 5595 6679 8169
1061 2183 4474 5796 6879 8221
1334 2290 4664 5884 6917 8301
1339 2336 4681 5925 7028 8338

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:08/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 858644
2nd Prize Rs.7000/- 05829
3rd Prize Rs.3500/-
01595 12332 13477 24786 50325
54361 80837 85440 87154 93284
4th Prize Rs.200/-
0274 2549 3101 3210 4504 4761 6435
6535 7238 9846
5th Prize Rs.100/-
0344 1915 2782 3725 4207 4582 4686
7274 8478 9549
6th Prize Rs.50/-
0078 0945 2318 4434 5369 7309 8646
0081 1098 2616 4435 5546 7510 8783
0090 1360 2784 4562 5704 7526 8911
0222 1365 2901 4567 5739 7556 9090
0267 1376 2924 4614 6117 7772 9333
0476 1466 3282 4650 6144 7824 9376
0506 1481 3481 4714 6183 7930 9406
0556 1681 3684 4763 6199 8124 9608
0615 1686 3736 4916 6307 8213 9773
0655 1806 3821 4970 6322 8236 9784
0687 1890 4021 4991 6579 8304
0754 1964 4260 5197 6606 8306
0757 2048 4305 5281 6855 8401
0913 2060 4364 5296 6988 8490
0924 2301 4407 5336 7127 8541

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 665525
2nd Prize Rs.7000/- 08880
3rd Prize Rs.3500/-
02406 14489 22860 31148 43079
51303 59701 80141 81618 94787
4th Prize Rs.200/-
0799 1003 1318 1923 2773 2889 5839
8454 8815 9332
5th Prize Rs.100/-
0084 0378 2076 2661 2969 7034 7639
8313 8514 8733
6th Prize Rs.50/-
0109 1491 2086 3354 5151 7350 8912
0197 1544 2162 3492 5183 7518 9001
0253 1628 2171 3574 5222 7529 9192
0255 1667 2196 3628 5392 7589 9266
0325 1688 2203 3931 5956 7626 9375
0417 1727 2483 4029 6166 7627 9575
0538 1759 2488 4106 6223 7657 9631
0615 1770 2735 4180 6227 7738 9742
0638 1782 2769 4246 6287 7864 9743
0729 1823 2834 4346 6342 7900 9864
0746 1836 2985 4483 6467 7920
0920 1843 3033 4531 7015 8051
0978 1892 3081 4590 7225 8415
1052 1987 3091 4741 7237 8420
1277 2072 3127 5049 7274 8716

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:08/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 194276
2nd Prize Rs.7000/- 17587
3rd Prize Rs.3500/-
15666 20098 21180 26394 27735
45457 60409 65250 79083 98594
4th Prize Rs.200/-
0992 1016 1924 4362 4691 5235 5355
6087 6267 7708
5th Prize Rs.100/-
2105 3577 3742 4578 4730 5238 5282
5649 6351 8897
6th Prize Rs.50/-
0005 1621 3780 5187 6212 7385 8869
0146 1669 3791 5190 6324 7616 8957
0180 1810 4070 5221 6695 7789 8993
0389 2318 4136 5421 6768 7791 9154
0485 2365 4161 5429 6886 7802 9250
0507 2485 4254 5436 6889 7851 9334
0680 2650 4284 5483 6894 7871 9393
0720 2705 4365 5487 6921 7886 9618
0963 2834 4497 5576 6925 8062 9748
1050 3105 4581 5688 7005 8088 9959
1252 3238 4600 5967 7012 8172
1331 3269 4864 5992 7134 8370
1357 3355 4880 6086 7214 8523
1492 3371 4902 6134 7254 8688
1545 3532 5050 6174 7368 8817

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 469687
2nd Prize Rs.7000/- 38157
3rd Prize Rs.3500/-
06617 09482 36144 46266 47174
47392 54357 54693 83133 96826
4th Prize Rs.200/-
0228 1723 3716 4958 5364 6360 7724
7866 8617 8914
5th Prize Rs.100/-
0198 0447 1284 1720 2557 3777 4700
4962 6813 9897
6th Prize Rs.50/-
0033 1454 4056 5631 7177 8390 9477
0274 2000 4084 5672 7199 8394 9493
0294 2283 4085 5722 7457 8396 9596
0305 2298 4118 5792 7543 8405 9612
0325 2390 4475 5869 7594 8414 9621
0361 2590 4521 5881 7794 8446 9622
0372 3062 4645 5888 7879 8601 9631
0460 3096 4739 6265 7892 8631 9661
0497 3102 4812 6356 7943 8790 9869
0521 3372 4929 6427 7972 8844 9972
0628 3612 5312 6483 8030 8925
0854 3673 5315 6588 8108 8987
0938 3842 5440 6596 8133 9224
1227 3949 5491 6654 8218 9277
1236 4007 5504 6672 8296 9437

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:08/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 213145
2nd Prize Rs.7000/- 93812
3rd Prize Rs.3500/-
28533 31677 47777 58138 61182
72331 80425 95160 95598 97715
4th Prize Rs.200/-
1418 2310 2666 3696 3871 4159 4638
5549 5854 9440
5th Prize Rs.100/-
0156 0723 1419 2172 3221 4513 4842
5121 6361 9180
6th Prize Rs.50/-
0044 2522 3461 4552 6263 7423 8940
0358 2806 3484 4614 6292 7436 9098
0665 2877 3537 4654 6305 7724 9215
0767 2903 3699 4731 6401 7752 9356
0818 2954 3739 4892 6418 7984 9420
1100 3015 3760 4976 6508 8042 9586
1125 3077 3809 5146 6542 8044 9717
1256 3096 3839 5663 6568 8060 9823
1396 3226 3866 5770 6610 8284 9922
1786 3245 3991 5794 6634 8301 9968
2015 3295 4100 5998 6676 8536
2139 3357 4121 6008 6693 8545
2292 3368 4243 6021 6827 8807
2302 3384 4324 6251 6961 8893
2307 3443 4368 6257 7371 8926

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 786988
2nd Prize Rs.7000/- 54388
3rd Prize Rs.3500/-
01460 04263 18563 26289 26604
55610 61118 68483 83168 83172
4th Prize Rs.200/-
0635 0703 0970 4123 5049 5608 6086
6244 6421 7309
5th Prize Rs.100/-
0276 0826 3244 4328 4498 4518 6393
7194 7917 9032
6th Prize Rs.50/-
0000 1090 3206 4910 6678 7999 9305
0053 1774 3248 5118 6829 8025 9337
0098 1874 3384 5247 6911 8224 9425
0129 1926 3514 5265 6922 8297 9625
0162 2353 3608 5327 7132 8309 9638
0192 2422 3784 5678 7200 8625 9790
0318 2438 3901 5710 7372 8737 9797
0331 2487 4051 5802 7499 8892 9828
0337 2489 4225 5828 7504 8895 9879
0419 2490 4271 5983 7584 8980 9984
0437 2513 4386 6004 7770 9013
0529 2676 4459 6007 7916 9131
0758 2679 4479 6211 7926 9186
0833 2806 4542 6215 7928 9203
1016 3186 4604 6269 7958 9304

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:08/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 946207
2nd Prize Rs.7000/- 26134
3rd Prize Rs.3500/-
05883 06675 27536 29567 34884
36799 38502 53762 91014 94997
4th Prize Rs.200/-
0036 0959 1215 2473 2867 3050 3316
3571 4132 8155
5th Prize Rs.100/-
1936 3315 3514 5387 5573 5585 6736
7098 7719 8660
6th Prize Rs.50/-
0094 1095 3714 4947 6236 7693 8515
0119 1169 3895 5117 6269 7762 8543
0148 1307 3916 5123 6286 7795 8859
0245 1329 4022 5219 6288 7927 8969
0316 1905 4048 5226 6567 7952 9118
0444 2182 4066 5396 6791 8013 9169
0654 2311 4142 5566 6897 8033 9177
0714 2382 4149 5682 6914 8130 9527
0852 2487 4290 5687 7065 8152 9663
0891 2894 4296 5827 7084 8167 9927
0904 2909 4375 5963 7088 8339
0982 3087 4408 5966 7180 8349
1019 3138 4417 6086 7303 8399
1021 3363 4759 6145 7557 8500
1022 3413 4921 6176 7564 8503

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 373501
2nd Prize Rs.7000/- 65739
3rd Prize Rs.3500/-
09613 12943 31521 52512 58273
78918 82002 83873 95435 98509
4th Prize Rs.200/-
0047 1276 2372 2477 3980 5404 6832
8131 8424 9223
5th Prize Rs.100/-
0418 0428 0785 2274 2994 4230 5360
8145 8886 9944
6th Prize Rs.50/-
0041 1875 3263 4784 6647 7657 8930
0078 1899 3447 5121 6669 7712 8950
0391 1927 3477 5359 6837 7867 9030
0484 1964 3522 5385 6872 7951 9049
0706 2068 3596 5394 6924 8033 9306
0867 2078 3753 5611 7036 8075 9329
0989 2376 3894 5712 7042 8078 9589
1096 2725 3904 5863 7148 8165 9746
1114 2796 3939 5949 7240 8225 9835
1126 2801 3989 6077 7333 8297 9994
1177 2876 4095 6080 7441 8498
1335 2917 4164 6178 7443 8534
1446 3051 4505 6419 7458 8800
1686 3136 4632 6454 7589 8829
1751 3180 4652 6633 7599 8879

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:08/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 351327
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
16679 27213 27802 38508 49649
51767 62211 73500 84504 84964
4th Prize Rs.200/-
1708 2118 3696 3819 4062 6852 7116
8298 8480 8750
5th Prize Rs.100/-
1838 4815 5465 5664 6202 6556 7164
8789 8999 9389
6th Prize Rs.50/-
0025 1727 3391 4448 5868 7437 8915
0209 1818 3404 4753 6011 7449 9084
0270 1926 3532 4807 6128 7537 9102
0442 2012 3541 4975 6219 7673 9281
0472 2028 3606 5012 6231 7736 9331
0535 2070 3828 5064 6242 7790 9642
0562 2080 3858 5295 6365 7795 9648
0599 2109 3876 5315 6401 7838 9674
0845 2302 3877 5363 6712 7936 9778
0970 2438 3895 5439 6805 8002 9875
1111 2470 3935 5587 7078 8431
1458 2547 3984 5606 7141 8490
1511 2728 4001 5818 7226 8590
1686 2841 4193 5823 7260 8666
1705 2886 4358 5866 7262 8701

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 948563
2nd Prize Rs.7000/- 61108
3rd Prize Rs.3500/-
15829 26617 37369 48802 59429
61624 72489 83452 83710 94517
4th Prize Rs.200/-
0515 2155 2538 4346 5006 6496 6753
8268 8880 9093
5th Prize Rs.100/-
3091 3724 5331 5633 6640 6716 7367
7518 7592 8475
6th Prize Rs.50/-
0055 1489 2754 3918 5578 7376 8994
0056 1571 2799 4045 5761 7563 9164
0059 1584 2800 4048 5814 7572 9216
0083 1672 2896 4380 5816 8225 9426
0193 1697 2961 4490 5914 8319 9508
0205 1704 3093 4509 6093 8378 9658
0367 1737 3287 4545 6213 8428 9719
0421 1739 3346 4596 6573 8533 9863
0485 1749 3419 4600 6593 8544 9875
0722 1819 3499 4683 6976 8568 9897
1092 1853 3526 4738 6977 8577
1241 1889 3827 5039 7052 8611
1300 2054 3833 5101 7168 8667
1351 2149 3889 5215 7268 8704
1415 2160 3891 5372 7361 8874

## వారం - వర్జ్యం

**9-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
షష్ఠి రా.08-12; ధనిష్ఠ రా.09-10
వర్జ్యం తె.03-53 ల 05-22
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విద్యార్థులకు విజయం. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**సింహం:** వ్యాపారులకు యథాతథం. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని దృఢ నిశ్చయం చేసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. వివాదాలకు దూరంగా వుండండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలలో టిటిడి ముందు చూపు!

## ఎండిన చెట్లు, శిథిలావస్థ భవనాలపై దృష్టి

## యుద్ధప్రాతిపదికన తొలగింపునకు చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని గోవిందరాజస్వామి ఆలయంలో వారంరోజుల క్రిందట ఈదురుగాలులు, వర్షానికి వందేళ్ల భారీ రావిచెట్టు కూలి ఒకరు మృతి చెందడం, మరో నలుగురు భక్తులు క్షతగాత్రులు కావడంతో టిటిడి భక్తుల సంచారం ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. టిటిడికి అనుబంధంగా ఉన్న ఆలయాలు పరిసరాలతోబాటు టిటిడి కార్యాలయాల వద్ద పురాతన చెట్లు, శిథిలావస్థకు చేరిన భవనాలపై కన్నేసింది. ఎక్కడైనా కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాలని ఇప్పటికే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం, టిటిడి అటవీవిభాగాన్ని ఆదేశించారు. తిరుమలలో పలుప్రాంతాల్లో నిత్యం భక్తులు పెద్దసంఖ్యలో వేచివుండటం, కదలికలు ఉంటాయి. ఆయా చోట్ల ఏదేని పురాతన వృక్షాలు ఉన్నాయా? శిథిలావస్థకు చేరిన పాత భవనాలు ఉంటే వాటిని తొలగించడం లేదా వాటి మనుగడ పరిస్థితిని అధ్యయనం చేసి తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలలో రాంభగీచా అతిథిగృహాల ప్రాంతం, లేపాక్షి కూడలి, సప్తగిరి విశ్రాంతి భవనం, పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతం, ఎంబిసి, నారాయణగిరి ఉద్యానవనాలు, మేదరమిట్ట, పాపవినాశనం తదితర ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో చెట్లు ఉన్నాయి.

కొండపై దాదాపు యాభై ఏళ్లపైబడిన వృక్షాలు ఎక్కువ గానే ఉన్నాయనేది సమాచారం. ప్రతి ఏడాది ఎండిన చెట్లను తొలగించడం, చెట్ల కొమ్మలను నరికివేయడం వంటి పనులు చేస్తుంటారు. అయితే మళ్లీ వాటి స్థానంలో కొత్తవి వస్తుంటాయి. ఇప్పుడు వర్షాకాలం మొదలుకానుండటంతో బాటు నైరుతిరుతుపవనాలు చురుగ్గా కదులుతూ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు ఎఫెక్ట్‌గా మారనుండటంతో కలియుగ వైకుంఠం తిరుమలలో ముందుజాగ్రత్తగా టిటిడి అధికారులు కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం భక్తుల సంచారం ఉండే, ఉచిత బస్సుల కోసం, బస్సుల కోసం వేచిఉండే అనేక కూడళ్ల వద్ద భారీ చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

తిరుమలలో లేపాక్షి కూడలి ప్రాంతం వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లకు చేరుకునే ప్రధాన మార్గం, ఇక్కడ 24గంటలూ భక్తులు భారీగానే వేచివుంటారు. ఇక్కడ ఉన్న పురాతన చెట్టు ప్రమాదకరమని భావించిన టిటిడి అటవీశాఖ గురువారం ఉదయం పూర్తిగా తొలగించే పనులు చేపట్టింది. అలాగే ఎస్ఎంసి కూడలి వద్ద, ఎస్ఎంసి కూడలి నుంచి సుపథం మార్గం, వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు వెళ్లే మార్గాల్లో పురాతన వృక్షాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిని యుద్ధప్రాతిపదికన తొలగించే పనులు చేపట్టనున్నారు. తిరుపతిలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా, భారీ వానలు కురిసినా, గాలులు తోడైనా చెట్లు కూలిపోవడానికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు.



## జమ్మూవాసులకు వెంకన్న దర్శనం

### వేడుకగా మహాసంప్రోక్షణతో భక్తులకు ఆలయం సేవలు

**తిరుమల,జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలోని మజీన్‌గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం గురువారం మధ్యాహ్నం నుంచి భక్తులకు దర్శనం భాగ్యం లభించింది. ఇప్పటికే ఇక్కడ ఆలయం నిర్మాణం పూర్తిచేసుకుని మహాసంప్రోక్షణ కార్యక్రమాలు జరుపుకున్న ఆలయంలో గురువారం ఉదయం వేదోక్తంగా వైఖానస ఆగమోక్తంగా మహాసంప్రోక్షణ జరిపించారు. ఆలయంలోని యాగశాలలో ఉదయం 6.30గంటల నుంచి 7గంటల వరకు మహాపూర్ణాహుతి, ఆ తరువాత కుంభ ప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 7.30గంటల నుంచి 8.15గంటల మధ్య మిథునలగ్నంలో మహాసంప్రోక్షణ, కళావాహన నిర్వహించారు. ఈ క్రతువుల ద్వారా యాగశాలలోని కలశాలలో ఇమిడి ఉన్న దేవతాశక్తిని శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి, గరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాల్లోకి ఆవాహన చేశారు. అనంతరం అక్షతారోపణ బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం అందించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, కేంద్రమంత్రులు డాక్టర్ జితేంద్రసింగ్, కిషన్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, జుగల్‌కిశోర్ శర్మ, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్‌మెహతా, మేయర్ రాజేంద్రశర్మ, జమ్మూజిల్లా అభివృద్ధి కౌన్సిల్ ఛైర్మన్ భరత్ భూషణ్, డివిజనల్ కమిషనర్ రమేష్‌కుమార్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కంకణ భట్టార్ రామకృష్ణ దీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్

### పిఆర్‌సి కమిటీ ఉద్యోగవర్గాల హర్షం

**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** రెండు దశాబ్ధాలుగా వేచిచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయడం, పిఆర్‌సి కమిటీ నియామకం. హెచ్‌ఆర్ పెంపుతో ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి తెలిపారు. రానున్న 20-30 సంవత్సరాల వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుకు భద్రత అవసరం లేదన్నది స్పీకర్ తమ్మినేని వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేకాదని, రాష్ట్రంలో మెజార్టీ ప్రజల అభిప్రాయమన్నారు.గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి కుటుంబసభ్యులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మచిలీపట్నం-కర్నూలు ఎక్స్‌ప్రెస్ మంత్రాలయం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 8 ప్రభాతవార్త :** ప్రయాణికుల విజ్ఞప్తి దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వేలో నూతనంగా నిర్మించబడిన గద్వాల-రాయచూరు రైలు మార్గం మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మచిలీపట్నం- కర్నూలు-మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గద్వాల, రాయచూరు రైలు మార్గం మీదుగా మంత్రాలయం వరకు పొడగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంకు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో బయల్దేరే నెంబర్ 07067 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆయా నిర్ణీత రోజుల్లో రాత్రి 8:00 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, విజయవాడ 09:44/55, ద్రోణాచలం (డోన్) తెల్లవారుజామున 5:45/55, కర్నూలు ఉదయం 7:30/40, గద్వాల 8:50/09:10, రాయచూరు 10:20/25, మంత్రాలయంకు 11:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ, శుక్ర, ఆదివారాల్లో మధ్యాహ్నం 3:10 గంటలకు మంత్రాలయం నుంచి బయల్దేరి, రాయచూరు 03:55/4:25, గద్వాల 05:400/6:00, కర్నూలు రాత్రి 7:50/8:00, ద్రోణాచలం (డోన్) 9:20/25, విజయవాడ తెల్లవారుజామున 4:50/5:00 మచిలీపట్నంంకు ఉదయం 7:05కు చేరుకుంటుంది.

## తిరుమలలో ముద్దులు పెట్టుకున్న సినిమా బృందంపై ఫిర్యాదు

**తిరుపతి,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో పవిత్రత మరచి ఏకంగా సినీనటి కృతి సనన్‌ను కౌగిలించుకుని ముద్దు పెట్టిన ఘటనపై గురువారం తిరుపతిలో ఎస్వీయూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదిపురుష్ చిత్రం బృందం సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా, శ్రీవారి భక్తుల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించిన చిత్రం సభ్యులపై చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ ఫిర్యాదుచేశారు. మరి పోలీసులు కేసు నమోదు చేస్తారా?లేదా సినిమారంగం వాళ్ళని వ్యవహరిస్తారా చూడాల్సిందే.

## గురువుకు ప్రత్యేక పూజలు, హోమాలు

### ప్రత్యేక అలంకారాలు



**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాత వార్త:** చదువుల గురువు గురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభి షేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఒ వెంకటస్వామి,నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## సామాజిక సేవలో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్

### మహిళలకు కుట్టు పనిలో శిక్షణ: మిషన్లు పంపిణి



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణి చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద వెలసిన ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ సంస్థ కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక రంగంలో కూడా తమ వంతు బాధ్యతగా సహకరిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం ఫ్యాక్టరీ ఆవరణలో 30 మంది మహిళలకు కుట్టుపనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ముగిసిన తరువాత వారికి కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ స్వీయ సాధికారిత సాధించే దిశగా మా ప్రయాణంలో మద్దతుగా నిలిచేలా ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ సమూహాల జీవనోపాధిని మెరుగు పరచే లక్ష్యంతో ఆరోగ్యం, విద్య,సాధికారిత,మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి, క్రీడా రంగాలపై దృష్టి పెట్టి క్రియాశీలకమైన సిఎస్ఆర్ ద్వారా కంపెనీ చొరవ చూపటంను అభినందించారు.

**సామాజిక సేవే పరమావధిగా..**

శ్రీకాళహస్తిరాచగున్నేరి వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ కంపెనీకి సంబంధించిన సామాజిక కార్యక్రమాలకు సంబంధించి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖందేల్వాల్ మాట్లాడుతూ భారత దేశంలో డక్టైల్ పైప్స్ మరియు ఫిట్టింగ్స్‌ని ఉత్పత్తి చేయటంలో భారతదేశంలో కంపెనీ ముందంజలో ఉందన్నారు. ఈ కంపెనీ కేవలం వ్యాపార పరంగానే కాకుండా కార్మిక కుటుంబాలను సాధికారికత దిశగా నడిపించటంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ నేపథ్యంలో మహిళలకు టైలరింగ్ మరియు ఫ్యాషన్ డిజైన్‌పై 100రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది మహిళకు కుట్టుమిషన్లు అందించి వీడ్కోలు పలకటం తమకు ఎంతో సంతోషంగా ఉందబన్నారు.

ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల్లో పని చేస్తున్న మహిళలను ఎంపిక చేసి వారిని స్వయం అభివృద్ధిలో భాగంగా మహిళలకు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు నెలకు రూ.15వేలు ఆ దాయం వచ్చే విధంగా రూపకల్పన చేసామన్నారు.మహిళలకు జాకెట్లు, సాంప్రదాయక దుస్తుల తయారి చీరల ఫాల్స్ కుట్టడంలో ప్రత్యేక శిక్షణ కల్పించామన్నారు. అదనపు ఆదాయాన్ని సంపాదించటానికి,పురుషుల దుస్తులు,పిల్లల యూనిఫారాలు కుట్టడాన్ని నేర్చుకోవాలని ఉందన్నారు.ఈ ఏడాది తరువాత బ్యాచ్‌లో అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.గురువారం మహిళలతో ఫ్యాక్టరీ ఆవరణ కళ కళలాడింది.

## బిజెపి సభలకు శ్రీకాళహస్తి ముస్తాబు

### కరపత్రాలు విడుదల



బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభలను నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి నాలుగుమాడావీధులు బిజెపి జెండాల తోరణాలతో ముస్తాబైంది. శ్రీకాళహస్తిలో బిజెపి జెండాలను రెప రెప లాడించటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ కృషి చెప్పుకోదగినది. ఈ నెల 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభకు జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరౌతున్నారు.

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి ప్రచారం చేపట్టనున్నారు.ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న మొట్టమొదటి బహిరంగ సభను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో ఈ నెల 10న జరిగే బహిరంగ సభకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బహిరంగసభకు ఆహ్వానంగా కరపత్రాలను గురువారం రాష్ట్ర అధ్యక్షులు సోమూ వీర్రాజు ఆవిష్కరించారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అలాగే కేంద్రం రాష్ట్రాభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలను కరపత్రంలో పొందుపరచారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రంగులమార్చి రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని కరపత్రాల విడుదల సందర్భంగా వివరించారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని నాలుగుమాడావీధుల్లో బేరివారి మండపం వద్ద బిజెపి బహిరంగ సభలను నిర్వహించటం ఆనవాయితి.గతంలో బిజెపి నాయకులు వెంకయ్యనాయుడు, యోగి ఆదిత్యనాథ్‌లు ఇక్కడ బహిరంగ సభను నిర్వహించారు.ఇదే స్థలంలో జెపి నడ్డా బహిరంగ సభను ఏర్పాటు చేసారు. సభ సాయంత్రం 4.15గంటలకు ప్రారంభమౌతుందని ప్రకటించారు.ఈ మేరకు గురువారం నుంచే నియోజవర్గంలోని పల్లెపల్లెల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కరపత్రాలను అందిస్తున్నారు. కరపత్రాల్లో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి అందించిన అభివృద్ధి పథకాలను గురించి పేర్కొన్నారు. కరపత్రాల విడుదల కార్యక్రమాలను కోలా ఆనంద్‌కుమార్ ఏర్పాటు చేయగా రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్రప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సామంచి శ్రీనివాసులు నియోజకవర్గ ఇన్‌చార్జి మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రేపు సుందరతిరుమల శుద్ధ తిరుమల

### మలివిడత 'స్వచ్ఛశ్రమదానం'

### కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్న టిటిడి



**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** 'సుందర తిరుమల శుద్ధతిరుమల' కార్యక్రమంలో భాగంగా తిరుమల ఘాట్‌రోడ్ల పరిసరాలు, కాలినడక మార్గాలు పరిసరాల్లో ఏళ్లతరబడి పేరుకుపోయి నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే 'స్వచ్ఛశ్రమదానం' కార్యక్రమానికి మలివిడత సిద్ధమవుతున్నారు.

ప్రతినెలా రెండవశనివారం స్వచ్ఛశ్రమదానం చేపట్టాలని టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పిరమేశ్వరరెడ్డి నిర్ణయించిన విషయం విదితమే. తొలిసారిగా తిరుమల రెండవ, మొదటి ఘాట్‌రోడ్లతోబాటు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో సుమారుగా 2వేలమంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి మే 13వతేదీ శ్రమదానం చేశారు. ఒక్కరోజే మొదటిఘాట్‌రోడ్డు(డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండో ఘాట్ రోడ్డు (అప్‌రోడ్డు) 686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మళ్లీ రెండవ మలి విడత శ్రమదానం కోసం ఈనెల 10వతేదీ టిటిడి సిద్ధమవుతోంది. పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల కొండలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఏళ్లతరబడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ సీసాలు, నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను ఏరివేసేలా చూస్తారు.

## ఎసిబి వలలో సిఐ, ఎస్సై

### లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డవైనం



**శ్రీకాకుళం, జూన్ 8 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మురళి అవినీతి నిరోధకశాఖ అధికారులు పన్నిన వలలో చిక్కారు. మద్యం అక్రమ రవాణా కేసులో 15వేలు రూపాయలు లంచం తీసుకుంటూ బుధవారం ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని జి.సిగడాం మండలం నిద్దంకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మే 25వ తేదీన 5 మద్యం సీసాలను తీసుకెళ్తుండగా పొందూరు సమీపంలో ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. అయితే స్థానిక పెద్ద మనుషుల మధ్య వర్తిత్వంతో దీనిపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీనిపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే 15వేల రూపాయలు లంచం ఇవ్వాలని సీఐ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా రూ.15వేలు ఇస్తే అతడికి బదులుగా మరో వ్యక్తిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. అంత నగదు ఇవ్వలేని పరిస్థితుల్లో రూ.5వేలు ఇచ్చి తన కేసును మరొకరిపై నమోదు చేసేందుకు అతడే మరో వ్యక్తిని తీసుకుని రావాలని నిందితుడితో సిఐ అన్నారు. ఈవిధంగా నిందితుడు లంచం ఇస్తే అతడిని కేసు నుంచి తప్పిస్తామని ఆయన చెప్పారు. అయితే నిందితుడు నగదు ఇవ్వకపోవడంతో రోజూ అతడిని స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. దీంతో విసుగు చెందిన నిందితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారిసూచనల మేరకు నిందితుడు ఎస్ఈబీ సీఐకి ఫోన్ చేసి అడిగిన నగదును ఇస్తానని డబ్బులను స్టేషన్‌లో ఉన్న ఎస్సైకు ఇవ్వమని సిఐ చెప్పారు. దీంతో నిందితుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై మురళికి రూ.15వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విశాఖలో ఉన్న శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు పొందూరు తీసుకొచ్చారు. సీఐ, ఎస్సైలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

-సెనెకా

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులై కోట్లకు పడగలెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యారంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని పరీక్షల్లో ర్యాంకులు సంపాదించుకోవాలని కొందరు విద్యార్థులను రంగంలోకి దించి కోట్లాది రూపాయలు దండుకుంటుంటే మరికొందరు దళారులు నిరుద్యోగులను ప్రశ్నపత్రాల ఆశచూపి చేస్తున్న మోసాలు అంతకంతకు శృతిమించిపోతున్నాయి. ప్రశ్నపత్రాలు సంపాదించుకున్న కొందరు, వాల్యూయేషన్‌లో మార్కులు వేయించుకొని ఇంకొందరు, ఏకంగా జవాబుపత్రాలను మార్చి వేసే ప్రయత్నంలో మరికొందరు ఇలా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ ర్యాంకులు సాధించేందుకు, ఉద్యోగాలు పొందేందుకు ఆరాటపడడంతో రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమవుతుందని చెప్పకతప్పదు. ఈ పరీక్షా ఆ పరీక్షా అని కాదు. పదో తరగతి నుంచి మొదలుపెడితే ఎంసెట్‌తోపాటు ఉద్యోగాలకు జరిగే పరీక్షల్లో కూడా ప్రశ్నపత్రాలు సంపాదించుకునేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు బయటకు వస్తున్నా, మరికొన్ని సార్లు మూడోకంటికి తెలియకుండా జరిగిపోతున్నాయి. లీక్ అయినట్లు స్పష్టంగా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయిన కేసుల్లో సిఐడి చేస్తున్నదర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి మరో రెండుమూడు రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ కేసులో ఇప్పటివరకు యాభైమంది అరెస్టుకాగా పదిహేను మంది బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. ప్రధాన నిందితులు ఇద్దరితోసహా 35 మంది జైలులో ఉన్నారు. ఈ యేడాది మార్చి ఎనిమిది టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వెలుగుచూడడంతో ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. గత మూడు నెలలుగా జరుగు తున్న ఈ దర్యాప్తులో రకరకాల కొత్తకోణాలు వెలుగు చూస్తున్నాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఇప్పటికే దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితుల్లో ఒకరు కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే డెబ్బైఎనిమిది మంది అభ్యర్థులకుపైగా ప్రశ్నపత్రాలు అమ్మి కోటి రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు సిట్ అధికారులు కనుగొన్నారు. మూడు ముఠాలు దాదాపు ఐదు కోట్ల రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు చెప్తున్నారు. ఇక మొన్నఆదివారం జరిగిన జెయియి మెయిన్, అడ్వాన్స్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కుపాల్పడిన ఐదుగురు విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవు తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ పరీక్షలు ఈసారి నిర్వహించిన గుహవతి ఐఐటి అధికారులు వచ్చినతర్వాత వారినిర్ణయం మేరకే చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించినట్లు సమాచారం. భారతదేశంలోనే 23ఐఐటిల్లో వచ్చే విద్యాసంవత్సరం (2023-2024)కోసం బిటెక్ సీట్లభర్తీకి ఆదివారంనాడు జెయియి అడ్వాన్సుడ్ పరీక్షలునిర్వహించారు. జెయియి మెయిన్‌లో కట్టాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణులైన రెండున్నర లక్షలమంది అభ్యర్థులు అడ్వాన్సుడ్ పరీక్ష రాయడానికి అర్హులుకాగా వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ముప్పైఐదువేల మంది ఉంటారని అంచనా. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈపరీక్షల్లో కూడా మాస్ కాపీయింగ్‌కు శ్రీకారంచుట్టారు. ఇవేకాదు ఏపరీక్షలు జరిగినా ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రశ్నపత్రాలు లీక్ కావడం సర్వసాధారణమైపోయింది. దీంతో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. అధికారంలో ఎవరున్నా పరీక్షల నిర్వహణలో అవకతవకలను నివారించలేక పోతున్నారు. గతంలో బయటపడిన సందర్భాల్లో విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నారే తప్పఅందుకు కారకులపై పటిష్టమైన చర్యలు తీసుకున్నదాఖలాలు లేవు. ఇలా ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. దీంతో సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన ఎందరో నిరుద్యోగులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం దురదృష్టకరం. ఇందుకు ముందుగా ఈ పరీక్ష నిర్వహణకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యతవహిస్తున్న అధికారులను నిలదీయాలి. ఇప్పటికైనా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాలనుంచి తొలగించడమే కాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియపరచాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులకు ప్రశ్నపత్రాలు అమ్మేవారికి కొనేవారికిభయంఉండదు. ఇవి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంటాయి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### విద్యాశాఖ సమీక్షించాలి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో హైస్కూలు విద్యార్థుల పాఠ్యగ్రంథంలో దేశంలో నిరుద్యోగ సమస్యకు మూలకారణం మహిళలు అన్న అంశాన్ని తొలగించమని ఆరాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశమంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ చక్కని విద్యను అభ్యసిస్తూ అన్ని రకాల ఉద్యోగాల్లో చేరుతూ ఉండడం వల్ల సహజంగానే పోటీ ఎక్కువైంది. ఉద్యోగాలలోఅభ్యర్థులసంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. ఫలితంగానే నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని ఎంతో చక్కగా ఒక పాఠంలో వివరించడం నిజంగా మహిళా సమాజాన్ని కించపరచడమే అవుతుంది. స్త్రీ, పురుషులందరూ దేశ పౌరులయినప్పుడు పౌరులకు సమాన హక్కులున్నప్పుడు అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు పనిచేయాలి. ఉద్యోగావకాశాలు కల్పించాలి. అంతేగాని మహిళలుచదువుకొని ఉద్యోగాలకు పోటీపడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందనడం అసంబద్ధంగా ఉంది. ఇటువంటి అంశాలను తక్షణం పాఠ్యగ్రంథం నుండి తొలగించాలి.

-సిహెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సిపిఎస్ తుస్!

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి రెండు వందల వారాలుదాటిన తర్వాత అమల చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవైశాతం ఉన్నఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, పద్నాలుగు ఏళ్లక్రితం విధుల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే అదీ కండిషన్ మీద పర్మినెంట్ చేస్తామనడం జాబ్ క్యాలెండర్, రెండు లక్షల నలభైవేల ఖాళీలపూరింపు ప్రస్తావించకపోవడం, ఏడుడిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, ప్రభుత్వం మరో మారు మోసగించేదిగా రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### రైలు దుర్ఘటన అత్యంత విషాదకరం

ఇది భారత రైల్వేచరిత్రలో జరిగిన అత్యంత తీవ్ర విషాదకరమైన సంఘటన. ఎంతో మంది అమాయకులు చనిపోవడం అత్యంత విషాదకరం. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులు అందరూ త్వరగా కోలుకోవాలి. ఈ ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. .

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### న్యాయం కోసం కుస్తీ

దేశానికి తమ క్రీడా నైపుణ్యంతో వన్నె తెచ్చిన మల్లయోధులు తమకు సహజంగా అందాల్సిన న్యాయం కోసం నెలల తరబడి పోరాడాల్సి రావడం జాతికే అవమానకరం. దేశంలో అధికార కేంద్రానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం ఎంత కష్టమో తెలియ చెప్తున్న ఉదంతం. దేశంలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు జనాభా ప్రకారం చూస్తే అతి తక్కువ. అందులోనూ మహిళా క్రీడాకారులు మరీతక్కువ. ప్రభుత్వం, సమాజం వారిని ప్రోత్సహించడం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. క్రీడలవైపు యువత చూడడం మొదలైంది. ఇలాంటిసత్ఫలితాలుంటాయి. పైగా ఎన్నో అవరోధాల్ని అధిగమించి తమనుతాము రుజువు చేసుకున్న కొందరు క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని ప్రభుత్వం దృష్టికితెస్తే సత్వరంస్పందించాలి. అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూకబ్జా చోరులు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లాలో భూకబ్జాల మండలంగా కోట్లాదివిలువచేసే ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురవుతూ ఉన్నాయి. కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లో కబ్జాలపర్వం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూములు మండలంలో రెవెన్యూ అధికారుల రికార్డులో ప్రతి అంగుళం నమోదు చేయబడి ఉంటుంది. అట్టి ప్రభుత్వ భూమి అధికారుల అండతో చోటామోటా లీడర్లు, ప్రజాప్రతినిధులు భూమి కబ్జాలపై భయం భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి భూమి అక్రమాలు జరిగినట్లు తెలిసినా కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సినఅధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### బస్సులను పునరుద్ధరించాలి

చాలా రూట్‌లలో కరోనా కారణంగా ఆర్టీసీ వారు బస్సులను రద్దుచేశారు. కరోనా వైరస్ విజృంభణ కారణంగా అప్పట్లో తీసుకున్న నిర్ణయం సబబే అయినప్పటికీ ప్రస్తుతం వరకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరణ చేయకపోవడం చాలా బాధాకరం. చాలా రూట్‌లలో బస్సు లేని కారణంగా ప్రయాణం చేయడానికి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రద్దు చేసిన రూట్‌లలో బస్సులు పునరుద్ధరణ చేయడానికి చర్యలు తీసుకుంటే చాలా మంచిది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# రైల్వే నిర్లక్ష్యానికి పరాకాష్ట కోరమాండల్ ప్రమాదం

**వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యాయి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కోరమాండల్ రైలుకు జరిగిన ప్రమాదం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. దీనిని గతం లో జరిగిన ఏ ప్రమాదంతో పోల్చ డానికి వీలులేదు. ఒక రైలు ప్రమా దానికి గురై బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడివున్నా రైల్వే స్టేషన్ల కు సమాచారం అందించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సమా చారం అందించి ఉంటే ఇంత పెద్ద మొత్తంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగి ఉండేది కాదు. రైలు ప్రమాదం వల్ల జరిగిన నష్టం కంటే రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం జరుగుతుందనే ఆందోళనే అధికార పార్టీనేతలలో కనిపిస్తోంది. అందువల్ల మానవ తప్పిదమో, సాంకేతిక లోపమో అని కాకుండా ప్రమాదానికి కుట్ర కారణమని ప్రచారం చేస్తున్నారు. కొంత మంది నీచాతినీచంగా రైల్వే ఉద్యోగుల కులాలు, మతాల అంశం కూడా ముందుకు తీసు కువచ్చారు. ప్రమాదం జరిగి అయిదారు గంటలు కూడా కాకుం డానే బిజెపి అనుకూల సోషల్‌మీడియా కుట్ర కోణం అంటూ పోస్టులు ప్రారంభించాయి. కుట్ర పేరుతో జరిగిన ఘోరం నుంచి భయపడాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మంత్రిగారు చెప్పినట్లే కుట్ర జరిగిందే అనుకున్నా కుట్రను నివారించలేకపోవడం కూడా రైల్వేశాఖ వైఫల్యమే అవుతుంది. చివరకు మూడు రైళ్లు ఢీకొన్న 12 గంటలు దాటిన తర్వాత కూడా తగిన సమాచారం అందలేదు. సమాచారం వెంటనే అందించకపోవడం వెనుక కూడా కుట్ర దాగివుందేమో ఏలినవారే చెప్పాలి. రైల్వే మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార నేతలు మాత్రం గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు రాజీనామా చేయలేదుగా అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజమే రైలు ప్రమాదాలు కొత్త కాదు. గతంలోనూ జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగవనే గ్యారంటీ లేదు. గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఏ మాత్రం కూడా రాజీనామా చేయలేదు. కానీ 1956లో జరిగిన ప్రమాదానికి ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా చేశారు. లాల్ బహదూర్ తర్వాత వచ్చిన మంత్రులందరూ పదవి వ్యామోహంతో వ్యవహరించారు. నీతి వ్యాఖ్యలు మాట్లాడే బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రుల మాదిరిగానే పదవి వ్యామో హంలోనే



ఉన్నా మని చెప్పకనే చెబుతున్నారు. భారతదేశ రైల్వేలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేస్తోంది. ట్రాక్‌కు సంబంధించిన పాయింట్ మారిన తర్వాత మాత్రమే గ్రీన్‌సిగ్నల్ వస్తుంది. కోరమాండల్‌కు ముందు మెయిన్ ట్రాక్‌పై ఉన్న గూడ్స్ పాయింట్ మారడం వల్ల లూప్ లైన్‌లోకి వెళ్లింది. గూడ్స్ వెళ్లిన తర్వాత పాయింట్ యథావిధిగా మెయిన్‌కు రావాలి. అయితే పాయింట్ మారకుండానే కోరమండల్‌కు గ్రీన్ సిగ్నల్ రావడం వల్ల కోరమండల్ కూడా లూప్‌లైన్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. మూడు దశాబ్దాల క్రితం 2000 రైళ్లు నడిచేవి. ప్రస్తుతం 12,600 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల సంఖ్య పది రెట్లు పెరిగినా ట్రాక్‌ల అభివృద్ధి కనీసం 50 శాతం కూడా పెరగలేదు. పాత ట్రాక్‌లే 12వేల రైళ్లను భరిస్తున్నాయి. రైల్వేశాఖలో ప్రస్తుతం 3.15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అందులో రెండు లక్షల ఉద్యోగాలు భద్రత విభాగానికి సంబంధించినవే. కుట్ర పేరుతో ప్రమాద తీవ్రత తగ్గించాలని చూస్తున్న రైల్వేపెద్దలు ఖాళీల గురించి మాత్రం పెదవి విప్పరు. సర్వరోగ నివారిణి జిందాతిల్సిమాత్ అన్నట్టుగా అన్నింటికి ప్రైవేటీకరణ మంత్రాన్ని జపిస్తున్నారు. చివరకు కీలకమైన విభాగాలను కూడా ప్రైవేటీకరణ చేయడం. ఉదాహరణకి అత్యంత కీలకమైన ట్రాక్ నిర్వహణను కూడా ప్రైవేటీకరణ చేశారు. ప్రైవేటీకరణ చేయకముందు ఒక ట్రూప్‌లో వంద కార్మికులు (ట్రాక్‌మెన్‌లు) ఉండేవారు. రైల్వే ట్రాక్ (పట్టాలు) నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఎంత గొప్ప రైలు అయినా పట్టాలపై నడవాల్సిందే. అటువంటి పట్టాలను కలిపే చోట చిన్న నట్ ఊడిపోయినా రైళ్లు పట్టాల మీద ఉండవు. ఇంత కీలకమైన ట్రాక్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సమంజసంకాదు. ప్రైవేట్ కాంట్రాక్టర్లు ప్రజాసేవ కోసం రారు. కేవలం లాభాల కోసమే పనిచేస్తారు. అందువల్ల ట్రాక్ నిర్వహణ 100 మందితో చేయించే పనిని పది మందితో చేయిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సుందరీకరణ, సదుపాయాల పేరుతో రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లను రెండేళ్లకు ఒకసారి మారుస్తుంటారు. ప్రయాణీకుల భద్రత గురించి పట్టించుకోవడం లేదనేది అందరికి తెలిసిన విషయం. వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యాయి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు. ●

# అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం కావాలి

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే

వ్యవసాయం దేశానికి వెన్నెముక అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమైనప్పటికీ, భారతదేశంలో రైతులకు తరచుగా అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ఛేదించేందుకు అనేక రైతు సంఘాలు, అనేక పార్టీలు అహోరాత్రులు శ్రమించినా ఇప్పటి వరకు ఏ రైతులకు న్యాయం జరగలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఆల్‌టైమ్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కష్టపడి తనకు న్యాయం చేసి భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలో అమలైతే మహారాష్ట్ర రైతాంగం ఆనందంగా ఉంటుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి అది సాధ్యంకాదు కాబట్టి బాలి రాష్ట్రాన్ని తీసుకురావడానికి భారత రాష్ట్రసమితి పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణరాష్ట్రం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా సబ్సిడీ పథకాలు అమలు చేస్తేనే రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెంది వ్యవసాయ వ్యాపారం అభివృద్ధి చెంది మహారాష్ట్ర సుజలం సుఫలం అవుతుందనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో రైతులకు 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనిని నియంత్రించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఒక్కోసారి మోటారు కాలిపోవడం, పైప్‌లైన్ పగిలిపోవడం, ఒక్కోసారి విద్యుత్ షాక్‌కు గురై రైతు మృత్యువాతపడుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు యోజన కింద సీజన్ ప్రారంభం కాకముందే రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.10వేలు సాయంగా అందచేస్తోంది. రైతులు, కార్మికులను కేంద్రంగా భావించి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలు అమలు



చేస్తూ రాష్ట్రంలో హరితహారం పథకాన్ని ప్రారంభించారు. ధన్‌గర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధి అందించడానికి, సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. తెలంగాణలో ఆయన హయాంలో వైద్యం, విద్య, 24 గంటల కరెంటు, పరిశ్రమలు, వ్యవసాయం, తదితర రంగాలకు చేసిన కృషిని సరిహద్దు ప్రాంతాల్లోని పల్లెలు మెచ్చుకుంటున్నాయి. రైతు చనిపోతే లేదా ఆత్మహత్య చేసుకున్నట్లయితే, రైతుబంధు యోజన పేరుతో ప్రభుత్వం 8 నుండి 15రోజులలోపు అతని ఇంటికి ఐదులక్షల రూపాయలను పంపుతుంది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటిచూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటిచూపు అనే ఉచిత పథకాన్ని అమలుచేస్తోంది. తెలంగాణరాష్ట్రంలో24గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేనివారికి పథకాలు, రాష్ట్రంలేదా ఇంత అభివృద్ధి దృక్పథంతో సత్తాచాటిన రాష్ట్రం. అభివృద్ధి చేసి చూపించాలనే దృక్పథంఉన్న నాయకుడు తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్. వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించేవరకు దేశం పేరుకు మాత్రమే వ్యవసాయాధారంగా ఉంటుందని, వ్యవసాయానికి పారిశ్రామిక హోదా వస్తేనే ఆదాయం ఉత్పత్తి పెరుగుతాయని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. సంప్రదాయ వ్యవసాయాన్ని వదలి ఆధునిక వ్యవసాయం ఎలాచేయవచ్చో ప్రతి రాష్ట్రప్రభుత్వం కూడాచర్యలు తీసుకోవాలి. చాలామంది రైతు తండ్రులు కూడా రైతు అల్లుడుని కోరుకోరు. ఎందుకంటే వారు పడిన కష్టాన్ని నా అల్లుడు భరించకూడదనే భావనకూడా ఉంది. భారతదేశం వంటి వ్యవసాయాధారిత దేశంలో రైతుల దుస్థితి తరచుగా తలెత్తడం దురదృష్టకరం. మనం రైతులంకాకపోయినా మనం ఖచ్చితంగా రైతుల కుమా రులం అనేవిషయాన్ని భారతదేశంలో ఎవరూ మరచిపోకూడదు. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తామని హామీలు గుప్పి స్తున్న రాజకీయ నేతలు, వాటిని అమలు చేసేటప్పుడు ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నారు. ●

# ఉద్దండులను ఉపయోగించుకోలేని బిజెపి!



శ్రీనివాస్ గుండోజు

తెలంగాణలో గత పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే బిజెపి ఎందరో ఇతర పార్టీలకు చెందిన ఉద్దండులను, ప్రముఖులను తమ పార్టీలో చేర్చుకొంది. బిజెపిలో చేరిన కొత్తలో ఆ లీడర్లపై ప్రజల్లో ఎంతో ఇమేజ్ ఉండేది. ఎప్పుడైతే బిజెపి తీర్థం పుచ్చుకున్నారో అప్పటి నుండి వారి ఇమేజ్ క్రమక్రమంగా వారు ప్రజల మనస్సులో చెరిగిపోతూ, మసకబారిపోతూ వస్తూండడం గమనించదగ్గ విషయం. ఇందుకు బిజెపిలో చేరిన ఆయా నాయకుల, నాయకురాళ్ల వ్యక్తిత్వం అలాగే ఉన్నప్పటికీ వారి వారి శక్తియుక్తులను ఇతర పార్టీలు వినియోగించుకున్నంతగా బిజెపి వినియోగించుకోకపోవడమే అనడంలో అభ్యంతరమేమి లేదని భావించవచ్చు. సినీనటి విజయశాంతిని తెరాస తరువాత కాంగ్రెస్ తరువాత బిజెపిలో చేరడం జరిగింది. అయితే ఆమెను బిజెపిలో చేర్చుకోవడంతో ఆమె సినీ గ్లామర్‌ను పార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటూనే కెసిఆర్‌తో ఆమెకున్న వైరుధ్యాన్ని సరైన రీతిలో వినియోగించుకొని బిజెపి మైలేజి పొందుతుందని అందరూ భావించారు. కానీ అదేమీ బిజెపి చేయకుండా ఆమె శక్తియుక్తులను ఆవగింజంతైనా వినియోగించుకోకపోవడం మనం కళ్లారాచూస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఒక నాయకురాలిగా ఆమెకు బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో వచ్చిన గుర్తింపులో కనీసం సగమంతైనా బిజెపిలో రాకపోవడం గమనార్హం. ఒకప్పుడు నాగం జనార్దన్‌రెడ్డి తనదైన వాగ్ధాటితో నిప్పులు కురిపించే పదునైన విమర్శలతో ఎదుటి పార్టీ నాయకులకు కొరకరాని కొయ్యగా ఆయన టిడిపి పార్టీలో ముఖ్యభూమిక పోషించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రీత్యా తెలంగాణలో టిడిపి బలహీనపడడంతో చేసేది లేక ఆయన పార్టీ మారాల్సిన గత్యంతరం వచ్చింది. దీనితో ఆయన 2013 సంవత్సరంలో బిజెపిలో చేరారు. ఆయన బిజెపిలో చేరినప్పుడుబిజెపి అమ్ములపొదిలో పదునైన ఆయుధం వచ్చి చేరిందని అందరూ భావించారు. కానీ ఆయన సేవలను, శక్తియుక్తులను, వాగ్ధాటిని బిజెపి సరైన రీతిలో వినియోగించుకోలేకపోయింది. అంతేకాదు బిజెపిలో చేరిన నాటి నుండి ఆయన పార్టీలో కనుమరుగవుతూ చివరికి ఎవరీ నాగం జనార్దన్‌రెడ్డి అన్నంతగా దయనీయ స్థితికి చేరుకోవడంతో 2018లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు ఆయన ఏపార్టీలో ఉన్నారోకూడా ప్రజలకు తెలియకుండా పోయింది. డికె అరుణ కాంగ్రెస్‌లో పేరుగాంచిన మహిళా లీడర్. ఈమె విమర్శలు ప్రత్యర్థిపార్టీకి ఊచకోతను తలపించేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ రాష్ట్రనాయకురాలిగా పేరుగాంచిన డికె అరుణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడడంతో చేసేది లేక మరో జాతీయపార్టీ అయిన బిజెపిలో చేరింది. ఆమె బిజెపిలో చేరినప్పుడు సైతం ప్రజలు బిజెపికి ఓ పవర్‌ఫుల్ లేడీ టైగర్ లాంటి లీడర్ దొరికిందని, ఇక బిజెపికి తెలంగాణలో తిరుగేలేదనిఅందరూ భావించారు. కానీ డికె అరుణలోని నాయకత్వ పటిమను, వాగ్ధాటిని శక్తియుక్తులను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకున్నంతలో బిజెపి ఆవగింజంతైనా ఆమె నాయకత్వాన్ని శక్తియుక్తులను వినియోగించుకోలేదన్నది కాదనలేని వాస్తవం. దీనితో ఒకప్పుడు స్టేట్ రాజకీయాల్లో మీడియా హెడ్‌లైన్స్‌లో చక్కర్లుకొట్టి ప్రజల చర్చల్లో మునిగితేలే శక్తివంతమైన నాయకురాలిగా ఉన్న డికె అరుణ ఇప్పుడు ఏస్థితిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటా. కెసిఆర్ నాయకత్వంలోని తెరాస పార్టీ తొలినాళ్లలో ఉన్న నాయకులలో రఘునందన్ రావు ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసిన తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు. వాక్చాతుర్యానికి పెట్టింది పేరు. స్వయంగా లాయర్ కావడంతో ప్రత్యర్థిని ఇరుకున పెట్టే న్యాయపరమైన వ్యాఖ్యలతో పదునైన విమర్శలు చేయడం, ప్రజలను తన ఉపన్యాసాలతో ఆకట్టుకోవడం రఘునందన్ రావు ప్రత్యేకత. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్ధల కారణంగా ఆ పార్టీని వీడిన రఘునందన్‌రావు 2014లో బిజెపిలో చేరారు. ఈయన చేరిక సైతం బిజెపికి అద్భుతంగా కలిసొస్తుందని, బిజెపికి రఘునందన్ రావు రూపంలో మరో వజ్రాయుధం దొరికిందని తెలంగాణ రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ఆయనను, ఆయనలోని రాజకీయ చతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని వక్తను తెరాస పార్టీ వాడుకున్నంతలో బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోలేదని బిజెపిలో రఘునందన్ రావు ప్రస్తుత స్థాయిని చూస్తుంటే అర్థమవుతుంది. తెరాస పునాది రాళ్లలో ఒకరుగా భావించే నాయకులలో ఈటెల రాజేందర్ ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసి తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు, వాక్చాతుర్యం కలిగిన బిసి నేతగా ఈటెలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఇమేజ్ ఉంది. ప్రత్యర్థి పార్టీ నాయకులను పదునైన విమర్శలతో సమాధానం ఇస్తూ తెరాసను కంటికి రెప్పలా కాపాడే నాయకునిగా ఈటెల ప్రత్యేకతను చాటారు. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్ధలతో ఆ పార్టీని వీడిన ఈటెల 2021లో బిజెపిలో చేరారు. ఈయన చేరికతో బిజెపిలో అద్భుతాలు జరగవచ్చునని, తెలంగాణలో బిజెపి దిశదశ మారిపోనుందని, ఇతన్ని సరిగా వాడుకుంటే తెలంగాణ బిజెపికి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే, ఆయనను ఆయనలోని రాజకీయచతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని, శక్తియుక్తులను తెరాస వాడుకున్నంతగా బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోకుండా, ఆయనను కేవలం చేరికల కమిటీకి వినియోగించుకోవడం గమనార్హం. పైపెచ్చు బిజెపిలోచేరాక ఆయనకు ప్రజల్లో ఉన్న గుర్తింపు క్రమక్రమంగా తగ్గుతూవస్తోందని ప్రజల్లో అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పుకుంటూపోతే 2022లో బిఆర్‌ఎస్ నుండి బిజెపిలో చేరిపోయిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ 2021లో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో సహా తెలంగాణలో రాష్ట్రస్థాయి నుండి జిల్లాస్థాయివరకు ఎంతోమందిప్రముఖ శక్తివంతమైన నాయకులు పలుపార్టీల నుండి బిజెపిలో చేరి లిస్ట్ చెంతాడంత ఉన్నా వారితో పార్టీ లబ్ధి పొందకపోవడంపై పైపెచ్చు చేరినవారు వారిగతంకన్నా బిజెపిలో చేరిన తరువాత క్రమక్రమంగా వారి ఇమేజ్‌ను దిగజార్చుకుంటూ లైంలైట్‌లో లేకుండాపోవడం మనం గమనిస్తూనేఉన్నాం. అయితే ఇతర పార్టీల నుండి చేరిన శక్తివంతమైన నాయకులద్వారా బిజెపి బలపడకుండా, చేరినవారి ఇమేజ్‌ను దిగజార్చేలా ఇలాంటిచర్యలకు ఎందుకు పాల్పడుతున్నట్లో ఆపార్టీ అభిమానులకుసైతం తెలియకపోవడం ఆశ్చర్యకరమే. అయితే కొందరు విశ్లేషకులు మాత్రం ఈ విషయమై ఎంత బయటిపార్టీల నుండి బిజెపిలోకివచ్చినా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలపై విశ్వసనీయత లేనివారు, ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలో పని చేయనివారిని బిజెపి పరాయివారిగానే చూస్తుందని అభిప్రాయపడు తున్నారు. వారివాదన నిజమే అయితే ఇక ఇతర పార్టీల నుండి శక్తివంతమైన నాయకులను తమపార్టీలో చేర్చుకోవడం ఎందుకు? పాపం వారిని చేర్చుకొని వారి రాజకీయ భవిష్యత్‌ను కాలరాయడం ఎందుకు? దాని మూలంగా అటు బిజెపి, ఇటు బిజెపిలో చేరిన నాయకులు ఇరువురికీ ఎలాంటిలాభం ఉండదుగా! కేవలం ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలున్నవారు, ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలో పని చేసిన వారిని మాత్రమే బిజెపిలోనాయకులుగా ఎదగనిస్తే బండిసంజయ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులతో తెలంగాణలోనేకాదు మరే ఇతర దక్షిణాదిరాష్ట్రాలలో సైతం బిజెపి అధికారం అటుంచి కనీసంప్రధాన ప్రతిపక్షహోదాను దక్కించుకోగలదా? అనేవి విశ్లేషకుల ప్రశ్నలుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా తమపార్టీలో చేర్చుకునే శక్తివంతమైన నాయకుల శక్తియుక్తులను తమపార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటేనే దక్షిణాదిలో బిజెపికి మనుగడఉంటుంది. లేదంటేఅదే నాలుగైదు స్థానాలకు పరిమితమైపోక తప్పదనిరాజకీయ విశ్లేషకుల అభిప్రా యం. ఇప్పటికైనాబిజెపి దక్షిణాదిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణరాష్ట్రంలో పార్టీభవిష్యత్ రీత్యాతమపార్టీలోని శక్తివంతమైన నాయ కుల శక్తియుక్తులను రాబోయేఎన్నికల్లో తమ గెలుపునకు అనుకూలంగా వినియోగించుకుంటుందో లేదా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలు అంటూ తనఓటమికి తామేబాటలు వేసుకుంటుందో తెలియాలంటే రాష్ట్ర రాబోయే అసెంబ్లీఎన్నికల సమయందాకావేచి చూడాల్సిందే. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 9 జూన్, 2023 | 5



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్ళండి అనుబంధ విభాగాల సమావేశంలో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## ఐఎంయు, సిఐఎంఎస్‌ను సందర్శించిన పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ అంగముత్తు



7లో

## అన్ని జిల్లాలో జ్యోతిరావుపూలే విగ్రహాల ఏర్పాటుకు సహకరించండి

-ఎంపీ బీసీ పక్షపాతి విజయసాయిరెడ్డిని కోరిన ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ : జాతీయ అధ్యక్షులు పోతుల ప్రసాద్‌నాయుడు



7లో

# టిడిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి





7లో

ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించండి - అనుబంధ విభాగాల సమావేశాలలో విజయసాయిరెడ్డి

## ఘనంగా నూకాంబిక ఆలయం పునర్నిర్మాణ శంకుస్థాపన





7లో

## ఈ-ఆటోలు ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా మహిళలకు సాధికారత



7లో

# క్రీడల్లో విశాఖకు మంచిపేరు తేవాలి

- విద్యార్థులకు నగర కమిషనర్ సాయికాంత్ వర్మ సూచన - ముఖ్యఅతిధులుగా నగర మేయర్, సీపీ, కార్పొరేటర్లు - ముగిసిన జీవీఎంసీ సమ్మర్ క్యాంప్



7లో



## ఎన్నిసార్లు ఈ 'మోసఫెస్టో'

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త



కుప్పం నుంచి కడప వరకు పాదయాత్ర చేస్తూ ప్రజలకు ప్రగల్బాలతో నారా లోకేష్ మోసం చేస్తున్నారని, సీమ ప్రజల కష్టాలు చూసాను, అందరి కన్నీళ్ళు తుడుస్తానని, అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి బాట పట్టిస్తానని నారా లోకేష్ మిషన్ రాయల సీమలో పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని, రాయలసీమ అభివృద్ధి ప్రణాళికను ప్రకటించడం మూడేళ్ళలోనే అన్నింటిని నేనే నెరవేరుస్తానని, అనడం వింతగా ఉందని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో వైసిపిని గెలిపించారు. ఏమైనా అభివృద్ధి ఉందా? అని లోకేష్ విమర్శించడంపై రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పందిస్తూ వైఎస్సార్ సిపికి ఓట్లు వేశారా-మేము మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అంటూ అప్పట్లో అధికార, అహంకార దర్పం ప్రదర్శించారని, ఇప్పుడు మిషన్ రాయలసీమ అంటు యు'గళ' రాగాలు? ఎన్నిసార్లు ఈ 'మోసఫెస్టో? ఎందుకు ఈ 'మాయఫెస్టో' అని రాజ్యసభ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

## సిఎంఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూంను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్









విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అతిపెద్ద రీటైల్ మాల్ గ్రూప్ సిఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ సుకన్య థియేటర్ ఎదురుగా గోపాలపట్నంలో తమ ఎక్స్‌క్లూజివ్ జ్యూయలరీ షోరూమును ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఘనంగా ప్రారంభించారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదిప్‌రాజ్‌చే సిల్వర్ విభాగంను, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు)చే మొదటి అంతస్తులో గల వెడ్డింగ్ జ్యూయలరీ డైమండ్ జ్యూలరీ యాంటిక్ జ్యూయలరీ విభాగాలను ప్రారంభించడం జరిగింది. సిఎంఆర్ గ్రూప్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గోపాలపట్నంలో అతిపెద్ద బంగారు ఆభరణాల ఎక్స్‌క్లూజివ్ షోరూమును ఏర్పాటు చేసినందుకు ఆనందంగా వుందన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా డబుల్ ధమాకా ఆఫర్‌ను గ్రాము బంగారంపై రూ.200 వరకు క్యాష్ బ్యాక్, ఎంత బంగారం కొనుగోలు చేస్తే అంత వెండి ఉచితంగా మిగతా 7లో

## రోడ్డుప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం

- పెళ్లికి వెళుతూ అనంతలోకానికి...
- శోకసంద్రంగా మారిన శ్రీరామపురం



7లో

## నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్

### భారత వాతావరణ శాఖ చల్లని కబురు

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

అన్నదాతలకు వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. ఎట్టకేలకు నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. భారత వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు దేశంలోకి ప్రవేశించాయి. గురువారం ఇవి కేరళ తీరాన్ని తాకినట్టు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. వాతావరణ శాఖ అంచనా వేసిన దానికంటే ఏడు రోజులు ఆలస్యంగా రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం లక్షద్వీప్, కేరళ ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల ఆగమన ప్రభావంతో కేరళలో గత 24 గంటల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నట్టు తెలిపింది. రానున్న 48 గంటల్లో ఇవి కేరళలోని మిగతా ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు మీదుగా కదిలేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొంది. గంటకు 19 నాట్‌ల వేగంతో పశ్చిమ గాలులు వీస్తున్నట్టు ఐఎండి తెలిపింది. అయితే తొలి వారంలో మోస్తరు వర్షాలు పడే అవకాశమున్నట్టు వెల్లడించింది. సాధారణంగా జూన్ 1వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాల్సి ఉండగా వాతావరణ మార్పులు, తుపాను కదలికల కారణంగా వారం ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించాయి. గతేడాది మే 29న రాగా 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న తీరాన్ని తాకాయి. ఇక, ఈసారి సముద్రంపై ఎల్‌నినో ప్రభావం కనిపిస్తున్నా ఈ సీజన్‌లో దేశంలో సాధారణ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ శాఖ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. మన దేశంలో 52 శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి.

## విదేశీ మహిళలతో హైటెక్ వ్యభిచారం

- హోటల్ నిర్వహణ పేరిట గలీజ్ పనులు - తరచూ థాయిలాండ్ యువతులతో మసాజ్‌లు



7లో

- అనూహ్యంగా విదేశీ మహిళలకు, బ్రోకర్‌కు మధ్య ఘర్షణ - విదేశీ మహిళలను కొట్టి పాస్‌పోర్టులు లాక్కొని పరారైన మీడియేటర్
- వాట్సాప్ ద్వారా సీపీకి ఫిర్యాదు చేసిన బాధితులు
- రంగంలోకి టాస్క్‌ఫోర్స్ పోలీసులు... ఓ హోటల్‌లో తనిఖీలు - ఆరిలోవ పీఎస్ లిమిట్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

## జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం



మాకవరపాలెం జూన్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతీ సంక్షేమ పథకం అందించడమే ధ్యేయమని ఎమెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం మండలంలోని బయ్యవరం సర్పంచ్ లాలం కాశీవిశ్వనాద్(బాబ్జి) అధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గణేష్‌కు సర్పంచ్ అధ్వర్యంలో మహిళ అధిక సంఖ్యలో ఎదురేగి ఎమ్మెల్యేకు హారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ ప్రతీ ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో అబ్ధిదారులకు ఏవిధంగా సంక్షేమ పథకాలు అందుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం దలారీ వ్యవస్థవలన పథకాలు అబ్ధిదారులకు చేరేసమయానికి కోతలు పడేవన్నారు. ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి పారదర్శిక పాలన చేపట్టారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాలు నేరుగా ఎటువంటి అవినీతికి తావులేకుండా వారి ఇంటికే చేరుస్తున్న విషయం ప్రజలు గమనించా లన్నారు. పాలనలో ప్రజలు ఎటువంటి అసౌకర్యం లేకుండా వాలంటరీ వ్యవస్థను తీసువచ్చి ప్రజలు అందుబాటులో సేవలు వచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు.



కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కలియ తిరిగిన ఎమ్మెల్యే గణేష్‌కు స్థానిక సర్పంచ్ లాలం కాశీవిశ్వనాద్(బాబ్జి) మిగిలిఉన్న అభివృద్ధి పనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బయ్యవరం గ్రామంలో సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే గణేష్‌ను సర్పంచ్ బాబ్జితోపాటు గ్రామపెద్దలు శాలువతో సత్కరించి వారి జ్ఞాపికగా మూలమొక్కను అందజేశారు. అదేవిధంగా అంగనవాడి కార్యకర్తలు ఎమ్మెల్యే గణేష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో బయ్యవరం వైసిపి నాయకులు సుకలశ్రీను, డీలరు, సూర్యనారాయణ ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మూకల బాలకృష్ణ పెట్ల బద్రాచలం శీరంరెడ్డి అప్పలనాయుడు ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గోన్నారు.

## మలేరియావ్యాధి నిర్మూలన చికిత్స



### జాగ్రత్తలపట్ల అవగాహనా ర్యాలీ

నక్కపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గొడ్డిచెర్ల గ్రామంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎంకిషోర్ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మలేరియా వ్యాధి నిర్మూలన చికిత్స జాగ్రత్తలపట్ల అవగాహనా ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా మలేరియా వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలు ప్రజల భాగస్వామ్యంలో దోమల నివారణ మంచినీటిలో నిల్వలవల్ల పెరిగే ఆడఅనాఫిలస్ దోమలవ్యాప్తి అరికట్టుటగూర్చి వివరించారు. అలాగే ఆరోగ్యభోదకుడు ఎంఎస్‌విప్రసాద్ జాతీయ కీటకజనిత వ్యాదుల నియంత్రణా కార్యక్రమం దోమలపెరుగుదలను అరికట్టడం దోమలద్వారా మలేరియా, ఫైలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ, మెదడువ్యాపు వంటి వ్యాదులు రాకుండా ప్రజలను కాపాడుకుందామని బోదించారు. ఆరోగ్యవిస్తరణాధికారులు వివిఎస్ శ్రీనివాసరావు, సిహెచ్‌రామకృష్ణ దోమలవ్యాప్తి అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలు ఇంటి మురికి కాలువల్లో చెత్తాచెదారం వేయకూడదని ఇంకా అనేక జాగ్రత్తలు తెలియచేసారు. ప్రతిశుకృవారం నిర్వహించే ఫ్రైడే... డ్రైడే కార్యక్రమం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక గొడ్డిచెర్ల పిహెచ్‌సి సిహెచ్‌ఓ ఎస్‌ఆర్‌వి కుమారి, నేత్రవైద్య సహాయకులు మజ్జిగణపతిరావు, ఆరోగ్యపర్యవేక్షకులు శ్రీనివాస్, హెచ్‌విలు జిఎకరుణ, మెర్సీరాణి, పార్వతి, ఆశాలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు మోదీ సర్కార్ పెద్దపీట

### పంటలపై మద్దతుధరపెంపు -కిసాన్మోర్చా జోనల్ ఇంచార్జి పాకలపాటిరవిరాజు



పాయకరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త

రైతుల జీవనోపాధి మరింత మెరుగుపడేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంటలకు కనీస మద్దత్తుధర పెంచి రైతులకు పెద్దపీటవేసారని బిజెపి కిసాన్మోర్చా ఉత్తరాం ధ్రా జోనల్ ఇంచార్జి పాకలపాటిరవిరాజు తెలిపారు. గురువారం ఈసంధర్భంగా రవిరాజు తెలియచేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలకు రైతులకు దక్షతతో కూడిన పరిపాలన అందిస్తున్నట్లు అన్నారు. గత9ఏళ్ళ పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న రైతన్నల జీవనోపాధి మెరుగుపడేందుకు పంటలకు మద్దతుధర పెంచి ఆదుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత 2023–24 సీజన్‌లో 14 వివిధరకాల పంటలకు 18 గ్రేడ్ల వారీగా రైతన్నలకు మద్దతుధర పెంచి రైతుభాంధవ్యునిగా వారి హృదయాలలో నిలిచిపోయారన్నారు. దేశచరిత్రలోనే ఒకసీజన్‌లో ఎరువులకు 1లక్షా 8వేల కోట్లు ఎరువులపై సబ్సిడీఇచ్చి అన్నదాతలను ఆదుకున్నారన్నారు. గడచిన తొమ్మిదేళ్ళపాలనలో మోడీ ఎక్కడా తగ్గలేదని ఐకమత్యంతో తగ్గేదేలేదన్నారు. మోదీకిద్ది దేశంలోనేకాదు ప్రపంచానికి దారుచూపుతుందని అన్నారు. యుద్ధాన్ని ఆపేదిరుదు మోదీగా తెలిపారు. మోదీప్రపంచానికి ఎంతో అవసరంగా తెలిపారు. ప్రభుత్వపథకాలు ప్రాజెక్టులు అభివృద్ధిపై ప్రజల్లో తీసుకువెళుతున్నట్లు తెలిపారు. ఎఫ్‌పిఒల ద్వారా దళారీవ్యవస్థలేకుండా రైతులను నరేంద్రమోడీ ప్రోత్సహిస్తున్నట్లు రవిరాజు ఈసందర్భంగా తెలియచేసారు.

## జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు



నక్కపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

నక్కపల్లి బిసిహాస్టల్ క్రీడాకారులు స్కూల్ గేమ్సు ఫెడరేషన్ ఆఫ్ఇండియా 66వ నేషనల్ స్కూల్ గేమ్సు 2022-23 సంవత్సరానికిగాను గత ఏడాది డిసెంబర్ 30నుండి జనవరి 1వ తేదీ వరకూ నక్కపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీపోటీలలో పిల్లిహిత్, కెంద్రరాజు, బిఅభిషేక్ ఎస్ మణికంఠ, వీరంతా మంచిప్రతిభను కనపరచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు ఈనెల 8నుండి 12వరకూ మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరుగబోయే జాతీయస్థాయి హాకీపోటీలలో పాల్గొంటారని బిసిహస్టల్ హాకీపోటీలలో బలిరెడ్డిసూరిబాబు, అధ్యక్షులు చిన్నఅప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ తెలిపారు. వీరిని కోచ్ రాంబాబు, కెనానాజీ, రామచంద్రరావు, ప్రసాద్, సతీష్, రజిత్, గ్రామపెద్దలు హాకీక్రీడాకారుల తల్లిదండ్రులు అభినందనలు తెలియచేసారు.

## వ్యావర్సు కాలనీలో గర్భిణీ సమోదు కార్యక్రమం

పాయకరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త



పాయకరావుపేట వ్యావర్సు కోలనీ బాలబడినందు గురువారం పోషణవేడుక గర్భిణీసమోదు కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ ఆదేశాలమేరకు నిర్వహించిన ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చింతలరాణి గర్భిణీలపేర్లను నమోదు చేసుకున్నారు. పోషణవేడుక కార్యక్రమంలో భాగంగా గర్భిణీసమోదు చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణీని తెలుసుకున్న వెంటనే అంగన్‌వాడీలో తమపేరు నమోదుచేసుకుని స్వాగతం పలుకుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు గర్భిణీళ్ల అలాగే అత్తామామలు అందరికీ గర్భిణీ మహిళ పట్ల ఏసమయానికి ఏవిధంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఏయే జాగ్రత్తలు పాటించాలన్న అనేక అంశాలను అంగన్వాడీ టీచర్ చింతలరాణి వివులంగా వారికి అర్ధమయ్యేరీతిలో అవగాహనపరిచామని వివరించారు. పోషాహారంలో తీసుకునే అంశాలపట్ల అవగాహన కలుగజేశారు. అంగన్వాడీసెంటర్ ద్వారా ప్రతిరోజూ గర్భిణీలకు అందించే ఆహారవివరాలు మెనూపట్ల తెలియచేసారు. ప్రతిరోజూ రెండురకాల కూరలతో భోజనం అలాగే గుడ్డు, 250ఎంఎల్ పాలు అందజేస్తున్నట్లు తెలిపారు. నెలకు టిహెచ్‌ఆర్ ఫైనస్టార్ సంపూర్ణపోషణకిట్‌లో భాగంగా చోడిపిండి కెజి ఆటుకులు కెజి జొన్నపిండి. వేరుశనక్కిలు ఎండుఖర్జూరం బెల్లం వీటిని గర్భిణీలకు ఐరన్ తక్కువకాకుండా ఉండేందుకు ప్రభుత్వం వీటన్నింటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌కె మేడం ఎం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ఎండలకు హడలిపోతున్న జనాలు

రాజవొమ్మంగి, జూన్ 8, ప్రభాతవార్త

భానుడు ప్రభావానికి జనాలు హడలిపోతున్నారు. ఉదయం 11 గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకూ ప్రజలు ఇళ్ళల్లో పరిస్థితి ఏర్పడుతోంది. మధ్యాహ్న సమయంలో వేడిగా వీచే వడగాలులకు ప్రజలంతా సతమతమవుతున్నారు. ఇంటిలో ఫ్యాను నుండి వచ్చే గాలి కూడా వేడిగా వస్తోంది. మాంసహీవాలు కూడా ఎండ ప్రభావానికి అల్లాడుతున్నాయి. మధ్యాహ్న సమయంలో జనసంచారం సంబంధి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈనెల 11 తేదీతో పాఠశాలల వేసవి సెలవులు ముగుస్తుండటంతో తల్లిదండ్రులు ఎండలు తగ్గే వరకూ పాఠశాలల ప్రారంభానికి వెసులుబాటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం.. శారీరక ధృఢత్వం..

### యువతకు 40వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన 'నేనుసైతం'శివప్రసాద్



కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త

యువతకు క్రీడలతోనే మానసికోల్లాసం, శారీకధృఢత్వం చేకూరుతాయని, దీనికి యువత గుర్తించి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని అరకుఎంపి గొడ్డేటి మాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుశిరెడ్డి శివప్రసాద్ అన్నారు. అరకు పార్లమెంటు పరిధిలోని పలుగ్రామాల్లో గతనాలుగు రోజులుగా నేనుసైతం ఆధ్వర్యంలో యువతకు సుమారు 40వాలీబాల్‌కిట్లు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ–యువత క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకుని వాటిలో రాణించడంవలన జీవితంలో ఉన్నత శిఖరాలను కూడా అధిరోహించే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అంతేగాక క్రీడలపట్ల ఆసక్తిఉన్న యువత యాధృచ్ఛికంగానే దురవ్యసనాలకు దూరమవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి గుర్తించిన తాము నేనుసైతం ఆధ్వర్యంలో యువతకు క్రీడాసామాగ్రి అందించి తమవంతు ప్రోత్సాహమిస్తున్నట్టు శివప్రసాద్ వివరించారు. కాగా నేనుసైతం ద్వారా అందుతున్న ప్రోత్సాహంపట్ల స్థానిక యువత హర్షం వ్యక్తంచేస్తూ నేనుసైతం శివప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో నేనుసైతం ఫౌండేషన్ డైరెక్టర్లు శ్రీరామ్మూర్తి, ఫృధ్వీ, సురేష్‌పట్నాయక్ పాల్గొన్నారు.

## ఆదివాసీలకు ఎవరూ శిక్షణివ్వాల్సిన అవసరంలేదు

### పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వ్యాఖ్యలను ఖండించిన ఆదివాసీజెఎసి



కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త

చెడుపై పోరాటంపై సాగించడం ఆదివాసీల పుట్టుకతోవచ్చిన విద్యనీ, వారికి ఎవరూ శిక్షణివ్వాల్సిన అవసరంలేదని ఆదివాసీజెఎసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టడంరాజుబాబు, కార్యదర్శి సానియాగంగరాజు, జిల్లాకన్వీనర్ రామారావుదొర అన్నారు. మండలంలో జరిగిన గాంగంటందొర శతవర్ధంతి సభలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్యపోరాటంలో ఆదివాసీలకు అల్లూరి సీతారామరాజు శిక్షణనిచ్చి ముందుకు నడిపించారని చెప్పడంపై ఆదివాసీజెఎసినేతలు ఇలా స్పందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వ్యాఖ్యలను ఖండించారు. అసలు ప్రపంచానికి పోరాటంనేర్పింది ఆదివాసీలేనని, అడవిలో నిత్యం క్రూరమృగాల బారినుండి రక్షించుకోవడానికి వేటాడే ఆదివాసీలకు ఒకరు శిక్షణివ్వాల్సిన అవసరమేముందన్నారు. మన్యంపితూరికి ముందే ఏజన్సీలో బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా లాగరాయి పితూరి జరిగిందని, అంతకుముందే బ్రిటీష్‌పాలకులపై ఆదివాసీలు పోరాటాలు చేసారని, స్వాతంత్ర్యపోరాటంలో మొట్టమొదట దేశంకోసం ప్రాణాలు అర్పించింది ఆదివాసీపోరాటయోధుడు బిర్సాముండా అని తెలిపారు. ఆదివాసీలచరిత్ర సరిగ్గా లిఖించకపోవడంతో ప్రపంచానికి తెలియడంలేదన్నారు. పూర్వం ఆదివాసీరాజ్యాలుండేవని, ఈ దేశానికి మూలవాసులు ఆదివాసీలేనని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తెలుసుకోవాలని ఆదివాసీజెఎసినేతలు హితవుపలికారు.

## కూలీలకు ఉపాధి మార్గాలు.. ఉపాధి హామీపనులు

### చింతవానిపాలెంలో పనులను పరిశీలించిన జెడ్పీటిసి వారా నూకరాజు



కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త

రోజుకూలీపై ఆధారపడ్డ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీపనులు ఉపాధిమార్గాలని, వాటిని సంభంధిత అధికారులు పక్రమంగా నిర్వహించాలని జెడ్పీటిసి వారా నూకరాజు అభిప్రాయపడ్డారు. గురువారం మండలంలోని కొయ్యూరు పంచాయితీపరిధిలోని చింతవానిపాలెం గ్రామంలో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా జెడ్పీటిసి వారానూకరాజు మాట్లాడుతూ–అధికారులు గ్రామాలకు, ప్రజలకు ఉపయోగకరపనులను గుర్తించాలని, ముఖ్యంగా రైతులను ఈ పనులద్వారా మరింత ప్రోత్సహించాలన్నారు. కూలీలకు ఉపాధి లభించడంతోపాటు భవిష్యత్‌లో ఈ పనులవల్ల ఉపయోగం ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. అలాగే పనుల్లో కూలీలకు తాగునీటి, ప్రధమచికిత్స తదితర సౌకర్యాలను కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిడిపినేత మేడిబోయిన సత్తిబాబు, ఉపాధిసిబ్బంది, పలువురు ఉపాధికూలీలు పాల్గొన్నారు.

## మాకవరపాలెం అంగనవాడి-2 నియామకంలో రిజర్వేషన్ పాటించాలి

మాకరవరపాలెం జూన్ 8 ప్రభాతవార్త



మాకవరపాలెం అంగనవాడి–2లో రిజర్వేషన్ అతిక్రయించి ఎస్సీమహిళకు చెందవలసిన కార్యకర్త నియామం విరుద్దంగా జరిగిందంటూ జిల్లా శిశు–సంక్షేమశాఖ ప్రోజెక్టు అధికారికి స్థానిక సర్పంచ్ అల్లంపల్లి శిరీషా ఫిర్యాదు చేసారు. ఈమేరకు అమె విలేకరులతో మాట్లాడుతూ మాకవరపాలెం అంగనవాడి–2 కేంద్రంలోని కార్యకర్త ఇటీవల పదవీ విరమణ చేయడం ఖాళీ ఏర్పడిందన్నారు. ఈకేంద్రంలో కార్యకర్త ఎస్సీరిజర్వుడుకు కేటాయించడం జరిగిందన్నారు. ఇటీవల అంగనవాడి–4లో అయా పనిచేస్తున్న బిసి కులానికి చెందిన మహిళను ఎస్సీ రిజర్వుడులో ఎలా నియమిస్తారని శిరీషా ప్రశ్నిస్తున్నారు. అంగనవాడి–2లో నియామకం విరుద్దమని ఐసిడిఎస్ పిఓ ఇప్పటికైనా దీనిపై విచారణ చేసిన ఎస్సీరిజర్వుడులో ఎస్సీ మహిళను కార్యకర్తగా నియమించాలని అలా జరగని పక్షంలో న్యాయస్ధానం అశ్రయించనున్నట్లు సర్పంచ్ శిరీషా తన ఫిర్యాదులో పేర్కోన్నారు.

## బ్యాంకుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

### అరట్లకోటగ్రామంలో మహిళలతో ప్రత్యేక సమావేశం



పాయకరావుపేటరూరల్, జూన్ 8 ప్రభాతవార్త

ఆర్‌బిఐ నేతృత్వంలో ఎస్‌ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా బ్యాంకురుణాలు అలాగే సైబర్ క్రైమ్‌పట్ల అవగాహన వంటి కార్యక్రమాల పట్ల మహిళల్లో చైతన్యం తీసుకువచ్చేవిధంగా బ్యాంకు అధికారులు అవగాహన కలుగచేసారు. పాయకరావుపేట మండలం అరట్లకోటగ్రామం సాయిబాబా ఆలయప్రాంగణంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎపిజివిబిబ్యాంకు మేనేజర్, భస్వంత్, యూనియన్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బ్యాంకులద్వారా కల్పించే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. ఆన్‌లైన్‌మార్కెటింగ్‌లో జరిగే మోసాలు, క్రెడిట్‌కార్డులపై వార్షికఫీజు రాయితీ అంటూ మోసపూరిత ఆఫర్లు, సిమ్‌కార్డు వివరాలు తెలుసుకుని చేసే మోసాలు తదితర అంశాలపట్ల మహిళలకు అవగాహన కలుగచేసారు. అలాగే బ్యాంకుల్లో ఋణ సదుపాయాలు తద్వారా కలిగే ప్రయోజనాలు తెలియచేసారు. ఎస్‌ఎస్‌టి కౌన్సిలర్లు ఎంవిరాంప్రసాద్, గణపతి తదితరులు ఈకర్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలు జీవనోపాధులు మెరుగుదలకు వ్యాపార రుణాలు : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, జూన్ 8, ప్రభాతవార్త



మహిళలు వ్యాపారపరంగా జీవనోపాధులు మెరుగుదలకు అర్హులైన వారిని గుర్తించి ఎంపిక చేసిరుణాలను ఇవ్వడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం మండల అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో గ్రామసంఘాల పనితీరు, చిన్నసంఘాల గ్రేడింగ్, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ జీరోవడ్డీ, ఇన్సూరెన్స్, కొత్తఅప్పులు మంజూరు వంటి అంశాలపై చర్చించారు. అప్పులు రికవరీపై విఓఏలు దృష్టి సారించాలని అద్యక్షురాలు వరలక్ష్మి సూచించారు. నెలవారీ పొదుపు, తీసుకున్న రుణాలను నిర్ణీత సమయంలో చెల్లింపులు చేసిన సంఘంలో సభ్యులకు కొత్త రుణాలను ఇచ్చేందుకు గుర్తించాలని ఏపియం అన్నారు. ఈసమావేశంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, సెక్రటరీ పూసం లింగమ్మ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సింహాచలం, సూర్యానారాయణ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, 59 సంఘాల విఓ లీడర్లు, విఓఏలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు మరియు చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జి.తిరుమల కుమారి, డ్రాయింగ్ మాస్టర్ వి.శివ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## బీజేపీ సీనియర్ కార్యకర్తలకు సన్మానం

చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త




బీజేపీ చోడవరం అసెంబ్లీలో గల సీనియర్ కార్యకర్తలకు గురువారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జి కందర్భ రమణమూర్తి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఏఎన్‌జీ శర్మ; డీ.లక్ష్మీనారసింహం, కొమ్మోజు వెంకటరావు, ఏడువాక సత్యారావు, భాస్కరరావులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చదరం నాగేశ్వరరావు, కర్రి రామకృష్ణలు పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిలో అమర్నాధ్ వందన సమర్పణ కావించారు.

## మండల విద్యా కార్యాలయాన్ని పరిశీలించిన డిఇవో

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



నక్కపల్లి మండలి విద్యా కార్యాలయాన్ని జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ బుధవారం పరిశీలించారు. ఆ సమయంలో కార్యాలయంలో గదులను పరిశీలించగా శిథాలావస్థకు చేరడంతో పరిస్థితిని ఎంఇవో డివిడి ప్రసాదు వివరించారు. ఈ భవనానికి సంబంధించిన మరమ్మత్తులకు ఎస్టిమేట్ వేసి పంపించమని ఇంజనీరంగ్ (ఎస్ఎస్ఎ) వారికి ఆదేశించారు. జెడ్పీ పాఠశాల, రెసిడెన్షియల్‌లో జరుగుతున్న సప్లిమెంటరీ పరీక్షలను పరిశీలించిన అనంతరం, నక్కపల్లి ఉన్నత పాఠశాలలో బుక్స్‌స్టాక్ పాయింట్స్‌ను చూశారు.

## సమస్యలుండవు... ఉన్నా పరిష్కారానికి కృషి చేస్తా... గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యలు ఉండవు ఎందుకంటే మన ముఖ్యమంత్రి ఆ విధంగా తన కష్టపడుతున్నాడు మమ్మల్ని కష్టపడేటట్టు చేస్తున్నాడు అందుకే ధీమాగా గ్రామాల్లో సమస్యలుండవని చెప్పగలుగుతున్నానని, ఒక వేళ ఉంటే తక్షణమే సంబంధిత శాఖలకు సంబంధించి పరిష్కారానికి కృషి చేస్తానని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్‌సి, ఎస్‌టి అసెంబీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని చినతీనార్ల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య,



మాజీ సర్పంచ్ శ్రీనువాసరావు, వైకాపా నాయకులు పైడియ్య, అప్పలరాజు, చొక్కా నూకరాజులు స్వాగతం పలికారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే బాబూరావు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని తెలియజేస్తూ ఎదురైన గ్రామస్తులతో మాట్లాడారు. స్వంత స్థలాలు ఉన్నాయి. ఇళ్లు కట్టుకునేందుకు ఇండ్లు మంజూరు చేయాలని, అర్హతలున్నాయి. జగనన్న కాలనీల్లో ఇండ్ల స్థలం కేటాయించాలని, అర్హతలున్నప్పటికి పింఛన్లు రావడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇల్లు కట్టుకునేవారికి 15 రోజుల్లో మంజూరు చేయిస్తానని చెప్పగా సంతృప్తి చెందారు. గ్రామం నుంచి సముద్రానికి వెళ్లేందుకు రహదారి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సర్పంచ్ ముసలయ్య కోరగా కొద్ది రోజుల్లో గ్రాంటు మంజూరు కానున్నదని పనులు మొదలు పెడతారని చెప్పారు. గ్రామానికి కొద్ది రోజులుగా విద్యుత్ సమస్య ఎక్కువగా ఉందని, దాని కారణంగా మంచినీరు రావడం లేదని చెప్పగా డిఇ, ఎడిలతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నాలుగురోజుల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. ఇంటింటికి సాగిన గడప గడప కార్యక్రమం పెద్ద ఎత్తున గ్రామంలో చర్చినీయాంశమయ్యింది. ఎమ్మెల్యే ఇంటింటికి రావటం, సమస్యలు అడగడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ స్తులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు న్యాయం జరిగిందంటే అది వైకాపా ప్రభుత్వంలో నేనని, దానికి నిదర్శనలు మినీ జెట్టి నిర్మాణమని అన్నారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, పీఏసిసెస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, సీనియర్ పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మత్స్యకార నాయకులు ఎరిపల్లి నగేష్‌లు పాల్గొనగా ఎమ్మెల్యే బాబూరావు పర్యటనంతరం తహాశీల్దార్ అంబేద్కర్ ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదు, ఇవో ఆర్టీ వెంకట నారాయణ, ఐసిడిఎస్ పీవో దివ్యశ్రీ, ఎన్‌ఆర్‌జిఎస్ ఎపివో ఈశ్వరరావు, ఏవో ఉమా ప్రసాదు, కంబాలరాజు, ఐకెపి రాజు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ నాగభూషణం, ఎఐ హౌసింగ్ రాజులతో పాటు పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబూ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పిఏసిఎస్ ప్రాంగణంలో మొక్కలు నాటిన రైతులు



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వేంపాడు పీఏసిఎస్ నందు సొసైటీ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలను గురువారం నాటారు. పిఏసిఎస్ అధ్యక్షులు సూరకాసుల రామలక్ష్మి, గోవిందులు చేతులతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడే విషయంలో ప్రతీ రైతు కృషి చేయాలని రామలక్ష్మి కోరారు. ఇంటి దగ్గర ఒక మొక్క నాటితే మన ఇంటిలో ఒక డాక్టర్‌ను మన దగ్గర ఉంచుకునేటట్టేనని, దాన్ని ఆలోచించి ఇది ఒక యజ్ఞంలా ప్రతీ ఒక్కరూ ఖాళీగా ప్రదేశాలను ఉంచకుండా మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సూపర్‌వైజర్ జోగినాయుడు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు, విశ్రాంతి ఉద్యోగి కళ్లేపల్లి రాజులు ఉన్నారు.

## పాస్టర్ కిరణ్‌కుటుంబాన్ని పరామర్శించిన పాస్టర్లు

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని సారిపల్లివానిపాలెంకి చెందిన పాస్టర్ కిరణ్ కుమార్ కుటుంబాన్ని రాష్ట్రంలో ఉన్న కొంతమంది పాస్టర్లు పరామర్శించి ఆర్థికంగా చేయూతనిస్తున్నారు. గుంటూరు జిల్లా చిలకలూరి పేటకు చెందిన బర్నబాస్ పాస్టర్ గురువారం కిరణ్ ఇంటికి వచ్చి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ త్వరగా ఆ ప్రభువు కోల్కొనేటట్లు చేయాలని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు నక్కపల్లి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు మాసారాజులు ఉన్నారు.

## రాజయ్యపేటలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటుకు గురువారం టిడీపీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా భూమి పూజను వేద మంత్రాల నడుమ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మండల కో–ఆప్షన్ మాజీ సభ్యులు పిక్కి కొర్లయ్య, ఉపమాక ఉపసర్పంచ్ ప్రగడ వీరబాబులు మత్స్యకార గ్రామ టీడీపీ నాయకులతో భూమిపూజలో కూర్చొని పూజలు చేశారు. విగ్రహ ఏర్పాటు అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌చేతుల మీదుగా ప్రారంభించేదుకు ఇప్పటి నుంచే ఏర్పాటు చేస్తామని మాజీ సర్పంచ్ పిక్కి శ్రీను, పిక్కి గంగరాజు, పిక్కి రాంబాబు, కోదండరావు, సిరిపల్లి అప్పలరాజు, మడతా రాంబాబు, మఠం సూర్యారావు, పూజారి పిక్కి దేముడు, చోడిపల్లి నాగేశ్వరరావు, వాసపల్లి శివాజీ, పిక్కి తాతీయులు, వాసుపల్లి రాము, పిక్కి కాని, కారే నల్ల, మైలపల్లి శ్రీను, చేపల రామకృష్ణ, కారేపెంటయ్య, చోడిపల్లి రాంబాబు, చొక్కా గోపి, పిక్కిరమణ, మద్దు జోగురాజు, గోసల కాశీ, పిక్కి ఆనంద్, చోడిపల్లి బంగారుచిట్టి, పిక్కి జగ్గ, గోసల కుమారి, పిక్కి తాతాజీ, వాసపల్లి నానీలు, బొండలపు అప్పలరాజు, మద్దు జగ్గలు అన్నారు.

## మా సర్పంచ్ దేవుడమ్మ... పనిలోకి వస్తే భోజనం పెడుతున్నారు. ...

### నెల్లిపూడి సర్పంచ్ సురేష్‌ను అభినందిస్తున్న ఉపాధికూలీలు



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

ఉపాధి పనులకు వస్తే కూలీ డబ్బులు ఇస్తారు కానీ పనిలోకి వచ్చిన పేదవాళ్లకు కడుపునిండా పని అనంతరం భోజనం పెట్టే వారిని ఎక్కడా చూడలేదని, మా ఉపాధి కూలీలకు మా సర్పంచ్ సురేష్ వర్మ దేవుడులాంటి వారని అంటూ కూలీలు ఆయనను అభినందిస్తున్నారు. మండలంలోని నెల్లిపూడి సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఉపాధి కూలీలకు ఆ విధంగా ప్రతీ రోజు ఆదుకుంటున్నారు. ఒక రోజు టిఫిన్లు, ఒక రోజు మజ్జిగ, మరో రోజు టీలు, ఇదే కాకుండా చికెన్‌తో భోజనం మరో రోజు బిర్యాని ఇలా వారికి అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల స్థాయి అధికారులు దెందుకూరి సీతారామరాజు ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఎపివో ఈశ్వరరావులు అభినందిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో అందరూ సహాయం అందజేయాలని పిలుపునిచ్చారు.

## అన్ని జిల్లాల్లో జ్యోతిరావుపూలే విగ్రహాల ఏర్పాటుకు సహకరించండి

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాలకు విగ్రహాలకు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీవంతు సహాయ సహకారాలు అందించండి అనకాపల్లి జిల్లాలో జో ్యతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలాన్ని కేటాయించండి అని విజయసాయిరెడ్డిని కోరిన జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు అనంతరం ఆయన మాట్లాడుతూ అమరావతిలో విజయసాయిరెడ్డి కార్యాలయంలో గౌరవంగా కలిసి మహాత్మా సత్యారం కార్యక్రమం చేసిన అనంతరం సాయిరెడ్డితో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నేరుగా కలిసి జ్యోతిరావు పూలే విగ్రహాలను అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్లలో నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీల యొక్క ఆత్మ గౌరవం పెంచే విధంగా సంఘ సంస్కర్త బీసీ ఉద్యమ నేత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ గురువు అయినటువంటి జో ్యతిరావుపూలే విగ్రహాలను అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్లు ఏర్పాటు చేయాలని కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం నుంచి మాకు స్థలాన్ని కేటాయిస్తే మేమే విగ్రహాలు నిర్మించుకుంటామని ముందుగా ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభించే విధంగా ప్రభుత్వం నుంచి మీ సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్సార్‌పార్టీ అనుబంధ సంస్థల ఇన్‌చార్జిగా ముఖ్యనేతగా గుర్తింపు పొందిన మీరు పార్లమెంట్లో బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇప్పటికే కేవలం 27శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు అవుతుందని బీసీలు తరఫున మా వాదనను గట్టిగా వినిపించిన మీ సేవలను మా బీసీలు గుర్తించుకుంటారని దయచేసి జ్యోతిరావు పూలే విగ్రహాలు ఏర్పాటుకు అనేక జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి మరొకసారి మీరు బీసీ పక్షపాతిగా మా బీసీల్లో ధైర్యం నింపాలని ఈ సందర్భంగా ఆలిండియా బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ని వినయపూర్వకంగా కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విజయసాయిరెడ్డి తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు వంద శాతం చేస్తానని మరొకసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకొని వచ్చి నేను పూర్తిగా ఈ ఉద్యమానికి సహకరిస్తానని ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మీరు చేస్తున్న బీసీ ఉద్యమాలు ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలకు మా యొక్క సహకారం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాదనాయుడుకు రాష్ట్ర బీసీ నేతలు ఆదారి కుమారస్వామి పినపోయిన అప్పారావు యాదవ్ కె ఎం నాయుడు తదితరులను ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి అభినందించారు.

## ఘనంగా నూకాంబిక ఆలయం పునర్నిర్మాణ శంకుస్థాపన

అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

నూకాంబిక ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి ప్రజల ఆరాధ్య దైవం నూకాంబిక అమ్మవారి ఆలయ పునఃనిర్మాణ పనుల కార్యక్రమానికి గురువారం శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా శారదా పీఠాధిపతులు శ్రీ స్వామి స్వరూపానందేంద్ర, రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పునఃనిర్మాణ శంకుస్థాపన చేశారు. తొలిత ఆలయాలకు వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో యువ నాయకుడు దాడి జేవియర్, దాడి రత్నాకర్, స్వాగతం పలికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో యాగశాల నిర్మించి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వాస్తు హోమం నిర్వహించారు. శంకు శిలలు స్వామీజీ అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామీజీ మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మవారు కరుణ ఉంటే భక్తులందరికీ అన్ని సుఖాలు, వ్యాపార అభివృద్ధి దేవస్థానం తరఫున స్వామిని మంత్రి అమర్నాథ్‌ని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. మొదటి దశగా మూడున్నర కోట్లతో ఆలయ నిర్మాణ పనులుపూర్తి చేయనున్నట్లు ఆలయ పర్యవేక్షకులు దాడి జయవీర్ తెలిపారు. పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్, కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు భారీ అన్న సమారాధన ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ ఎంసుజాత, వైసిపి యువ నాయకులు దాడి జేవీర్, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్ సుజాత, ఆలయ కార్యనిర్వహణాధికారి బండారి ప్రసాద్, ఉపసభ పత్రి శ్రీనివాసాచార్యులు జిల్లా ఎస్పీ ఎస్ రాజారావు, కృష్ణ, పార్టీ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూంను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

5వ పేజీ తరువాయి

ఉన్నున్నామని తెలిపారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ప్రాచీనత నుంచి ఆధునికత వరకు అన్ని రకాల ఆభరణాలు ఇక్కడ అందుబాటులో ఉంచామని వెల్లడించారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్థానిక ఎమ్మెల్యే గణబాబు, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, నగర మేయర్ హరివెంకటకుమారి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారిని సిఎంఆర్ డైరెక్టర్ మావూరి హేమ హారిక జ్ఞాపికను అందించి సాలువ కప్పి సత్కరించారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గోపాలపట్నం ప్రాంతంలో ఇటువంటి అతిపెద్ద జ్యూయలరీ మాల్‌ను ప్రారంభించడం ఆనందదాయకం. ఈ ప్రాంతం మరింతో అభివృద్ధి చెంది. స్థానిక ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

## క్రీడల్లో విశాఖకు మంచిపేరు తేవాలి

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

క్రీడల్లో విశాఖ విద్యార్థులు మన నగరానికి మరింత పేరు తీసుకురావాలని జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయంగా కూడా పతకాలు తేవాలని నగర జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ కోరారు. 15రోజుల పాటు నిర్వహించిన జీవీఎంసీ సమ్మర్ క్యాంప్ కార్యక్రమం ముగిసింది. ఇందుకు సంబంధించి స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన ముగింపు ఉత్సవంలో మేయర్ మాట్లాడుతూ 98 వార్డులో 363 శిక్షణ ప్రాంతాలు. చదువుతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణించాలనే సదుద్దేశ్యంతో ఈ సమ్మర్ క్యాంపు పెట్టినట్లు ఆమె తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలు లభిస్తాయని అందువల్ల సీఎం జగన్ కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. త్వరలో మరిన్ని స్టేడియాల నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

### నచ్చిన ఆటల్లో ప్రావీణ్యం పొందాలి

పిల్లలు తమకు నచ్చిన క్రీడాంశాల్లో ప్రావీణ్యం పొందాలని నగర పోలీస్ కమిషనర్ సీఎం త్రివిక్రమ్ వర్మ ఆకాంక్షించారు. ఏటీలో క్రీడల్లో పతకాలు సాధించే వారి సంఖ్య అధికం కావాలన్నారు. స్వర్ణభారతి స్టేడియానికి వచ్చిన విద్యార్థుల్ని ఆయన అభినందించారు. ప్రకృతులు వక్తులను వారంతా మార్చ్ ఫాస్ట్ చేయగా సీపీ సంతోషించారు. కొంతమంది విజేతలు సర్టిఫికెట్‌తో పాటు పతకాలు కూడా అందుకున్నారు. అంతేకాకుండా పిల్లలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అలరించాయి.

### సమ్మర్ క్యాంపులు కొనసాగుతాయి

కరోనా కారణంగా మూడేళ్లపాటు నిర్వహించని సమ్మర్ క్యాంపులు ఇకపై కొనసాగుతాయని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. పిల్లలకు ఆహ్లాదంతో పాటు శారీర దృఢత్వం మిగిల్చే క్రీడల్ని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు అంతేకాకుండా స్వర్ణభారతి స్టేడియంని సొంత పిల్లల్ని శిక్షణ శిబిరాలు వినియోగించుకున్నారు కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం

పాయకరావుపేట రూరల్, జూన్ 8 ప్రభాతవార్త



రోడ్డుప్రమాదంలో ముక్కు పచ్చలారని ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. మృతిచెందిన ముగ్గురు యువకులు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన సెట్టిబలిజ కులస్తులు. వీరిమరణంతో ఆ కులస్తులతో పాటు గ్రామం అంతా శోకసంద్రంగా మారింది. ఈ ప్రమాద ఘటన కాకినాడ జిల్లా తొండంగి మండలం ముసిడివాడ గ్రామంలో గతరోజు బుధవారం రాత్రి జరిగింది. మృతిచెందిన ముగ్గురు యువకులు 20 నుండి 22 సంవత్సరాల వయస్సు గలవారు. గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన స్నేహితులు ముగ్గురు పసుపులేటి దుర్గాశివప్రసాద్(22) కారపురెడ్డిబాబు(21) పోలవరపువీరబాబుకుమార్ (22) స్నేహితులు పెళ్ళికి వెళ్ళొచ్చుటకుగాను ఒకే మోటారుసైకిల్‌పై వేమవరం బయలుదేరి వెళ్లారు. తొండంగి మండలం ముసిడివాడ గ్రామం వద్ద వీరు వెళుతున్న టూవీలర్ బండికి ట్రాక్టర్ అడ్డంగా రావడంతో ట్రాక్టర్‌ను ఢీకొని ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో యువకుడ్ని బీర్కి నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. ప్రమాదం భారీగా జరగడంతో యువకుల శరీరాలు నుజ్జునుజ్జయ్యాయి. మృతిచెందిన యువకుల్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ఒక్కసారిగా చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం చెందడంతో గ్రామం అంతా శోకసంద్రంగా మారింది. మృతిచెందిన యువకులు తల్లిదండ్రులకు ఒక్కగానొక్క పిల్లలు. వీరిమృతిపైనే ఎన్నోఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా దుర్మరణం చెందారన్న వార్తవిని తల్లిదండ్రులు సొమ్మసిల్లిపోయారు. పెళ్ళికి వెళితే చావు ఎదురువస్తుందని కలలో కూడా ఊహించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదనతో కన్నీళ్ళుపెట్టుకుంటున్నారు. వీరిభాదలు చూసిన గ్రామస్థులు ఈ కుటుంబాలకు ఏమిటీకష్టాలు అనిసంఘటన పట్ల జీర్ణించుకోలేకపోతున్నారు. అతివేగంగా టూవీలర్ అందులోనూ ముగ్గురు యువకులు ఎక్కి నడపడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు సంఘటనా ప్రదేశాన్ని చూసి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## నేడు సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త

సత్యసుమధుర స్వరాలు హిందీ, తెలుగ మ్యూజికల్‌నైట్‌ను ఈనెల 9వ తేదీ శు క్రవారం సాయంత్రం 6 గంటల నుండి విశాఖ ద్వారకానగర్ పౌరగ్రంథాలయం కాన్ఫరెన్స్ హాల్లో 'తారలు దిగివచ్చిన వేళ' పేరిట నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి,గాయకుడు పి.బి.ఖాన్ తెలిపారు. ఈ సినీసంగీత విభావరికి సంగీతాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మా వారు మాస్టారు ప్రారంభం

ఆరిలోవ, జూన్ 8, ప్రభాతవార్త

చదువుపై ఇష్టంతో నలుగురికీ బోధించే టీచర్నే పెళ్లాడలని కలలు కనే ఓ అమ్మాయి తన కొడుకు నలుగురికీ బతకడం నేర్పించే బడిపంతులని గర్వపడే ఓ తల్లి, వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తూ వేదన చెందే వ్యక్తి జీవితంలో ముడిపడిన కథతో సాగే దారావహిక ప్రేక్షకులకు తమ స్కూల్ డేస్ ను గుర్తు చేస్తూ మనసుకి హత్తుకునే కథనంతో సాగే మావారు మాస్టారు అనే దారవాహిక సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు 7.30 గంటలకు, జూన్ 12 నుండి జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. శ్రీవిద్యగా సంగీత కల్యాణకుమార్ పార్వతీగా మీనాకుమారి, పృధ్వీరాజ్ నటిస్తున్నారన్నారు.

## ఎఎంసి చైర్మన్‌ను పరామర్శించిన వైస్ఎంపిపి

కొయ్యూరు, జూన్ 8, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డుప్రమాదానికి గుర్రై గాయాలపాలైన చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మను గురువారన వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, సర్పంచ్‌లఘోరం మండలాధ్యక్షుడు ముసిలి నాయుడు, వైసిపిఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రీమెలగంగాధర్ గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, అటుపై అందుతున్న చికిత్స ను అడిగితెలుసుకున్నారు. ఎటువంటి ఆందోళనకు గురికాకుండా గాయాలు పూర్తిగా తగ్గుముఖంపట్టేవరకు గ్రామంలోనే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు వైసిపికార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విదేశీ మహిళలతో హైటెక్ వ్యభిచారం

(విశాఖ క్రైమ్ / ఆరిలోవ - ప్రభాతవార్త)

హెూటల్ నిర్వహణ పేరిట గలీజ్ పనులు చేస్తున్నారు. ఏకంగా విదేశీ మహిళలతో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారంతో పాటుగా మసాజ్‌లు నిర్వహిస్తున్నారు. బయటకు మాత్రం హెూటల్ నడుపు తున్నట్టు బిల్డప్ ఇస్తూ ఏజెన్సీల నుండి అమాయక యువతులను విదేశాల నుండి మహిళలను విశాఖకు రప్పించి వ్యభిచారం చేయిస్తున్నారు. బాధిత విదేశీ మహిళలు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైటెక్ వ్యభిచార వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు ఓల్స్ డైరీ ఫామ్, ఆదర్శనగర్‌లోని ఓ హెూటల్‌కు ఈ నెల 5న మహేష్ అనే బ్రోకర్ ఇద్దరు విదేశీ మహిళలను అరకు నుండి మరో యువతని తీసుకొచ్చాడు. వాళ్ళతో వ్యభిచారంతో పాటుగా మసాజ్ చేయించినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా మంగళవారం విదేశీ మహిళలకు, బ్రోకర్‌కు మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ మహేష్ విదేశీ మహిళలను కొట్టి పాస్ పోర్టులను లాక్కొని వెళ్ళిపోయాడు. దీంతో బాధితులు వాట్సాప్ ద్వారా సీపీకి ఫిర్యాదు చేశారు. వెంటనే సీపీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి ఓ హెూటల్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆరిలోవ పోలీసులు కూడా హెూటల్‌కు చేరుకొని బాధిత విదీశీ మహిళలను అలాగే మరో యువతిని సురక్షితంగా కేజీహెచ్‌లోని షెల్టర్‌కు తరలించారు. ఇదిలా ఉండగా బ్రోకర్ మహేష్ పరారయ్యాడు. టవర్ లొకేషన్ ఆధారంగా మహేష్ శ్రీకాకుళంలో ఉన్నట్టు తెలుసుకోవడంతో ఓ పోలీస్ బృందం శ్రీకాకుళం పయనమయ్యారు. అయితే హెూటల్ పేరిట హైటెక్ వ్యభిచారం, థాయ్ మాసాజ్‌లు జరగడం ఇక్కడ నిత్యకృత్యమని స్థానికులు చెబుతున్నారు. హెూటల్ నిర్వాహకులే బ్రోకర్లను నియమించి గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం సాగిస్తున్నట్టు తెలుస్తుంది. అంతే కాకుండా పలు వెబ్ సైట్ల పేరుతో ముఠా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు, విదేశీ మహిళలకు ఉపాధి కల్పిస్తామని ఆశ చూపి తీరా వచ్చాక వారితో వ్యభిచారం చేయిస్తున్నట్టు తెలుస్తుంది. ఆరిలోవ సిఐ సోమశేఖర్ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాల కార్మికులు నిర్మూలనే లక్ష్యంగా తనిఖీలు

పాడేరు, జూన్ 8, ప్రభాతవార్త



బాల కార్మికులు నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు కార్మిక శాఖ కమీషనర్ ఆదేశాలు మేరకు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో వివిధ దుకాణాలు, షాపులు, సంస్థలను గురువారం అల్లూరి జిల్లా కార్మిక శాఖ ఇన్‌చార్జి టి.సుజాత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. 14 యేళ్లు వయస్సులోపు గల బాలబాలికలకు పనిలో పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. బాల కార్మికులు గుర్తుంపు కొరకు ఈ నెలంతా జిల్లా విస్తృతంగా తనిఖీలు నిర్వహించనున్నామని కార్మిక శాఖ జిల్లా ఇన్‌ఛార్జి సుజాత పేర్కొన్నారు. ఈ తనిఖీల్ చోడవరం సహాయక కార్మిక శాఖాధికారి పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కడ : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, జూన్ 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుద్యోగులకు వైసీపీ ప్రభుత్వం ఉద్యోగవకాశాలు ఎక్కడ కల్పించిందని తెలుగుదేశం పార్టీ అరుకులోయ నియోజక వర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు. గురువారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ నియోజకవర్గ చర్చా వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు టీడీపీ ద్వారానే సాధ్యమన్నారు. ఇటీవల జరిగిన వైసీపీ కేబినెట్ సమావేశంలో ప్రజలను మోసం చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు సిపిఎస్ రద్దు చేస్తాని హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమయ్యిందో ఉద్యోగస్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని చెప్పారని, 10 వేల మంది ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని చెప్పడం మోసం చేయడమేనని, గిరిజన నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సీ ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. ఏడాదిలో పాడేరు, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీలు ప్రారంభించి 2118 పోస్టులు మంజూరు చేస్తామని చెబుతున్నారని, అయితే అసలు వైద్య కళాశాలు పూర్తి కావడానికే రెండేళ్లు పడుతుందని, ఇంకో ఆరు నెలలు తరవాత రాష్టంలో ఎన్నికల కోడ్ వస్తుందని ఈ పరిస్థితులో రాష్టంలో ఉన్న ఉద్యోగస్తులకు, నిరుద్యోగస్తులకు ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రజలను వైసీపీ ప్రభుత్వం మభ్యపెడుతుందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని, చిత్త శుద్ధి ఉంటే సిపిఎస్ రద్దు చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర, సివేరి అబ్రహం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అరకులోయ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, అరకులోయ నియోజకవర్గం తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్, కూన రమేష్, అనంతగిరి మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు, పెదబయలు మండల అధ్యక్షులు శికరి సుకుమారి, డుంబ్రిగుడ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర మహిళా నాయకులు బూర్జ లక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, మాజీ వైస్ఎంపీపీ పొద్దు అమ్మన్న, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శశి భూషణ్ నాయుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మాదల పంచాయితీ సర్పంచ్ శ్రీనివాసరావు, అరకు పార్లమెంట్ ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు కె.సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు తడబారికి ఆనంద్, దన్నాయిక రమేష్, పిట్ట గుండన్న, వాసుదేవరావు, లక్ష్మయ్య సుందర్‌రావు, మాంద్య గురు స్వామి, నర్సు, దొన్ను, కమలాకర్, దన్ను, నాగరాజు, సుబ్బారావు, నీలకంఠ పాత్రో, లక్ష్మణ్, టీడీపీ మహిళా సీనియర్ నాయకులు సూర్యకాంతం, నిర్మల సివేరి ఇచ్చావతి, అరకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఎల్‌బి కళావతి, సుశీల, మండల మహిళా అధ్యక్షరాలు ద్రౌపతి, టిడిపి పార్టీ అధికార ప్రతినిధి కొర్రా నీరజ లక్ష్మీ కుమారి, నూకరత్నం రాష్ట్ర, పార్లమెంట్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆరు మండలాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకులోయలో ప్రారంభమైన గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలు


అరకులోయ, జూన్ 8, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని శారద నికేతన్ పాఠశాల (సున్నం రాజయ్యనగర్)లో గురువారం గిరిజన సంఘం నాయకులు లోత రాంబాబు, పి.బాలదేవ్, టి.రామకృష్ణ, కౌసల్య అధ్యక్షతన గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ మాజీ ఎంపీ మీడియం బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతరామరాజు జిల్లా, చింతపల్లి మండలం, ఎర్రవరం గ్రామంలో అనంతగిరి మండలం, పెదకోట గ్రామం మరియు ఏలూరు జిల్లా, జిలుగుమిల్లి గ్రామం ఏజెన్సీ ప్రాంతంలో అధాని ప్రైవేట్ సంస్థలకు, హైడ్రోపవర్ ప్రాజెక్ట్, తుపాకీ తయారి ప్రాజెక్టు నిర్మాణం తక్షణమే ఆపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణాలకు అనుమతి ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అటవీ పర్యావరణ చట్ట నియమాలు సవరించి ఆదివాసీ ప్రాంత హక్కులైన 5,6వ సెడ్యూల్డ్ ఆదికారాలను తొలగిస్తుందని పేర్కొన్నారు. 5,6వ షెడ్యూల్డ్‌లో ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన అడవి, భూమిపై సహజ వనరులు, గ్రామ సభ అధికారాలను తొలగిస్తూ ప్రైవేట్ సంస్థలకు ప్రవేశం కల్పించడానికి ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను అలాగే కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గిరిజనేతరులను ఆదివాసీ జాబితాలో చేర్చి, ఆదివాసీ హక్కులను రిజర్వేషన్లను, కాలరాయడాన్ని గిరిజన సంఘం తిప్పి కొడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐటీడీఏలకు వచ్చే నిధుల్లో కోత విధిస్తుందని దీనివలన ఐటీడీఏ పాలన అస్తవ్యస్తంగా మారుతున్నట్లు ఆయన తెలియజేశారు. తక్షణమే నిధులు విడుదల చేసి గిరిజన అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి గిరిజన ప్రజలను ఆదుకోవాలన్నారు. 8వ రాష్ట్ర మహాసభలో మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చెయ్యాలన్నారు. 1/70 చట్టం, పిషా చట్టం, అటవీ హక్కుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించటానికి కుట్ర పన్నుతున్నాయని, దీనిని గిరిజన ప్రజలు తిప్పికొట్టాలని, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని మహాసభలో పిలుపునిచ్చారు. ఆదివాసీ ప్రాంతంలో గిరిజన సంస్కృతీ, ఆచారాలు కాపాడానికీ గిరిజన సంఘం కృషి చేస్తుందని చెప్పారు. బిజెపి పార్టీకి చెందిన ఆర్ఎస్ఎస్ తదితర సంస్థలు క్రిస్టియన్ మతానికి చెందిన గిరిజనులను రిజర్వేషన్ తొలగించాలని చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలన్నారు. గిరిజనుల మధ్య వైరం సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తుంటే, గిరిజన సంఘం అటువంటి కుట్రను తిప్పి కొడుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో మతోన్మాద భావాలను తిప్పి కొట్టాలని అన్ని తెగల ఆదివాసులు ఐక్యంగా గిరిజన హక్కులు, చట్టాలు కాపాడాలని మహాసభలో శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన సంఘం నాయకులు పి.అప్పలనరసయ్య, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల గిరిజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత బిపి, షుగర్ వైద్య సేవలు

జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త



స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతినెల రెండో గురువారం శ్రీస్వామి వివేకానందసంస్థలో ఉచిత బిపి.షుగర్ వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. గురువారం వైద్య శిబిరంలో డాక్టర్ సూర్యతేజ్ పాల్గొని అందరికీ వైద్య పరీక్షలుచేసి, తగిన సలమాలు, సూచనలు ఇస్తూ మందులు ఇవ్వడం జగింది. ఈ వైద్యశిబిరంలో స్నేహ సంధ్య వైద్య బృందం కేశవరావు, ప్రసాద్ నాయుడు, కిరణ్, రమణ, సుమతి, లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్యశిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని, అందరికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

## నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, జూన్ 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అరకులోయ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని పాని రంగిని గ్రామ సమీపంలో హెచ్‌పిసిఎల్, పాడేరు ఐటీడీఏ సంయుక్తంగా రూ.85లక్షలతో నిర్మించిన పెట్రోల్ బంకును స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అరకు ఎంపీ జి.మాధవి, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటీడీఏ వి.అభిషేక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. దీనిలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అల్లూరి జిల్లాలో పాడేరు ఐటిడిఏ హెచ్‌పిసిఎల్‌తో కలిసి పెట్రోల్ బంకులను ప్రారంభించడం వలన గిరిజన నిరుద్యోగులకు ఉపాధి లభిస్తోందని చెప్పారు. అంతేకాకుండా రోజురోజుకీ వాహనాల రద్దీ పెరుగుతోందని, ఈ నేపథ్యంలో పలు పెట్రోల్ బంక్‌లు ప్రారంభం కావడం వలన వాహన చోదకుల ఇబ్బందులు తీరుతాయని తెలియజేశారు. గిరిజన యువతకు ఉపాధి కల్పనలో భాగంగా గిరిజన ప్రాంతంలో మరిన్నీ పెట్రోల్ బంక్‌లు ప్రారంభించి గిరిజన యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. కాగా నవరత్నాలు అమలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికలలో శతశాతం ఫలితాలు వైసిపి పార్టీకి అనుకూలంగా ఉంటాయని, ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనను స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు ఎక్కడికి వెళ్లినా ఘన స్వాగతం లభిస్తుందని, వైసీపీ ప్రభుత్వానికి తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా గిరిజనులు ఆనందంగా తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం క్యూ రైటర్ మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పెట్రోల్ బంక్ మేనేజర్ సిహెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ అనుబంధ విభాగాల ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో మూడు రోజులుగా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులతో వరుసగా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా పార్టీ ఎస్సీ విభాగం సమావేశం ఆ విభాగ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, ఎమ్మెల్యే అనిల్ కుమార్ నేతృత్వంలో విజయసాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది. వైఎస్ఆర్‌సిపి రాష్ట్రఎస్సీ విభాగానికి నలుగురు అధ్యక్షులు ఉండగా మరో అధ్యక్షుడుగా రెల్లి సామాజిక వర్గానికి కూడా పదవి ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాష్ట్రస్థాయి ఎస్సీ మహాసభ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయ్యాలి అన్నదానిపై మెజారిటి నాయకులు విజయవాడలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ దళితులకు ఈ ప్రభుత్వంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. దళితులకు ఎటువంటి అబ్ధి చేకూరుతుందో ఇంటింట ప్రచారంలో ప్రతి దళితుడుకి వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు అవకాశాలు రాకపోవచ్చని వారికి కూడా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. స్థానికంగా గ్రూపు రాజకీయాలను ఆస్కారం లేకుండా పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎమ్మెల్యే, సమన్వయకర్తలతో సమన్వయం చేసుకొని పార్టీ కోసం పని చేయాలని అన్నారు. పార్టీ జోనల్, జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని కోరారు. అందుకోసం ఎమ్మెల్యే, సమన్వయకర్తలతో వచ్చే సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విభాగ అధ్యక్షుల్లో ఒకరైన జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వంలో ఈ నాలుగేళ్ల కాలంలో 1.7 కోట్లు కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.53,919 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితులకు ఏపీలో ఎక్కువ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. వైఎస్ఆర్‌సీపీకి మొదటి నుంచి దళితులు కుడి భుజంగా నిలుస్తున్నారని చెప్పారు. మరో అధ్యక్షుడు ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ దళితులు అందరూ ఐక్యంగా ఉండి మళ్ళీ మళ్ళీ జగన్‌ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### రైతులకు చేసిన మేలును వివరించండి

అనంతరం రైతు విభాగ అధ్యక్షుడు నాగిరెడ్డి నేతృత్వంలో రైతు విభాగ సమావేశం జరిగింది. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాబోవు 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రానున్న ఎన్నికలకు తొమ్మిది నెలల సమయం మాత్రమే ఉందని, దీంతో వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే నియోజక వర్గ, మండల రైతు విభాగం కమిటీలను ఏర్పాటు చేసి సభ్యులను నియమించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా పండిస్తున్న మిర్చిబోర్డును గుంటూరులో ఏర్పాటుపై కేంద్రం మీద ఒత్తిడి తీసుకొద్దామని అన్నారు. పరిష్కారం కాని రైతుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అలాగే కార్మిక విభాగ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వం అని చెప్పారు. కార్మికులు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. కార్మిక సంఘాలను సంఘటితం చేసే వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపునకు కృషి చేయాలని కోరారు. చివరగా గిరిజన విభాగ అధ్యక్షులు ఎం.హనుమంత్ నాయక్ నేతృత్వంలో గిరిజన విభాగ సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో గిరిజనులకు పార్టీ పదవులను తగ్గించి గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ పదవులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుందామని చెప్పారు. 44 అసెంబ్లీ స్థానాలలో గిరిజనుల ప్రభావితం చేస్తున్నారని, ప్రభుత్వం నుంచి గిరిజనులకు అందుతున్న లబ్ధిని ఇంటింటికి కార్యక్రమంలో ప్రతి గిరిజనుడుకి వివరించాలని కోరారు. అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులు అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## ఈ-ఆటోలు ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా మహిళలకు సాధికారత

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

అమరావతిలో 516 ఈ-ఆటోలను ప్రారంభించడం 'క్లీన్ ఎపి' ఉద్యమంలో ఒక ప్రధాన అడుగు ఇ-ఆటోలను ప్రారంభించడం వెనుక ఉన్న లక్ష్యం పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా మహిళలకు సాధికారత కల్పించడంకోసం మహిళలు ఈ-ఆటోలు నడపడానికి శిక్షణ పొందారు. తద్వారా వారు ఆర్థికంగా బలపడతారని ఎంపి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సిఎం క్యాంపు కార్యాలయం వద్ద సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జెండా ఊపి ఈ-ఆటోలను ప్రారంభించారు. రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారని, వీటిని 36 మున్సిపాల్టీలకు పంపిణి చేశారు. ఈ-ఆటో సామర్థ్యం 500 కిలోలుగా పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 'ఈ-ఆటోల' డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ72 కోట్లతో 123 మునిసిపాలిటీల్లోని 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపురంగుల్లోని 120 లక్షల చెత్తబుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరనకు 2,525 పెట్రోల్, డీజిల్, సిఎన్జీ గార్బెజ్ టిప్పర్ల గుంటూరు, విశాఖపట్నంలలో వేస్ట టు ఎనర్జీ ప్రాజెక్టులుగా పేర్కొన్నారు.

## ఐఎంయు, సిఇఎంఎస్‌ను సందర్శించిన పోర్ట్ అథారిటి చైర్‌పర్సన్ డాక్టర్ అంగముత్తు


జగదాంబ, జూన్ 8,ప్రభాతవార్త

పోర్టు అథారిటి చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు సబ్బవరంలోని ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటి (ఐఎంయు) క్యాంపస్‌ను, సెంటర్‌ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్‌బిల్డింగ్ , (సిఇఎంఎస్) విశాఖపట్నం సందర్శించారు. అధ్యాపకులు, ఐఎంయు, సిఇఎంఎస్ విద్యార్థులతో పరస్పర చర్చ, సందర్భగా చైర్‌పర్సన్ కొన్ని పరిశీలనలు చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సక్రమంగా వినియోగించుకుని ఇనిస్టిట్యూట్‌ల అభివృద్ధికి సిఫార్సులు ఇచ్చారు. చైర్‌పర్సన్ ఐఎంయు, సిఇఎంఎస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే పరిధిని పెంచడానికి ఐఎంయు, సిఇఎంఎస్ పాఠ్యాంశాలను ఏకీకృతం చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. సోలార్ పవర్‌ను అన్వేసించడం, పోర్టు మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ తయారీ, విస్తృతమైన ప్లాంటేషన్‌ను చేపట్టడం, విద్యార్థులు విపిఎ, డిసిఐ వద్ద ఇంటర్న్‌షిప్ సదుపాయాన్ని పొందడం కోసం ఐఎంయు ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ఆయన ఐఎంయుకి సూచించారు. ప్రత్యేకంగా, సాధారణంగా దేశానికి, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలను ఐఎంయు మేనేజ్‌మెంట చూసుకోవాలని, డిజిటల్ సదుపాయంతో సంబంధిత పుస్తకాలు, జర్నల్‌లతో కూడిన లైబ్రరీని విపిఎ ఏర్పాటు చేయాలని చైర్‌పర్సన్ సూచించారు.

# కెనరా బ్యాంకులో దొంగతనం

## ఏటీఎం పగలకొట్టి చోరీకి పాల్పడిన వైనం

యలమంచిలి, జూన్ 8 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధి కొత్తపాలెం వార్డుపరిధిలో మామిడివాడ కెనరా బ్యాంకు ఏటిఎంలో గతరాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నగదు చోరీకి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సిఐ గపూర్, ఎస్ఐ సన్నిబాబు, రాంబిల్లి ఎస్ఐ వీరంతా పరిశీలించారు. బ్యాంకు పక్కన కిటికీ తెరచి బ్యాంకులో ప్రవేశించినట్టు అలాగే ఏటిఎంను పగలకొట్టి ఏటిఎంలో ఉన్న నగదు చోరీకి ప్రయత్నించినట్టు బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటనాస్థలానికి క్లూస్‌టీమ్, డాగ్‌స్కేడ్‌తీసుకువచ్చారు.చుట్టుపక్కల సిసిపుటేజ్‌లనుపరిశీలించడంజరుగుతుందని పోలీసులు తెలియజేశారు.

## జిసిసిడీలర్‌గా పనిచేస్తున్నారంటూ గ్రామస్థుల ఫిర్యాదుమేరకు చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మపై విచారణ

కొయ్యూరు, జూన్ 8, ప్రభాతవార్త

ఒకవైపు చింతపల్లి ఎఎంసిచైర్మన్‌గా పదవిచేపట్టిన జైతిరాజులమ్మ, మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా జిసిసి డీలర్‌గా పనిచేస్తున్నారంటూ మండలంలోని నల్లగొండ గ్రామస్థులు కొంతమంది ఇటీవల జిల్లాకలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదుచేసిన నేపధ్యంలో గురువారం అధికారులు గ్రామంలో విచారణ నిర్వహించారు. గ్రామస్థులను విచారించిన స్థానిక విఆర్వో, ఆర్ఐలు ఆ విచారణ నివేదికను జిల్లాకలెక్టర్‌కు పంపనున్నట్టు తెలిపారు. కాగా రెండుపదవులు చేస్తున్న రాజులమ్మ డీలర్ ఉద్యోగాన్ని వదులుకుని గ్రామంలోని మరొక ద్వాక్రాసంఘానికి అప్పగించాలని అధికారులు సూచించినట్టు తెలియవచ్చింది. కాగా ఈ విచారణలో గ్రామానికిచెందిన పలువురు పెద్దలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులకు వరద ముంపు డబ్బులు ఇప్పుడు గుర్తుకొచ్చాయా? : ఆచంట



ఏ.ఆర్.పురం, జూన్ 7, ప్రభాతవార్త

అధికార పార్టీ నాయకులకు గత ఏడాది గోదావరి వరద ముంపు డబ్బులు ఇప్పుడు గుర్తుకు రావటం విడ్డూరంగా ఉందని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్‌రావు విమర్శించారు. గురువారం రేఖపల్లిలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జబరకా కన్నారావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆచంట శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఎటపాక డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు చిక్కాల బాలు, ఇతర వైసిపి నాయకులు దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు చందంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలవరం నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల పునరావాసం కోసం ఒక్క ఇల్లు కట్టకుండ ప్రభుత్వం చర్చలతోనే కాలయాపన చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చుకుంటు, పాలకులను వెనకేసుకొని రావటం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మాజీ వల్ల రంగారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్‌బాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, క్రైబర్ పెండ్యాల సుదర్శన్ రావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జ్ ముత్యాల చంద్రశేఖర్, బొర్రా వాసు, బూత్ ఇన్‌చార్జ్ ఆకోజు రంగారావు, బోర బోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న



హుకుంపేట, జూన్ 8, ప్రభాతవార్త

మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న తెలిపారు. గురువారం అల్లూరి జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి ఆధ్వర్యంలో సంతారి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షిత త్రాగు నీటి కోసం మైళ్ల దూరం నడవ కుండా ఉండాలని జల్ జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, అలాగే మహిళల ఆత్మ గౌరవం కాపాడటం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగు దొడ్లు, గర్భిణుల కొరకు అంగన్వాడీలో పౌష్టిక ఆహారం, ఆసుపత్రిలో డెలివరి అయిన మాతృ మూర్తుల కోసం మాతృ వందన యోజన పథకం ద్వారా రూ.6 వేలు అందిస్తున్నారని, అలాగే దీపం పథకం ద్వారా 9 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇవే కాక కేవలం మహిళల కోసమే 15 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమం అందించే ఏకైక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున నిలిచే అభ్యర్థులకు మహిళలు, యువతులు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా బిజెపి కార్యదర్శి మరం గ్రామ సర్పంచ్ శాంతి కుమారి, ఉత్తరాంధ్ర మహిళా మోర్చా జోనల్ ఇన్‌చార్జ్, అరకు ఇన్‌చార్జ్ రోహిణి వత్సవాయి, అరకు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు (శ్రీలక్ష్మి), అరకు జిల్లా కార్యదర్శి చిన్న తల్లి, హుకుంపేట మండల ఉపాధ్యక్షులు పోతురాజు సుమారు 350 మంది డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఐటిడిఏ పిఓ, జెడ్పీ చైర్‌పర్సన్



ముంచంగిపుట్టు, జూన్ 8, ప్రభాతవార్త

పెదబయలు మండలం కుజబంగి నుంచి తమరాడ వరకు నిర్మితమవుతున్న బిటి రోడ్డు నిర్మాణం పనులను అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ జల్లిపల్లి సుభద్ర గురు వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిర్మాణం పనులు స్థితిగతులపై అక్కడే కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మౌళిక వసతులను కల్పనకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. జిల్లాకు మండలాన్ని, మండలానికి గ్రామాలను అనుసంధానం చేసే కార్యక్రమంలో భాగంగా రహదారుల నిర్మాణం శర వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో మారుమూల పల్లె లకు కూడా రహదారులు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. ప్రాధాన్య క్రమంలో ప్రతి గ్రామానికీ మూడు 10 ఏళ్లలో రహదారి నిర్మాణం జరిగే అవకాశం ఉందని ఈ సందర్భం గా పునరుద్ఘాటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గిరిజనుల పక్షం అని తెలియజేసిం సంక్షేమ కార్యక్రమాలు, మౌళిక వసతుల కల్పనే ప్రత్యేక ఉదాహరణ అని సుభద్ర పేర్కొన్నారు.

## అనంతగిరి, అరకు, ముంచంగిపుట్టుల్లో ఐటీడీఏ పెంట్రోలు బంకులు

### ప్రారంభించిన కలెక్టర్, ఐటీడీఏ పీఓ, జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీ మాధవి, అరకు ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ -గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ మరింత కీలక భూమిక పోషించాల్సి ఉందన్న సుభద్ర



ముంచంగిపుట్టు, జూన్ 8, ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలో అనంతగిరి, అరకు, ముంచం గిపుట్టుల్లో పెట్రోల్ బంకులను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎంపీ గొడ్డేటి మాధవి, అనంతగిరి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గొణ, ముంచంగిపుట్టులో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ చైర్మన్ సతక బుల్లిబాబుతో కలిసి సంయుక్తంగా ఈ బంకులను ప్రారంభించారు. మొదటిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తన వాహనానికి పెట్రోల్ పోయించుకొని అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నప్పటికీ వాటికి కావలసినటువంటి ఇంధనం కోసం వెతలు ఎక్కువవుతున్నాయని ఈ తరుణంలో పాడేరు ఐటిడిఏ ఈ సమస్యకు పరిష్కారం చూపిందని తెలిపారు. పెట్రోల్ బంకులు ప్రారంభోత్సవంతో గిరిజన వాసులకు కొంత ఊరట లభించిందని పేర్కొన్నారు. ఈ పెట్రోలు బంకుల ద్వారా ఐటిడిఏ ఆర్థిక లాభాలు ఆర్జించి ఇటువంటి కార్యక్రమాలు మరింత ఎక్కువగా చేయాల్సి ఉందని సుభద్ర అభిప్రాయపడ్డారు. గిరిజనుల అభివృద్ధిలో ఐటిడిఏ కీలక పాత్ర పోషిస్తుందని ముమ్ముందు మరింత ఉత్సాహంగా పనిచేయాల్సి ఉందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లు గడిచిన ఇంకా చాలా మంది గిరిజనులకు స్వతంత్ర ఫలాలు అందని పరిస్థితి నేటికీ ఉంది అని వాటిని అధిగమించేందుకు కీలక భూమిక పోషించాలని చెప్పారు. గిరిజనుల సంక్షేమం, సమస్యల పరిష్కారంలో ఐటీడీఏ, కలెక్టర్ చూపుతున్న చొరవకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి, అరకు, ముంచంగిపుట్టు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాడుగుల ఎంపిపి వేమవరపు రామధర్మజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాటిపర్తి పంచాయతీ కుర్మనాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగా న్ని రచించి దళిత పేదలకు రిజర్వేషన్లు కల్పించి విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాళ్లపరెడ్డి రాజారామ్, తాటిపర్తి గ్రామ సర్పంచ్ అల్లంగి గౌరి, సంజీవ్ గ్రామ దళిత నాయకులు పోతిని దేవుడు, నూకరాజు, మామిడి వరహాలు, ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు.. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శెట్టి నాగరాజు

పాడేరు, జూన్ 8, ప్రభాతవార్త

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మాకు ఎంతో ఆనందం ఇచ్చిందని ఎన్నో ఏళ్ళు ఎదురుచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మరిచిపోలేని జీవితంలో గుర్తుండిపోయే విధంగా మంచి కబురు చెప్పినందుకు గాను సీఎం జగన్ మోహన్ రెడ్డికి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఫెడరేషన్ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జిల్లా నాయకులు శెట్టి నాగరాజు తెలియజేశారు. అయితే గిరిజన ప్రాంతంలో 2001 నుండి 2014 వరకు జరిగిన కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాల్లో తక్కువ మందిని ప్రభుత్వం నియమించిందని 2017 సంవత్సరం నుండి అన్ని శాఖల పరిధిలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలు ఎక్కువగా చేపట్టారని దీని మూలంగా ప్రభుత్వం తీసుకున్న జూన్ రెండవ తేదీ ముందు ఐదు సంవత్సరాలు నిండిన కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విధానంలో గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకే కొద్ది మంది మాత్రమే రెగ్యులర్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, మిగిలిన కాంట్రాక్టు ఉద్యోగులు కాంట్రాక్టు వ్యవస్థలోనే పనిచేస్తూ ఉండిపోవాల్సి ఉందని కావున ముఖ్యమంత్రి గిరిజన ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసి గిరిజన ప్రాంతంలో ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసేలాగా పునరాలోచించాలని కోరారు.

## మరిడిమాంబా అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం



మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

దేవరపల్లి మండలంలోని ఎన్.గజపతి నగరం గ్రామంలో ఆరు సంవత్సరాలకు ఒక సారి జరిగే మరిడిమాంబా అమ్మవారి పండగ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఈ సంద ర్భంగా మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, విశాఖ ఉమ్మడి జిల్లా వైసిపి టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చిరికి శ్రీనివాసరావు, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, నారాయణరావు, రొంగలి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల బతుకులు మారాలంటే పవన్ కళ్యాణ్ సిఎం కావాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



గొలుగొండ, జూన్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సామాన్యుల బతుకులు మారాలంటే జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావా ల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేవ పార్టీ నర్సీ పట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్య చంద్ర అన్నారు. గురువారం గొలుగొండ మండలం జోగుంపేట గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నాయకులు గొలుగొండ మండలం అధ్యక్షులు గండం దొరబాబు వాసం వెంకటేష్, కోన నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికులు ప్రతీ ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ఇళ్ల లేఅవుట్ల పూర్తి స్థాయిలో ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. తాండవ నిర్వాసితులకు రావాల్సిన రూ.80లక్షలు ఇచ్చిన దాఖలా లేదన్నారు. అర్హత కలిగిన వారికి పిం ఛన్లు ఇవ్వలేదని గ్రామస్థులు చెబుతున్నారని సూర్యచంద్ర తెలిపారు. గ్రామాల్లో ఇటువంటి సమస్యలు అధికంగా ఉన్నాయని, అయినా స్థానిక ఎమ్మెల్యే గానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం శోచ నీయమన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. నిస్వార్థంగా రాజకీయాలు చేస్తున్న పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మళ్లి ఉపేంద్ర, నమ్మి రమణరాజు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదడులో కణితులపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, జూన్ 8, ప్రభాతవార్త

ఈ కణితులు అనేవి ఎక్కడ కనపడినా మనకి కంగారే, అది క్యాన్సర్ గడ్డ ఏమో అని భయం అనుక్షణం మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది, కణితి పైకి కనిపించకుండా కీలకమైన మెదడులో ఏర్పడితే ఆ భయానికి అంతేలేదు. ఈ కణితి మెదడులో ఏ భాగంలో ఏర్పడితే ఆ భాగం ఆధీనంలో ఉన్న అవయవాలు దెబ్బతింటాయి. ఒకసారి ప్రాణాపాయం కూడా కలుగుతుంది. మెదడు మానవ మనుగడకు మూలాధారం, మన అనుబంధాలకు ఆశలకు, ఆశయాలకు, ఆలోచనలకు, మేధస్సుకు, చివరికి బాధలకు, ఇదే ఇవన్నీటికీ భాండాగారము. మానవ మెదడు అత్యంత కీలకమైనది, అతి సున్నితమైనది, అందుకే శిరోధార్యం లా మన తలలో పటిష్టమైన రక్షణ వ్యవస్థ, కపాల ఎముకల గూడు మధ్యన నీటిలో ఆడుతూ భద్రంగా తేలుతూ అక్కడి నుండే మనలను నియంత్రిస్తూ ఆపాదమస్తకంని శాసిస్తుంది. అంతా తానై మన జీవితాన్ని నడిపిస్తుంది. ఇంత కీలకమైన తలలో కణితులు ఉన్నాయంటే ఉండి పుట్టలు పుట్ట లుగా పెరుగుతూ ఉంటే చాలా భయమేస్తుంది. కణితి అంటే ఏమిటి ఎలా పుడతాయి అనగా – మెదడు లోని కణితులు మెదడు, మెదడు చుట్టూ ఉన్న రక్షణ వలయం, డ్యూరా మేటర్ దాని పై భాగాన ఉన్న ఎముకల గూడైనా కపాలం వీటి నుండి వచ్చే కొన్ని రకాల కణితిలను బ్రెయిన్ ట్యూమర్స్ లేదా మెదడు లో కణితులు అంటారు. ఈ కణితులు నార్మల్‌గా ఉన్న కణాలు నుండి కొన్ని విపత్కర పరిస్థితులలో రూపాంతరం చెంది కణితులుగా మారుతాయి, ఇవి ఎవరికైనా రావచ్చును, చిన్న పిల్లల్లోనూ పెద్దల్లోనూ, ఎవరికైనా ఏ వయసులోనైనా రావచ్చు. ఈ మెదడులో కణితులు రెండు రకాలు 1 బినైన్ బ్రెయిన్ ట్యూమర్స్ లేక క్యాన్సరు కానీ కణితులు ఈ త్వరగా రూపాంతరం చెందిగా లక్షణాలు రావడానికి ఎక్కువ కాలం తీసుకుంటుంది. 2 క్యాన్సర్ బ్రెయిన్ ట్యూమర్స్ లేదా క్యాన్సర్ కణితులు ఇవి త్వరగా రూపాం తరం చెంది తక్కువ కాలంలో ఎక్కువ సైజు పెరుగుతుంది. బ్రెయిన్లో ప్రెజర్ పెరిగి మెదడు కణాలు పనిచేయకపోతే రకరకాల నరాల సంబంధిత లోపాలు వస్తాయి. కాలు, చెయ్యి పని చేయకపోవడం ఇం దులో 40 శాతం వరకు క్యాన్సర్ కణితులు ఉంటాయి. క్యాన్సర్ గ్రేడ్ వన్ గ్రేడ్–2 గ్రేడ్–3 గ్రేడ్–4 రకాలుగా ఉంటాయి, మిగిలిన 60 శాతం క్యాన్సర్లు కానీ కణితులు ఉంటాయి, మానవ మెదడు ఒక ఒక విస్మయాల పుట్ట తనకంటూ ఒక ఆకృతి ఉండదు, అలాంటి మెదడులో కణితులు పుట్టుకొచ్చి జీవ కణాలు క్రమం తప్పి అస్తవ్యస్తంగా కణితలుగా పెరుగుతున్నప్పుడు చాలా ప్రాణ భయం వెంటాడు తుంది. ఈ కణితులు కొన్ని మెదడు నుండి పుడితే మరికొన్ని కణితిలు మెదడుపై పై పొరల నుండి ఇంకా రకరకాల ప్రదేశం నుండి పుట్టవచ్చు. ఈ కణితులకు కారణాలు ఏమనగా –పర్యావరణ కార ణాలు, జన్యుపరమైన కారణాలు, అనువంశిక కారణాలు, మొబైల్ రేడియేషన్ కారణాలు, ఇలా చాలా కారణాలు ఉంటాయి. ఇంతవరకు ఖచ్చితమైన కారణమైతే తెలియదు. లక్షణాలు ఏమనగా – భరించరా నంత తలనొప్పి, దీర్ఘకాలికంగా తలనొప్పి ఉండటం, వాంతులు, తల తిరగడం, ఈ కణితులు మెదడు లోని ఏ ప్రదేశంలో వస్తే ఆ ప్రదేశానికి సంబంధించిన ఆధీనంలో ఉన్న అవయవాలన్నీ పట్టు తప్పు తాయి. తల బరువుగా ఉండటం, ఫిట్స్ రావడం, కళ్ళు బైర్లు కమ్మడం, కళ్ళు మసకగా కనబడను, ఒక చెయ్యి ఒక కాలులో నీరసం రావడం, స్పృహ తప్పి పడిపోవడం, తాగినవాడు లాగ నడవడం, మతి మరుపు, అయోమయంగా ఉండడము చూడడమో, చిన్న పిల్లల్లో అయితే తలనొప్పి, వాంతులు, తల సైజు పెరగడం సరిగ్గా ఫీడింగ్ తీసుకోవడం జరుగుతుంది. మెదడులో ప్రెషర్ పెరిగితే దానిని రైస్డ్ ఇంట్రా క్రేనియల్ టెన్షన్ అంటారు, వ్యాధి నిర్ధారణ ఎలా అనగా ఎంఆర్ఐ స్కాన్ గానీ సిటీ స్కాన్ గానీ చేయవలెను, 99 శాతం వరకు కచ్చితమైన ఫలితాలతో ఇది క్యాన్సర్ కణితా లేదా క్యాన్సర్ కానీ కణితా అని తెలియును, ఎన్ఆర్ఐ స్పెక్ట్రోస్కోపీ అని పరీక్ష కూడా కలదు. దీనివల్ల బ్రెయిన్ ట్యూమర్స్ ఏ రకమైనదిలో ఏమైనా చీము చేరిందని తెలియును. ఈ మెదడులో కణితులు ఎన్నో రకాలు కానీ మెదడు లోపల పెరిగితే దానిని గ్లోమస్ అని మెదడుపై భాగంలో వచ్చే వాటిని మెనిజోమస్ అని అంటారు. దీని చికిత్స నివారణ ఎలా అనగా – ఈ ఏర్పడిన ప్రదేశము, లక్షణాలను బట్టి వైద్య చికిత్స ఉంటుంది. శస్త్ర చికిత్స వలన గాని రేడియోథెరపీ చేయడం వల్ల గాని, కీమోథెరపీ చేయడం వల్ల గాని, ఎంఆర్ఐ సిటి స్కాన్ చేయడం వలన ఖచ్చితంగా కణితి వివరాలు తెలియను కణితి ఏ దేశంలో ఉన్నదో కూడా తెలియను కణితి ఉన్న గ్రేడింగ్ బట్టి అనగా వన్ టూ త్రీ ఫోర్ బట్టి విధానం ఉంటుంది, అవసరమైతే పెట్ స్కాన్ చేస్తారు. ఒకవేళ కణితి సర్జరీ చేస్తే బయాప్సి రిపోర్ట్ కూడా అవసరం ఉంటుంది, ఇందులో చాలా అడ్వాన్స్ మెథడ్స్ కూడా ఉన్నాయి. న్యూరో నావిగేషన్ మెదడు పద్ధతికి హెూల్ బ్రెయిన్ సర్జరీ, రోబోటిక్ సర్జరీ, ఈ క్యాన్సర్ కణితులను ఒకసారి తొలగించినా మళ్ళీ మళ్ళీ వచ్చే అవకాశం ఉంది. ఇందులో ఎండోస్కోపిక్ మ్యాపింగ్, ఇమేజింగ్, స్టీరియోటాక్టిక్ పద్ధతి ఏది ఏమైనా ప్రారంభంలోనే గుర్తించి వైద్యుని సంప్రదిస్తే ప్రాణాంతకం కాకుండా కాపాడవచ్చు. పై విధంగా సమాజ సేవలో భాగంగా డిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు ఈ బ్రెయిన్ ట్యూమర్స్ లేదా మెదడులో కణితిలను గురించి వాటి కారణాలు, చికిత్స, లక్షణాలు, నివారణ, గురించి విపులంగా తెలిపారు.

## భవిష్యత్తు ప్రయోజనాలు చేకూర్చే గ్యారెంటీ మేనిఫెస్టో



మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు చేకూర్చే గ్యారెంటీ మేని ఫెస్టో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిందని మాడుగుల తెలుగు దేశం పార్టీ నాయకులు పైలె ప్రసాదరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం మేనిఫెస్టో భవిష్యత్ కు గ్యారంటీపై నియోజకవర్గ చర్చా కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జి పీవీజీ కుమార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పైలా ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు అనుభవం, ముందుచూపుతో ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను ప్రతీ కార్యకర్తా గ్రామాల్లో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. మహిళల కోసం మహాశక్తి, రైతుల కోసం అన్నదాత, యువత కోసం యువగళం, బిసిల కోసం రక్షణ చట్టం వంటి కీలక పథకాల ను ప్రకటించారని ఇవి ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఈ అంశాలను సోషల్ మీడి యాతో పాటు గ్రామాల్లో కరపత్రాలు, బేనర్లు ద్వారా ఇంకా నేరుగా మహిళలు, యువతకు చేరువయ్యే రీతిన వివరిస్తూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ ఎన్నికల ప్రణాళిక భవిష్యత్తులో రాష్ట్ర రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తీర్చగలదని చెబుతూ కార్యకర్తలు వీటిపై విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు.

## రాష్ట్రపతి భవన్‌కు 120 మంది పివిటిజిలు ప్రయాణం : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, జూన్ 8, ప్రభాతవార్త



భారత ప్రధమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు మేరకు పాడేరు ఐటిడిఏ పరిధిలోని 120 పివిజిటిలను ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌కు ప్రయాణ మయ్యారని ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ స్పష్టం చేశారు. గురువారం ఐటిడిఏ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి పిఓ బస్సును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రయాణమైన ఆదివాసీ గిరిజనులతో మాట్లాడుతూ మన ఇంటి మహిళ దేశ అత్యున్నత స్థానం అధిరోహించారని అన్నారు. దేశంలో 29 రాష్ట్రాలను 1500 మంది ఆదివాసీలకు రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం వచ్చిందన్నారు. ఐటిడిఏ పరిధి లోని అనంతగిరి మండలం నుండి 15 మంది, అరకు వ్యాలీ 13, డుంబ్రిగుడ 15, ముంచంగిపుట్టు 11, హుకుంపేట 15, పాడేరు 15, జి.మాడుగుల 10, కొయ్యూరు 15, జి.కె.వీధి మండలం నుండి 11 మందిని ఢిల్లీకి పంపిస్తున్నామన్నారు. ఆదివాసీ సమస్యలను అడిగి తెలుసుకుని పివిటిజి గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓలు వి.ఎస్.ప్రభాకర్, ఎం.వేంక టేశ్వరరావు, పరిపాలనాధికారి హేమలత, సెంట్రల్ కాఫీ బోర్డు మెంబరు కె.ఉమామహేశ్వరరావు, ట్రైకార్ అసిస్టెంట్ ఎన్.సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గార్బేజ్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



యలమంచిలి, జూన్ 8, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో 24వ వార్డు చంద్రనగర్ దగ్గర పాత డంపింగ్ యార్డ్ స్థలం ఉండేది. అక్కడనుండి డంపింగ్ యార్డ్‌ను శేషు కొండప్రాంతానికి తరలిం చడంతో ఇక్కడ పూర్తిగా ఉన్న చెత్తను తొలగించి జిటిఎస్ (గార్బేజ్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్) ఏర్పాటు చేయడానికి స్థలాన్ని సిద్ధం చేసి త్వరలో ఇక్కడ ఏర్పాటు చేస్తామని డిఈ వీరయ్య తెలియజేశారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో ఈజిటిఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రారంభమైన మృగశిర కార్తె.. తగ్గుముఖం పట్టనున్న ఎండలు

మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

రోళ్లను సైతం బద్దలు కొట్టే రోహిణి కార్తెకు వీడ్కోలు చెబుతూ చల్లదనాన్ని ప్రసాదించే మృగశిర కార్తెకు స్వాగతం పలుకుదాం. దీంతో శుక్రవారం నుంచి ఎండలు తగ్గు ముఖం పట్టి చిరుజల్లులకు శ్రీకారం చుడుతూ వ్యవసాయ పనులకు అంకురార్పణ జరుగుతుందని చెప్పాలి. ఇక ఆరోగ్య విషయంలో ఈ కార్తెలు ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. దీని వెనుక ఆరోగ్య రహస్యం దాగివుంది, రోళ్లు పగిలే ఎండలను మోసుకొచ్చిన రోహిణికార్తె ముగిసి చల్లబరిచే మృగశిర మొదలవుతుంది. మృగశిర కార్తె అంటే అశ్విని మొదలుకుని రేవతి వరకూ మనకున్న 27 నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష్య సాంప్ర దాయం ప్రకారం. ఒక్కో కార్తెలో ఒక్కో విధంగాప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి. ఈక్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి నైరుతి రుతుపనాలు వస్తాయి, వాతావరణం ఒక్కసారి చల్లబడటం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకునే నేపథ్యంలో అనేక రకాల చెడు సూక్ష్మక్రిములు వంటివి పునురుత్పత్తి అవుతాయి. మానవునిలో రోగ నిరోధకశక్తి తగ్గి జ్వరం, దగ్గు, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి, మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చుని, ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బు లు, ఆస్తమా, మధుమేహ వ్యాధి ఉన్నవారు, గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజ నం ఉంటుంది. ఈ నేపథ్యంలో మనిషి శరీరంలో మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదముం ది. గుండె జబ్బులు, ఆస్తమా తదితర అనారోగ్యసమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే చేపలు తినాల్సిందే. పంచాగ ప్రకారం ఆరుద్ర నక్షత్రంలో సూర్యుడు ప్రవేశించే సమయం లోని తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు, శకునాలు తదితర అంశాల ఆధారంగా చేసుకుని ఆ సం వత్సరం వర్షాన్ని నిర్ణయించడం జరుగుతుంది. ఈ విధంగా వ్యవసాయదారులకు నిత్యజీవనోపయోగి గా, వ్యవసాయం పనులకు మార్గదర్శకంగా ఈ కార్తెలు ఉపయోగపడుతున్నాయి.

### పురాణగాధ ప్రకారం

మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేడిది. ఇతను చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండటంచేత ఇంద్రుడు సముద్ర హలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు. ప్రకృతి మార్పు ప్రభావం ఈ కథ ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్టాకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వలన తూర్పు ఆకాశంలో ఇంద్రనక్షత్రం ఉదయించగానే వృతాసురనక్షత్రం అస్తమిస్తుంటుంది. ఇక్కడ నురుగు అనేది ఋతు పవనాలకు, వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ట ఉదయించినపుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వలన మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు పడకుండా అడ్డుపడ్డ మృగాసురుని చంపిన ఇంద్రున్ని వర్షప్రదాతగా, వర్షదేవుడుగా పిలుస్తారు. దీన్ని పూర్వీకులు కథలుగా చెబుతుంటారు.

## లక్కవరం గడపలో ధర్మశ్రీ



చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం లక్కవరంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధు లుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.వి రమణ, మాజీ జెడ్పిటిసి బి. సూర్యనారాయణ తదితరులతో పాటు అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్న సీఎం జగన్

చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త



గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషిచేస్తున్నారని వైఎస్ఆర్సిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రోలుగుంట మండలం బుచ్చంపేట లో నూతనంగా నిర్మించిన సచివాలయం ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమా ణికాలుగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే పారదర్శకంగా సేవ లు అందిస్తోందన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు సంబంధిత అధికారులు సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం : ఆదివాసీ జెఏసి



గూడెంకొత్తవీధి, జూన్ 8, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, కార్యదర్శి సొనియా గంగారాజు, జిల్లా కన్వీనర్ రామరావుదొర తీవ్రంగా ఖండించారు. గాం గంటన్నదొర వర్ధంతి సభలో ఆదివాసీ పోరాట యోధులకు అల్లూరి సీతారామరాజు శిక్షణ ఇచ్చి పోరాటం చేయించారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అనడం తగదని, ఈ ప్రపంచానికి పోరాటం నేర్పింది ఆదివాసీలని, అడవిలో నిత్యం వేటాడుతూనే ఉండే ఆదివాసీకి ఎవరు శిక్షణ ఇవ్వవలసిన అవసరం లేదని, మన్యం పితూరికి ముందే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేఖంగా లాగరాయి పితూరు జరిగిందని, అంతకముందే బ్రిటీషర్ల మీద ఆదివాసీలు పోరాటాలు చేశారని, ఈ దేశ స్వాతంత్ర్య కోసం మొట్టమొదట ప్రాణలర్పించింది. ఆదివాసీ పోరాటయోధుడు బిర్సాముండా అని, ఆదివాసీల చరిత్ర సరిగ్గా లిఖించకపోవడంతో బయట ప్రపంచా నికి తెలియడం లేదని, ఆదివాసీ రాజ్యాలు ఉండేవని, ఈ దేశానికి మూలవాసులు ఆదివాసీల గురించి చరిత్ర తెలుసుకొని ఎమ్మెల్యే మాట్లాడాలని ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## దశాబ్దాలుగా రహదారి మోక్షానికి నోచుకోని దామనాపల్లి పంచాయితీలో పలు గ్రామాలు

### అత్యవసర సమయాలలో ప్రయాణాలకు తీవ్ర అంతరాయం -అధికార యంత్రాంగం స్పందించి రహదారి మంజూరు చేయండి: బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు


గూడెంకొత్తవీధి, జూన్ 8, ప్రభాతవార్త



మండలంలో దామనపల్లి పంచాయితీలో సుమా రు ఐదు గ్రామాల ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తున్న పిప్పలదొడ్డి, గొడుగుమామిడి గ్రామాల కు రహదారి కష్టాలు తీరడం లేదని దశాబ్దాలుగా రహదారి మోక్షానికి కార్యరూపం దాల్చలేదని బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి, పాడేరు అసెంబ్లీ కన్వీనర్, కూడా కృష్ణారావు అధికార ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారం లో వచ్చి 9సం.ల పూర్తయిన సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశంలో ఆయన పాల్గొని పలు గ్రామాలను సందర్శించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా జీకేవీధి మండలం దామనపల్లి పంచాయితీ పిప్పలదొడ్డి గొడుగుమామిడి ఐదు గ్రామాలకు అత్యవసరాల నిమిత్తం నిత్యం తిరిగే రహదారి ఈనాటికి కార్యరూపం దాల్చలేదని కనీస నిత్యవసరమైనటువంటి త్రాగునీరు కేంద్ర ప్రభుత్వం అప్పుడే పుట్టిన పిల్లలనుంచి ఐదో తరగతి వరకు అంగన్వాడి కేంద్రాల్లోని అందిస్తున్న పౌష్టిక ఆహారం ఇంకా ఈ గ్రామాల్లో కనుచూపుమేరలో కూడా కనిపించట్లేదని అంగన్వాడీ భవనం ఉన్నప్పటికీ టీచర్ నియమించడం మరిచారని ప్రజా ప్రతినిధులపై మండిపడ్డారు. రోడ్డు గ్రావిటీ వేసి తారురోడ్డు వేయడం మరిచారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం వైసిపి ప్రభుత్వం వాటి స్టిక్కర్లు మర్చి నిధు లను పక్కత్రోవ పట్టిస్తూ ప్రజలు అభివృద్ధి కాకుండా ఉత్తుత్తి వాగ్దానాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. దామనపల్లి పంచాయితీ పిప్పల దొడ్డి గొడుగుమామిడి గ్రామాలకు రహదారి మౌళిక వసతులను ఇప్పటికైనా చేయకుంటే గ్రామ ప్రజలతోని అధికారుల ఆఫీసులను ముట్టడిస్తామని ప్రజా ప్రతినిధులకు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల కోసం పనిచేసే కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి పార్టీకి అధికారం ఇవ్వాలని లేకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాదు మారుమూల పల్లెటూర్లు కూడా ఈ వైసీపీ ప్రభుత్వ అభివృద్ధి చేయలేదని ప్రజలకు విన్నవించారు. బిజెపి అరకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెర ప్రభాకరరావు జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ పుటుకూరు శ్రీను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గెమ్మెలి త్రినాథ్ బిజెపి మండల అధ్యక్షుడు వనపాల జోగురాజు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్ కిషన్ మోర్చా పంచాయితీ అధ్యక్షుడు చెర్రేకి. కేశవ సోషల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ ఈశ్వరరావు చింతపల్లి కోశాధికారి వసుపరి శ్రీను పాల్గొన్నారు.

## యలమంచిలి ఎంపీడీఓగా కే.అప్పలనాయుడు

యలమంచిలి, జూన్ 8, ప్రభాతవార్త



యలమంచిలి ఎంపీడీఓగా కే.అప్పలనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నుండి ప్రమోషన్‌తో యలమంచిలి ఎంపీడీవోగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమావేశం అయ్యారు.

# గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలపై డిఐఓ ఆరా



**పార్వతీపురం రూరల్, జూన్ 8 ప్రభాతవార్త :**
గ్రామీణ పరిధిలోనే గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం వల్ల పిఎమ్ఎస్ఎంఎ కార్యక్రమంలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందజేయ వచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అదికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈమేరకు ఆయన అడ్డూరివలస, ఎమ్ఆర్ నగరం, చినబొండపల్లి గ్రామాల్లో హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలను పర్యవేక్షణ చేశారు. రికార్డుల్లో నమోదు చేసిన పరీక్షల వివరాలు పరిశీలించి హైరిస్క్ గర్భిణీలకు ఏవిధమైన చికిత్స అందజేస్తున్నదీ వైద్య సిబ్బందిని ఆరా తీశారు. గర్భిణీలకు ఆరోగ్య తనిఖీలు, చికిత్స అందజేసే కొన్ని పరికరాలు, మందులు వెల్నెస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నా యని అవసరమైన సందర్భాల్లో వీటిని వినియోగించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై, అంగన్వాడీ కేంద్రాల నుంచి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతగా గుర్తించిన గర్భిణీలకు ఐరన్ మాత్రలు రెండు పూటలా వేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి నెలా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు పిఎమ్ఎస్ఎంఎ ప్రోగ్రాం ద్వారా ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారని అయితే ముందు రోజునే హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లోనే గర్భిణీలకు ప్రతి నెలా ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఆసుపత్రుల్లో గర్భిణీలకు చాలా వరకు వేచి ఉండే అవసరం ఉండదని, పూర్తి స్థాయిలో ఆరోగ్య తనిఖీల నిర్వహణ సాధ్యపడుతుందని అన్నారు. ఇందులో సూపర్ వైజర్స్ జయలక్ష్మి, జయగౌడ్, వైద్య సిబ్బంది ఊర్మిళ, నందిని, పద్మావతి, ఉష, పోలమ్మ, కమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువనేత గొంప నూతన గృహ ప్రవేశం



**శృంగవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త :**
ఎస్.కోట నియోజకవర్గం టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ నియోజకవర్గం మండల కేంద్రమైన ఎస్.కోటలో గురు వారం నూతన గృహప్రవేశం కార్యక్రమం చేపట్టారు. యువనేత గొంపక్రిష్ణ ఎస్.కోట నియోజకవర్గం టీడీపీపార్టీ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈమేరకు ఆయన నూతన గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామి మండలపార్టీ అధ్యక్షులు లగుడు రవికుమార్, వేపాడ మండలపార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, జామి మాజీ మండలపార్టీ అధ్యక్షులు రెడ్డి పైడిబాబు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, ఎస్.కోట మండలపార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, నాయకులు ఎం.మంగరాజు, ఎల్.ఎర్నినాయుడు, డి.ఎర్ని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉద్యోగులు



**కురుపాం, జూన్ 8 ప్రభాతవార్త :**
సీఎం జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో కురుపాం ప్రభుత్వ ఆస్పత్రిలో హెల్త్ అసిస్టెంట్లు, లాబ్ టెక్నీషియన్స్ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం గురువారం చేశారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో రావాడ రామభద్రపురం, రేగిడి గుమ్మలక్ష్మిపురం, కురుపాం, కోమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల్లో గల పిహెచ్సిలలో సుమారు 25మంది కాంట్రాక్టు వైద్య సిబ్బంది, అలాగే జూనియర్ కాలేజ్‌లలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేసిన వారు సుమారు25మంది అధ్యాపకులు ఉన్నారు. వీరందరికి.ఉద్యోగం క్రమబద్ధీకరణ చేయటంతో ఆనందన్ని వ్యక్తం చేస్తూ, సీఎం జగన్మోహన్ రెడ్డి తన ప్రచారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని సీఎం జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి వైద్య సిబ్బందికి పుష్పగుచ్ఛం అందజేసారు.

# ఎమ్మెల్యే శంబంగిని కలిసిన నూతన ఎంపీడీఓ



**బొబ్బిలి, జూన్ 8 ప్రభాతవార్త :**
బొబ్బిలి మండల నూతన ఎంపీ డీఓగా బాధ్యతలు చేపట్టిన పి.రవి కుమార్ గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.


# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

## – రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్ ఆర్‌టిఒ



**గరుగుబిల్లి, జూన్ 8 ప్రభాతవార్త :**
మండలంలోని ఉల్లిభద్ర రైతు భరోసా కేంద్రంలో నవధాన్యాల కిట్లను 50 మంది రైతులకు, తోటపల్లి రైతు భరోసా కేంద్రంలో 20 మంది రైతులకు నవధాన్యాల కిట్లను రీజనల్ టక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన అధిక లాభాలు చేకూరుతాయని భూమిని సారవంతం చేసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించుకోవడం జరుగుతుందని ప్రకృతికి, పర్యావరణానికి, జీవరాశులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని ప్రతి రైతు తప్పనిసరిగా తమకున్న విస్తీర్ణంలో తొలకరి వర్షాలకు ముందు ఒక ఎకరాకు 10 కేజీలు చొప్పున 20 నుంచి 30 వివిధ రకాల విత్తనాలను కలుపుకొని జల్లిన 45 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నడం వల్ల పంటలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పరిపూర్ణంగా లభ్యమవుతాయని, పశువుల దానాకు కూడా ఉపయోగపడుతుందని ఇలా చేయడం వల్ల ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెరిగేందుకు నవధాన్యాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, రైతు భరోసా కేంద్రాలను రైతులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని మారుతున్న శాస్త్ర సాంకేతిక పద్ధతులను పంటలకు జోడించి తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు వచ్చేటట్లు మార్కెట్లో గిరాకీ లేదా డిమాండ్ ఉన్న పంటలను వేసుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు, వరి విస్తీర్ణం తగ్గించి రాగులు, వాణిజ్య పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు పురుగులు, తెగుళ్లను, విపత్కర పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి దివ్య లక్ష్మి, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకలు పి.షణ్ముఖరాజు, జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు, ఎన్.ఎఫ్.ఎ జి.అన్నపూర్ణ, ఎస్.డి.ఎ అప్పలనాయుడు, మండల ఇంచార్జ్ వి.పోలినాయుడు రైతులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎల్.కోట మండల రెండో వైస్ ఎంపీపీగా శ్రీనురాజువర్మ ఎన్నిక



**లక్కవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జరిగిన రెండో వైస్ ఎంపీపీ పదవి ఎన్నికల్లో భీమాలి ఎంపీటీసీ ముదునూరి వెంకట శ్రీనువాసరాజు వర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నిర్వహణ అధికారిగా డ్వామా ఏపీడీ శారదాదేవి వ్యవహరించగా ఎంపీటీసీ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలుపొందిన శ్రీనురాజును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ రఘురాజులు అభినందించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పీసీ తూర్పాటి వరలక్ష్మి అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు, వైస్ ఎంపీపీ అవాల శ్యామల, వైసీపీ నాయకులు కూరాకుల సూర్యారావు, తూర్పాటి శివాజీ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జడ్పీచైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసరాజుకు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యడ్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు చివరి వరకు వైస్ ఎంపీపీ ఎడ్ల కిశోర్ అవుతారు అని అనుకున్న సీనియర్‌కి ఈ పదవి ఇచ్చి ఏ గొడవలు లేకుండా చేసారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**గరుగుబిల్లి, జూన్ 8 ప్రభాతవార్త :**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అదేవిధంగా రైతులకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకు గాను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజక వర్గ శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కుసంబంధించి రైతులకు రాయితీపై అందజేస్తున్న వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన వరి విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అలజంగి నిర్మలాజ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతి, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాయత్రి పాల్గొన్నారు.

# వైకెపి ఏరియా కోఆర్డినేటర్‌గా బంగారమ్మ



**గరివిడి, జూన్ 8 ప్రభాతవార్త :**
వైఎస్సార్ కాంతి పథం ప్రాంతీయ సమన్వయకర్త బైరెడ్డి బంగారమ్మ బాధ్యతలు గురువారం స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఆమె జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలో బ్యాంకు లింకేజి డిసిఎంగా పని చేస్తున్న బంగారమ్మ సాధారణ బదిలీల్లో భాగంగా గరివిడి ఏఇరాయా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం గరివిడి ఏరియా కోఆర్డినేటర్‌గా పని చేసిన సీతారామయ్య జిల్లా కేంద్రంకి బదిలీపై వెళ్లారు. బంగారమ్మ గతంలో గరివిడి మండలంలో సుదీర్ఘకాలం పని చేసిన అనుభవం ఉంది. ఈ ప్రాంతం, మండలంపై పూర్తి అవగా హన ఆమెకు ఉండడంతో వైఎస్ఆర్ కాంతిపథం పురోగమనానికి సంఘాల బలోపేతానికి మహిళలు స్వయం సంమృద్ధికి ఆమె కృషి చేస్తారని పేర్కొనవచ్చు. కాగా గరివిడి మండలం కాపుశంభాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయునిగా డి.రాము గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన యుటిఎఫ్ రాష్ట్ర నాయకునిగా వ్యవహరిస్తున్నారు. రాము హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టడం పట్ల యుటిఎఫ్, ఎపిటిఎఫ్ ప్రతినిధులు స్వాగతించి, హర్షం వ్యక్తం చేశారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో చిత్ర లేఖనం పోటీలు



**రామభద్రపురం, జూన్ 8 ప్రభాతవార్త :**
రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం శాఖా గ్రంధాలయంలో విద్యార్థులచే పుస్తక పఠనం చేయించిన తదుపరి లైబ్రేరి యన్ విద్యార్థులలో సృజనా త్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు చిత్ర లేఖనం, రంగులు అద్దటం పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం 35రోజులలో వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జూన్ 11వ తేదీన బహుమతి ప్రధానం జరుతుందని లైబ్రేరియన్ తెలియజేయటం జరిగింది. వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి పథకాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## – ప్రజారోగ్య సాంకేతికశాఖ ఈఎన్‌సీ ఆనందరావు



**విజయనగరం కార్పొరేషన్, జూన్8 (ప్రభాత వార్త) :**
విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలలో గల పురపాలక సంఘాలలో ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టమెంట్ బ్యాంక్ నిధులతో చేపడుతున్న సమగ్ర మంచినీటి సరఫరా పథకాల పనులను ప్రజారోగ్య సాంకేతిక శాఖ ప్రధాన ఇంజనీర్ పి.ఆనందరావు పరిశీలించారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో మంచినీటి సరఫరా నిమిత్తం నిర్మిస్తున్న ఊటబావులు, గ్యాలరీ పనులను సంబంధిత అధికారులతో పరిశీలించారు. అనంతరం విజయనగరంలో, విశాఖ పట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలలో గల ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ అధికారులతో త్రాగునీటి సరఫరా, అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న వివిధ అబివృద్ధి పనులు, టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తి చేయాలని సమీక్ష సమావేశంలో ఆదేశించారు. అలాగే మంచినీటి సరఫరా పథకాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నాలుగు జిల్లాల అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య సాంకేతిక శాఖ పర్యవేక్ష ఇంజనీర్ కె.రాజారావు విశాఖపట్నంతో పాటు నాలుగు జిల్లాల కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుకాదేవి కళశ యాత్ర



**కురుపాం, జూన్8 (ప్రభాత వార్త) :**
కురుపాంలో ఘనంగా శ్రీ రేణుక దేవి కళస యాత్ర నిర్వహించారు. గురువారం రేణుక దేవి కలశ యాత్ర సాయిబాబా గుడి నుండి కురుపాం పురవిధులలో అధిక సంఖ్యలో మహి ళలు నిర్వహించారు. కురుపాంలో సాయిబాబా గుడి ఆవరణలో గల రేణుకదేవి గుడిలో రేణుకదేవి విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నెల్లి శ్రీనివాస్ దంపతులు తెలిపారు. శ్రీ సాయి బాబా ఆలయ ధర్మకర్త కృష్ణమూర్తి కుమారులు మురళి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8 నుండి 10 వరకు జరుగు కార్యక్రమంనకు రేణుకా దేవి విగ్రహాన్ని కొత్తకోట రమేష్ దంపతులు, డాక్టర్ పప్పు సాయి గిరిధర్ దంపతులు, అలాగే పంచలోహ విగ్రహాన్ని కురుపాం వర్తక సంఘం అధ్యక్షులు కొత్తకోట రవీంద్ర కుమార్ దంపతులు అందజేస్తున్నారు. ముఖ తోరణం కొత్తకోట సూర్యారావు దంపతులు ఇవ్వడం జరిగింది. 10న విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత




**వీరఘట్టం, జూన్8 (ప్రభాత వార్త) :**
కరెంట్ షాక్ కారణంగా రెండు చేతులను పోగొట్టుకున్న వ్యక్తికి సీఎం సహాయ నిధి రూ.5 లక్షల చెక్‌ని బాధితునికి పాలకొండ శాసనసబ్యురాలు కళావతి అందజేశారు. వీరఘట్టం మండలం, వండువ గ్రామ పంచాయితీ, పాపంపేట గ్రామానికి చెందిన పొట్నూరు సత్యన్నారాయణ (తండ్రి త్రినాధ నాయుడు) హైదరాబాద్‌కు కులీ పనులకు వెళ్ళి, అక్కడ కరెంట్ షాక్ కారణంగా తన రెండు చేతులను పోగొట్టుకున్నారు. చిన్న పిల్లలు ఉన్న ఈ కుటుంబ ఆర్థిక పరిస్థితులను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న శాసనసబ్యురాలు కళావతి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సీఎం సహాయ నిధి నుండి వచ్చిన రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) చెక్‌ని భాధితునికి విశ్వాసరాయి కళావతి అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసబ్యురాలు కళావతితో పాటూ.. వీరఘట్టం మండల వైయస్ఆర్‌సీపీ నాయుకులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 09 జూన్ 2023

## డిప్యూటీ మేయర్–1గా

# ముచ్చు లయా యాదవ్ ఎన్నిక



**విజయనగరం కార్పొరేషన్, జూన్8 (ప్రభాత వార్త) :**
నగర డిప్యూటీ మేయర్–1గా ముచ్చు లయా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నిర్వహణలో ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్–1గా వ్యవహరించిన ఇసరపు రేవతిదేవి రాజీనామాతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో గురువారం నిర్వహించిన ఎన్నికలో 1వ డివిజన్ కార్పొరేటర్ ముచ్చు లయాయాదవ్ పేరును 13వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతిదేవి ప్రతిపాదించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి బలపరిచారు. సభ్యు లందరూ ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముచ్చు లయా యాదవ్ డిప్యూటీ మేయర్–1గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని అందించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ అనివార్యమైన డిప్యూటీ మేయర్–1 ఎన్నికకు సంబంధించి వైసీపీ నుండి ఒకే అభ్యర్థిని ప్రతిపాదించడం జరిగిందని, ఇతరులు ఎవరు పోటీలో లేకపోవడంతో ఆమె ఎన్నిక లాంఛనప్రాయం అయిందని ఆయన తెలిపారు. డిప్యూటీ మేయర్–1గా ఎన్నికైన ముచ్చు లయా యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆశీస్సులతో డిప్యూటీ మేయర్–1గా గెలుపొందానని, అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరితో సమాలోచనలు జరిపి నగర అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ ఎన్నికలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఆమెకు అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛాలిచ్చి శాలువులతో సత్కరించారు.


# నెల్లిమర్లలో ఘనంగా ముగిసిన ప్రతిష్టా మహోత్సవాలు

## వందలాది మంది భక్తులు హాజరు – భారీ స్థాయిలో అన్నసమారాధన



**నెల్లిమర్ల, జూన్ 8 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల నగరపంచాయితీలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మితమైన వెంకటేశ్వర ఆలయంలో గత మూడు రోజుల పాటు జరిగిన విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట, విమాన శిఖర ప్రతిష్టా మహోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. అర్చకులు, వేద పండితులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వందలాది మంది భక్తుల సాక్షిగా కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమయాల్లో భాగంగా విశ్వక్షేనారాదన, పుణ్యాహవచనం, అగ్ని ధ్యానములు, రత్నన్యాసం, పూర్ణాహుతి, ధాతున్యాసం, బీజా న్యాసం, యంత్రస్థాపన, విగ్రహ స్థాపన, కళావా హనం, ప్రధమ అర్చనం, గోదర్శనం, మహిదాశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వందలాది మంది భక్తులు హాజరయ్యారు గురువారం మద్యాహ్నం వేలాది మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు. వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజా కార్యక్రమాలకు హాజరైన వారిలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు వైసిపి నాయకులు చనమల్లు వెంకటరమణ, చిక్కాల సాంబశివరావు, కారుకొండ వెంకటకృష్ణారావు, సముద్రపు రామా రావు, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కందిచంద్రశేఖరరావు, పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), రెడ్డి వేణు, బయిరెడ్డి కళ్యాణ్, జనసేన నియోజక వర్గ నాయకులు లోకం ప్రసాద్, లోకం మాధవి తదితరులతో పాటు ఆలయ కమిటి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుతో కోళ్ల లలిత కుమారి భేటీ



**శృంగవరపుకోట, జూన్8 (ప్రభాత వార్త) :**
విజయవాడ టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని శృంగవరపుకోట నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గురువారం విజయవాడ ఉండవల్లిలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించిన కార్యక్ర మాలపైన చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారని అభినందించినట్లు తెలియజేశారు. ఇక నుండి పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ముమ్మరంగా చేయాలని సూచించారని లలిత కుమారి చరవాణి ద్వారా విలేకరులకు తెలిపారు.

# బొబ్బిలిలో ‘భవిష్యత్తుకు గ్యారంటీ’ కార్యక్రమం



**బొబ్బిలి, జూన్8 (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బేబినాయన అధ్యక్షతన “భవిష్యత్తుకు గ్యారంటీ” కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. బొబ్బిలి కోటలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బేబినాయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో “భవిష్యత్తుకు గ్యారంటీ” నినాదంతో పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ 4 మండలాలు, పట్టణ అధ్యక్షులు, ప్రస్తుత మాజీ కౌన్సిలర్లు, గ్రామ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, ప్రస్తుత , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు, అనుబంధ విభాగ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధం : ఎంఇఓ



**దత్తిరాజేరు, జూన్8 (ప్రభాత వార్త) :**
మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలు బూట్లు జగనన్న విద్యా కానుక కిట్లు సిద్ధంగా ఉన్నా యని రెండు రోజుల్లో ప్రతి పాఠశాలకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ వెంకటరావు అన్నారు. ఉపాధ్యాయులు ఎవరూ ఎంఈఓ ఆఫీస్‌కి రావలసిన అవసరం లేదని వాహనం ద్వారా స్కూల్‌కి పంపిస్తామన్నారు. స్కూల్ ప్రారంబించే ముందునాటికి అన్నీ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

## జూలై 15 నాటికి వైద్య కళాశాల భవనాలు పూర్తి కావాలి

### – పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, జూన్8 (ప్రభాత వార్త) :** జూలై 15వ తేదీ నాటికి వైద్య కళాశాల ప్రధాన భవనం, వసతి గృహాలను అందుబాటులోకి తీసుకు రావాలని, తరగతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం ఉదయం వైద్య కళాశాలను సందర్శించిన ఆమె పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటి వరకు అయిన పనులు, ఇంకా జరగాల్సిన పనుల గురించి ఆరా తీశారు. సకాలంలో పనులు పూర్తి కావడానికి ఎంత మంది కార్మికులు అవసరమవుతారో సంబంధిత అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తి కావాలంటే అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఆమె సంబంధిత స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను సోమవారం నాటికి తీసుకురావాలని గుత్తేదారుకి సూచించారు. మెయిన్ గేటు, ప్రహారీ, స్టేట్యూ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. జూలై నాటికి తరగతులు ప్రారంభమవుతాయని, అందువల్ల విద్యార్థుల రాకపోకలు సాగించేందుకు, ఇతర కార్యకలాపాల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాల సందర్శనలో భాగంగా ఆమె పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ అంకమ్మ చౌదరి వైద్య కళాశాల మ్యాప్‌ను చూపిస్తూ సంబంధిత పనుల పురోగతిని వివరించారు. పనులకు సంబంధించిన పురోగతి నివేదికలను, కార్మికుల తాజా సంఖ్యను తెలుపుతూ నివేదికలను ఏ రోజుకారోజు తప్పకుండా తనకు నివేదించాలని కలెక్టర్ నాగలక్ష్మి ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ అంకమ్మ చౌదరి, ఈఈ బి.ఎన్.ప్రసాద్, డీఈ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మలీల, ఇతర అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎంగా వెంకటరావు



**శృంగవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త :** మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా సబ్బవరపు వెంకటరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్రం మొత్తం మీద జరిగిన ప్రధానోపాధ్యాయుల బదిలీల కార్యక్రమంలో భాగంగా కల్లేపల్లిరేగ ఉన్నత పాఠశాల నుంచి వెంకటరావు ధర్మవరం హైస్కూల్‌కు బదిలీపై వచ్చారు. ఇంతవరకు ఇక్కడ హెచ్‌ఎంగా పనిచేసిన బి.లక్ష్మి విజయనగరం కొండకారకం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు బదిలీపై వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన హెచ్‌ఎం వెంకటరావుకు ఈసందర్భంగా హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, ధర్మవరం హైస్కూల్ ఉపాధ్యాయులు సీహెచ్. శ్రీనువాసరావు, పీడీ పి.శ్రీరాములు, ఎల్వీ. సత్యనారాయణ, వివి.హరి, హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ అధ్యాపకులు రహీం షేక్‌లాల్, ఎస్వీ మూర్తి తదితరులు స్వాగతం పలికారు.

## ఈపిఎఫ్ పెన్షన్ పెంచాలని పోస్టుకార్డు ఉద్యమం



**గరివిడి, జూన్ 8 ప్రభాతవార్త :** కనీస ఈపిఎఫ్ పెన్షన్ 9 వేలకు పెంచాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీకి ఈపిఎఫ్ పెన్షనర్లు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. మోడీకి పోస్టు కార్డులను పంపించడం ద్వారా తమ నిరసనను వెళ్లగక్కారు. దేవాడ గ్రామంలో ఊపిరి పోసుకున్న ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని ఈపిఎఫ్ గరివిడి మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షులు ఓ.ఎస్.ఎన్.మూర్తి షేక్ సలీం, సిటు డివిజన్ నాయకుడు ఎ.గౌరినాయుడు స్పష్టం చేశారు. దేవాడలో పోస్టుకార్డుల నిరశన కార్యక్రమంలో నేతలు కనీసం తొమ్మిది వేలు పింఛన్‌కి ఈపిఎఫ్ పెన్షన్ పెంచాలన్నారు. డిఎ ఇవ్వాలని, ఉచిత వైద్యం, రైల్వేప్రయాణంలో రాయితీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉత్తరాలు ద్వారా తెలిపే నిరశనకు మోడీ సర్కార్ దిగి రాక పోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రస్తుతం ఈపిఎఫ్ పెన్షనర్లు రెండు వేలు పింఛన్ పొందుతూ కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారని, రిటైర్డ్ శ్రామిక వర్గం బతుకు తీరు గమనించాలని వారు కోరారు.

## సీజ్ చేసిన మూడు వాహనాలు వేలం



**రామభద్రపురం, జూన్ 8 ప్రభాతవార్త :** మండలంలోని పోస్‌స్టేషన్ ఇంతకు ముందు నేరాలతో పట్టుబడ్డ మూడు వాహనాలను గురువారం ఎస్ఐ సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో వేలం వేశారు. ఇవి నియమ నిబంధనలకు అనుగుణంగా వేలం పాట జరిగిందన్నారు. మండల హెడ్‌క్వార్టర్‌లో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేసి మద్యం సేవించి వాహనాలను నడుపుట నేరమని వారికి శిక్ష, అపరాధరుసుం తప్పదని ఎస్ఐ సురేంద్రనాయుడు తెలిపారు.

### విశాఖ అరకు ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణకు

## భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల ధర్నా



**లక్కవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త :** విశాఖ -అరకు ఎన్ ఎచ్ రోడ్డు విస్తరణ ఎల్ కోట మండలం వేపాడ మండలంలోని కొంత భాగం గుండా వెళుతోంది. ఈ రోడ్డు విస్తరణ కోసం సేకరిస్తున్న భూముల్లో చాలా మంది రైతులు తమ భూమిని కోల్పో తుండడంతో వారు గురువారం ఎల్.కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఎల్.కోట గుండా ఈ రోడ్డు విస్తరణ చెయవద్దని తమ భూములు లాక్కోవద్దని ఎన్నోఏళ్లుగా ఈ భూమినే నమ్ముకుని జీవిస్తున్నామని తనకు న్యాయం చేయాలని రోడ్డు పనులు కోసం ప్రత్యామ్నాయం చూడాలి లేదా 2013 భూసేకరన చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టి రైతుల అభిప్రాయం తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డేగల అప్పలరాజు డిమాండ్ చేసారు. ఇప్పుడు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ భూముల మార్కెట్ విలువ మధ్య చాలా వ్యత్యాసం ఉందని ఆ వ్యత్యాసం సరి చేసి పరిహారం ఇవ్వాలని లేదంటే పేద రై తులుగా భూముల్ని కోల్పోయి తాము బతకడం కష్టమని రైతులు తమ గోడును తహశీల్దార్‌కి విన్నవించారు. ఈ విషయాలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ వి ఆదిబాబు రైతులకు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముకుందపురంలో ఉపాధి పనులపై తనిఖీ ఎంపిడిఒ



**సంతకవిటి, జూన్ 8 ప్రభాతవార్త :** మండలంలోని ముకుందపురం గ్రామంలో గురువారం ఎంపీడీవో రఘునాథచారి ఉపాధి కూలీలను, మాస్టారును వెరిఫికేషన్ చేయడం జరిగింది. గురువారం 120 మంది కూలీలు హాజరయ్యారని గుర్తించారు. ఎండ ఎక్కువగా ఉండటం కారణంగా టైం ప్రకారం వేగంగా వచ్చి ఇంటికి వెళ్లి పోవాలని చెప్పారు. ఒకరి పేరును ఒకరు పనికి రాకూడదని సూచించారు. పనికి తగ్గ వేతనం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కి చెప్పడం జరిగింది.

## చేయి చేయి కలుపుదాం కాంగ్రెసును బలపరుచుదాం

**గుమ్మలక్ష్మీపురం, జూన్8 (ప్రభాత వార్త) :**

గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు పంచాయతీ, దిరజమ్ము గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మక సింహాచలం హాత్ సే హాద్ జోడో అభియాన్ చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని బలపరుచుదాం అన్న నినాదాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం యొక్క వైఫల్యాలను తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రస్తుత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలనను అందిస్తామని గ్రామస్తులకు తెలియ జేయటం జరిగినది అలాగే కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టోని గ్రామస్థులకి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రంలో మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మక సింహాచలం, గ్రామ పంచాయతీ సర్పంచ్ న్రిమ్మక నీలావతి, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కద్రక క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**గుర్ల, జూన్8 (ప్రభాత వార్త) :** ఆనందపురం గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ ఎయిమ్ అధర్యంలో జరిగింది. ఈ కార్య క్రమం జిల్లా ఎయిమ్ అద్యక్షులు కెల్ల భీమారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్‌పి చక్రవర్తి వపాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయాలు దిశగా అంతా అడుగులు వేయాలని, చదువే యువతీ యువకులకు దిశా నిర్దేశాలను చూపిస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరం చేస్తుందని, బంగారు భవిష్యత్తును నిర్మిస్తుందని, అంబేద్కర్ ఆశయాలు నెరవేరుస్తుందన్నారు. ఆనందపురం గ్రామంలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఎయిమ్) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం ఎంతో మంది స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా ఎయిమ్ ఇన్‌ఛార్జి అడ్డూరి సీతాబాబు మాట్లాడుతూ వ్యసనాలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న ఈనాటి యువతీ, యువకు అంబేద్కర్ భావజాలలను అలవరుచుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కన్వీనర్ కెల్లా భీమారావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భీమారావు మాట్లాడుతూ ఆడవాళ్ళకి సమాన హక్కులు కేటాయించలేదని భావోద్వేగానికి గురైన బాబాసాహెబ్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అంతకముందు గ్రామ పురవీధుల్లో స్త్రీలతో కలిసి ర్యాలీ చేశారు. ఈ గ్రామం జిల్లాలోనే మొత్తం కులం, మతం, జాతి వివక్షత లేని గ్రామంగా అందరూ మానవత్వం కలిగిన మనుషులుగా మేమంతా ఒక్కటే.. మా దంతా ఒకటే మాట ఒకటే బాట అని గ్రామస్తులందరూ కలిసికట్టుగా విగ్రహావిష్కరణ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలతో ఎయిమ్ జోనల్ ఇంచార్జి ఎం.అప్పారావు. బి.వి.రమణ, ఎయిమ్ జిల్లా కోకన్వీనర్ లోపింటి లక్ష్మణరావు, ఎయిమ్ గుర్ల మండలం కన్వీనర్ తలే నారాయనప్పడు, ఏపీటీఎఫ్ గుర్ల మండల అధ్యక్షుడు మైలిపల్లి పైడిరాజు, విశిష్ట అతిథులుగా సర్పంచ్ మీసాలు సత్యవతి, ఎంపీటీసీ చందక రామలక్ష్మి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, వెలుగు ఏపీఎంలు డి.సూర్యనారాయణ, సత్యన్నారాయుడు, శంకాబత్తుల ఆదినారాయణ, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## 1వ తేదీన జీతాలు చెల్లించేలా చట్టం చేయాలి



**విజయనగరం కార్పొరేషన్, జూన్8 (ప్రభాత వార్త) :** ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛన్ దారులకు 1వ తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించేలా చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రామచంద్రరావు, కార్యదర్శి కంది వెంకటరమణ కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు గురువారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు. క్రమం తప్పకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించేందుకు చట్టాన్ని తీసుకురావాలని ఈమేరకు తమ వినతిపత్రాన్ని ప్రభుత్వానికి నివేదించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులను ఓపిఎస్‌గా పరిగణిస్తూ ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. అన్ని శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పొరుగు సేవల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియామకం పొందిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలన్నారు. పకాయిపడిన డిఎలకు సంబంధించిన సొమ్మును వెంటనే నగద రూపంలో సీపిఎస్ ఉద్యోగులకు, ఓపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అకౌంట్‌లో జమ చేయాలన్నారు. 11వ పిఆర్‌సిలో ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి వై.శంకరరావు, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు




**ఎల్.కోట, జూన్8 (ప్రభాత వార్త) :** మండలంలోని కొట్యాడ గ్రామంలో సర్వే నెంబర్ 218/1లో ప్రభుత్వ భూమి 20 సెంట్లు భవిష్యత్తు అవసరాల కోసం అధికారులు ఉంచారు. ఈ భూమిలో కొందరికి ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించగా, కొంత భూమి బల్క మిల్క్ కేంద్రం కోసం కేటాయించారు. ఈ బల్క మిల్క్ కేంద్రం కోసం కేటాయించిన భూమిలో గ్రామానికి చెందిన దళితులు అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గోతులు తవ్వగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అధికారులు పనులు నిలుపుదల చేసారు. దీనితో గ్రామంలో కొంత అలజడి మొదలైంది. ఈ తరుణంలో గ్రామ రెవిన్యూ అధికారి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గోవింద్, మహిళా పోలీస్ స్వాతి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విఆర్‌ఓ మాట్లాడుతూ ఈ స్థలం జగనన్న కాలనీని ఆనుకొని హెల్త్ సెంటర్ ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించడం జరిగిందని ఈ స్థలాన్ని ఎవరు ఆక్రమించిన శిక్షార్హులు అవుతారని హెచ్చరిక బోర్డు పెట్టినట్లు తెలిపారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**విజయనగరంటౌన్, జూన్8 (ప్రభాత వార్త) :**

జిల్లాలో ఖాళీగా ఉన్న 6 అంగన్‌వాడి కార్యకర్తలు, 8 హెల్పర్‌లు, 4 మినీ అంగన్‌వాడి కార్యకర్తలు పోస్టుల భర్తీ కోసం ఆసక్తి గల అర్హులైన ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీశిశు సంక్షేమ, మహిళ సాధికారిత అధికారి శాంతకుమారి తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఈ పోస్టుల భర్తీ వుంటుందని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు ఆ గ్రామ వివాహిత అయి ఉండాలనీ, 1 జూలై 2022 నాటికి 2135 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణలై వుండాలని స్పష్టం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సంబంధిత కేటగిరీకి చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వికలాంగులు దరఖాస్తు చేసుకున్నట్లయితే అతితక్కువ స్థాయి వైకల్యం కలిగి అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ అమలు జరపగలిగిన వారిని మాత్రమే పరిశీలించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తుతో పాటు వారి కులం, విద్యార్హత, వయస్సు, నివాస తదితర ధ్రువ పత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారిచే అటేస్టేషన్ చేయించి జతపరచాలన్నారు. పూర్తి వివరాలు సంబంధిత ఐసిడిఎస్ పిఓ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు జూన్ 22వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తమ దరఖాస్తులను సంబంధిత ఐసిడిఎస్ పిఓ కార్యాలయంలో నేరుగా లేదా పోస్టు ద్వారా అందజేయాలని కోరారు. గడువు తర్వాత అందిన దరఖాస్తులు తిరస్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడి కార్యకర్తల పోస్టులు పూసపాటిరేగ మండలం గొల్లపెట పెరాపురం, వంగర మండలం అరసాడ3, గుర్ల మండలం గొర్లేపేట, విజయనగరం రూరల్ మండలం మరిశర్ల2(సుంకరిపేట), నెల్లిమర్ల మండలం కొండవెలగాడ1, జామి మండలం చింతాడ2 లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఎస్.కోట మండలం కురిడి, డెంకాడ మండలం గురివిపేట, నెల్లిమర్ల మండలం వల్లాపురం, వంగర మండలం మడ్డువలసల్లో మినీ అంగన్‌వాడి పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం జగ్గరాజు పేట, కొండ వెలగాడ4, గరివిడి మండలం కుమరాం1, మెరకముడిదాం మండలం బొడందొరవలస, చీపురుపల్లి మండలం మోదుగులపేట, విజయనగరం మండలం గుంకలాం2, వి.టి.అగ్రహారం3, డెంకాడ మండలం ఓమ్మిదొడ్డి అంగాన్‌వాడిల్లో హెల్పర్ పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు.

## అదనపు పైపులైన్‌కు ఎంపీపీ శంకుస్థాపన



**వేపాడ, జూన్8 (ప్రభాతవార్త) :** వేపాడ మండలం నీలకంఠరాజ పురం గ్రామంలో అదనపు పైపులైన్‌కు సంబంధించి ఎంపీపీ దొగ్గ సత్య వంతుడు గురువారం శంకుస్థాపన జరిపారు. నీలకంఠరాజపురం గ్రామంలో దశాబ్దాల క్రితం నిర్మించిన మంచినీటి పథకం గ్రామస్తుల అవసరాలను తీర్చలేకపోతోంది. దీంతో మంచినీటి కోసం గ్రామస్తులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయ వ్యవస్థ రావడం పలుమార్లు గ్రామస్తులు ఫిర్యాదులు చేసినా మంచినీటి సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు పడుతున్న పాట్లు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో గ్రామస్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక సర్పంచ్ గొటివాడ దేవి మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎంపీపీకి విజ్ఞప్తి చేయడం ఆమేరకు ఆయన మండల పరిషత్తు నిధులు కేటాయించడం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు 1.80 లక్షల రూపాయలు అచనాలను తయారు చేయడం జరిగింది. గురువారం శంకుస్థాపన జరగడంతో గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు మంచినీటి సమస్య అతిత్వరలో తీరుతుందన్న ఆనందాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

### శ్రీగాయత్రి విద్యా సంస్థల

## అధినేత సెంచూరియన్ సందర్శన



**విజయనగరం, జూన్8 (ప్రభాత వార్త) :** శ్రీ గాయత్రి విద్యా సంస్థల అధినేత ఎన్.అప్పలనాయుడు గురువారం సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రయోగ శాలలు, సౌకర్యాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రయోగశాలలు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్త మవుతాయన్నారు. అనంతరం వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.ఎస్.వి.రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్ ప్రొఫెసర్ ఎం.లక్ష్మి నరసింహ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ పుష్పలత, ఇంచార్జి డీన్ డాక్టర్ సన్నీ డియోల్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రతీ ఇంట పండుగ వాతావరణం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, జూన్8 (ప్రభాత వార్త) :** పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల 13వ వార్డు సచివాలయం, 26వ వార్డు వేమకొటి వారి వీధి, కోమటి వీధులలో గురువారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 236వ రోజున 70వ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి మొదటి గడప నుంచి చివరి గడప వరకు ప్రతీ గడపనా ఆడపడుచులు ఎమ్మెల్యే జోగారావుకి పూల మాలలు వేసి, హారతులు పట్టి, విజయ కుంకుమ దిద్ది నిండు మనసుతో ఆశీర్వదించి ఆదరించారు. ఎమ్మెల్యే పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వేమకొటి వారి వీధి, కోమటి వీధులలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని ఆప్యాయంగా వారిని పలకరించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్ల పరిపాలనా కాలంలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని వారికి అర్హత కలిగి ఇంకా ఏమైనా పథకాలు అందకుంటే వాటిని సైతం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి వారి ముంగటనే అధికారులతో మాట్లాడి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వార్డులో గల ప్రజలు అంతా ఎంతో సంతోషంగా తమ అభిమాన ఎమ్మెల్యేతో గడప గడపనా మాట్లాడుతూ తామంతా కూడా చాలా సంతోషంగా ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా తమను ఆదరించి కన్న కొడుకులా, సొంత కుటుంబ సభ్యుడిలా చూసుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని వార్డు ప్రజలు బదులు తెలుపుతూ ఎమ్మెల్యే ద్వారా సీఎం వైయస్ జగన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిని, యిండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎక్స్ వైస్ చైర్మన్ బెలగాం జయబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ వి.శంకరరావు, కార్యకర్తలు, గృహ సారథులు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా యుగంధర్



**గుమ్మలక్ష్మీపురం, జూన్8 (ప్రభాత వార్త) :** భద్రగిరి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ముప్పాల యుగంధర్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో సీతంపేట మల్లీలో కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీగా విధులు నిర్వహించారు. గతంలో ఈయన గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి బాలికల రెసిడెన్షియల్ పి.టి.జి.పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. మరలా నేడు భద్రగిరి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చి నేడు జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజన విద్యార్థుల్లో ఎన్నో ప్రతిభాపాటవాలు ఉన్నాయని, గతంలో పనిచేసిన అనుభవం వలన విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి కళాశాలకు మంచి పేరు తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థుల్లో మంచి టాలెంట్ ఉన్నవారు ఉన్నారని, అటువంటి వారి విద్యాభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

### ఆరోగ్యకర సమాజానికి

## పర్యావరణ మార్పులు అవసరం



**పూసపాటిరేగ, జూన్8 (ప్రభాత వార్త) :** ఆరోగ్యకర సమాజానికి పర్యావరణ పరిరక్షణకు మానవ జీవన శైలిలో మార్పులు అవసరమని ఎంపీడీవో రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణం కొరకు మానవ జీవన శైలి అనే పోస్టర్ను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ ప్రబుత్వం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంతోపాటు చెత్త ద్వారా సంపద కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. అలాగే గ్రామాల్లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా వృక్ష సంపద తరిగిపోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వనరులను పరిరక్షించుకోవడమే కాకుండా, నీటిని పొదుపుగా వాడుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ పాటించినప్పుడే ఆరోగ్యకర సమాజాన్ని తయారు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది దశరథ, శేఖర్, ఉపాధి హామీ ఎపిఓ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడి ఆకస్మిక సందర్శనలో ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

**సీతానగరం, జూన్8 (ప్రభాత వార్త) :**

స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బంది పనితీరు సక్రమంగాలేదని ఉపాధి హామీ పథకం జిల్లా ప్రోజెక్టు డైరెక్టర్ కె.రామచంద్ర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన కార్యాలయం తెరిచే సమయానికి ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. సక్రమంగా విధులు నిర్వర్తించక పోవడంతోపాటు రికార్డుల నిర్వహణ లేకపోవడం, నిర్ణీత సమయంలో రాకపోవడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని కంప్యూటర్ ఆపరేటర్ బి.కవితను వీరఘట్టం మండం కార్యాలయానికి బదిలీచేస్తూ అక్కడికక్కడే ఉత్తర్వులు జారీచేశారు. ఇదే సమయంలో పెద్దగ్రామమైన చినబోగిలి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బొట్ట అప్పారావు వారం రోజులు నుండి పనులు పెట్టకపోవడం, కొత్త పనుల ప్రతిపాదనలు చేయకపోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తూ అక్కడికక్కడే ఉత్తర్వులు జారీ చేశారు. బూర్జగ్రామంలో కూడా పనులు సక్రమంగా చేయకపోవడంపై ఫీల్డ్ అసిస్టెంట్ ను పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది అందరూ పనితీరును మెరుగుపరుచుకోవాలని, లేదంటే వేటు తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లోని వేతనదారులనుండి డబ్బులు వసూళ్ళు గూర్చి ఆరా తీశారు. తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యాలయ పనితీరుపట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. సక్రమంగా విధులు నిర్వహించక పోవడంవల్ల వేతనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆయనవచ్చే సమయానికి ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమేరాగా, ఆయన వచ్చాక కొంతసమయం తరువాత సిబ్బంది రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగితే వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ భాను, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం



**-నగర మేయర్ గొలగాని**

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ స్థాయా సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం మందిరంలో నిర్వమించారు. స్థాయి సంఘం ఆజెండాలో 22 అంశాలు 2టేబుల్ అంశాలు పొందుపరిచారని అందు టేబుల్ అంశాలతో పాటు అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు. ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి జి-20 సదస్సు కు చందనోత్సవానికి అదనంగా తాత్కాలికంగా పారిశుధ్య పనులకు సిబ్బంది ఏర్పాటు 30రోజులలో డోర్ టు డోర్ చెత్త వాహనం ఏర్పాటు, పారిశుద్ధ్య కార్మికులను ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలకు ప్రీమియం చెల్లింపునకు వీలిన పంచాయితీలోని సిబ్బంది కొనసాగింపు 30రోజులకు తాత్కలికంగా పందుల నిర్మూలనకు కావలసిన సిబ్బంది, వాహనము ఏర్పాటుకు పొరుగు సేవలకు సేవా రుసుం చెల్లింపు సుమారు రూ. 114.50లక్షలు ఆమోదం తెలిపారని ఐ టి విభాగపు టెలీకాన్ఫరెన్స్ నిర్వహణకు రూ. 8లక్షలు ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి 17, 18, 19 అంశాలు షరతులతో కూడిన అనుమతులు మొదలైనవి ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందినీ లీజుల పొడిగింపు తో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈసమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, డిసి (రెవెన్యూ) పణిరాం, సీఎంఒహెచ్ డాక్టర్ నరేష్‌కుమార్, కార్యదర్శి నల్లనయ్య జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, కనక మహాలక్ష్మి, శివప్రసాద్ సింహాచలం ఆర్జీవీ కృష్ణ ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మిగణపతి స్వీట్స్ వేడివేడి నేతి బొబ్బట్లు షాపు ప్రారంభం

**-ముఖ్య అతిధిగా సీపీ త్రివిక్రమ్**



విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

శ్రీ లక్ష్మిగణపతి స్వీట్స్ వేడివేడి నేతి బొబ్బట్లు షాపు గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఎంవిపీ కాలనీ టీటీడీ కళ్యాణమండపం దగ్గర శ్రీ లక్షి ్మగణపతి స్వీట్స్ షాపుని నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ మందితో ప్రారంభించి ఇప్పుడు 120 మందితో దిన దినాభివృద్ధి చెందు తుందన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి పథంలో ప్రయణించాలని కోరారు. ఇక్కడ ప్రత్యేకంగా వేడివేడి నేతి బొబ్బట్లు మంచి ప్రాచుర్యాన్ని పొందిందన్నారు. శ్రీ లక్ష్మిగణపతి స్వీట్స్ వేడివేడి నేతి బొబ్బట్లు షాపులో పిండివంటలు స్పెషల్ అని, బెంగాళి స్వీట్స్, కాజుస్వీట్స్, సంప్రదాయపు వంటకాలు అరిసెలు, బురులు, పాకం గారెలు, చెక్రపొంగలి, చలివిడి, సారికావిడ లు మా ప్రత్యేకత అని తెలిపారు. సామాన్యులకు కూడా అందుబాటులో వుంటే ధరలు వున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఈస్ట షిర్డి సాయిబాబా దేవాలయం ట్రస్టీ అబ్బు కూడా పాల్గొన్నారు. షాపు సిబ్బంది, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# కాపీరైట్ చట్టంపై జాతీయ వెబినార్ నిర్వహణ

ఏయూ, జూన్ 8, ప్రభాతవార్త




ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా ఏఐ జనరేటెడ్ వర్క్స ఆథర్‌షిప్ అండ్ ఒనర్‌షిప్ అండర్ ద కాపీరైట్ ఏక్ట 1957 అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్‌ను నిర్వమించింది. డిపిఐఐటీ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ సదస్సు 18 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 862 మంది విద్యార్థులు అధ్యాపకులు న్యాయవాదులు ఐపి నిపుణులు సదస్సులో పాల్గొన్నారన్నారు. కాపీరైట్ చట్టం ఏఐ జనరేటెడ్ వర్స్ తదితర అంశాలు మానవ జీవితంపై ఎటువంటి ప్రభావానిన చూపుతాయి అనే అంశంపై ప్రసంగించారు. డా.బి ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి విజయలక్ష్మీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జ్ఞానాన్ని సృష్టించిన వారికి ఆవిష్కరించిన వారికి కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మేధో హక్కుల పరిరక్షణలో కాపీరైట్ చట్టం ఉపయోగాన్ని తెలియజేశారు. ముఖ్యఅతిధిగా ఏయూ రిజిస్ట్రార ఆచార్య వి కృష్ణమోహన్ మాట్లాడుతూ రచయితలు కళాకారులు డిజైనర్లు, కంపోజర్లు ఇతర సృజనాత్మక వ్యక్తుల కాలానిన మేధస్సును పరిరక్షించే దిశగా ప్రత్యేక హక్కులు అవసరాన్ని తెలియజేశారు. ఏఐ జిపిటి, చాట్ బోట్ వంటి నూతన సాంకేతికతలు ఆవిర్భావంతో ఎదురయ్యే కాపీరైట్ చట్టాల అవసరం నూతన సవాళ్లను వివరించారు. అనంతరం నిర్వహించిన సాంకేతిక ప్రసంగాలలో భారత ప్రభుత్వ రిజిస్ట్రార్స ఆఫ్ కాపీరైట్ పూర్వ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి ఆర్ రఘువేందర్ నూతనంగా ఏఐ సాంకేతిక ఆవిరా ్భవంతో ఎదురయ్యే సవాళ్లు చట్టపరమైన అంశాలు విపులీకరించారు.

# ఈదురుగాలుల వల్ల కారు చీకటైనా విద్యుత్తు పునరుద్ధరణ చేసిన ఆర్ఇసిఎస్ సిబ్బందికి అభినందనలు

**-అఖిలపక్ష నాయకులు**


అగనంపూడి , జూన్ 8, ప్రభాతవార్త



విద్యుత్ సమస్యపై అగనంపూడి ఆకలిపో నాయకులు సర్వే చేసి అనంతరం అగనంపూడి ఆర్ఈసీఎస్ సెక్షన్ కార్యాలయం వచ్చి యుద్ధ ప్రాదిక మీద చాలా వరకు పునర్ధణ చేయడం పట్ల ఆర్ఇసిఎస్ఏ ఈ జె లక్ష్మణరావు ని సిబ్బందిని అఖిలపో నాయకులు అభినందించడం జరిగింది. అనంతరం ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం కురిసిన విపరీతమైన వర్షానికి ఈదురు గాలులకు అగనంపూడి ప్రాంతంలో చాలా చెట్లు విరిగి అదేవిధంగా విద్యుత్ తీగల చాలా చోట్ల విద్యుత్తు పోలు నేలకు కూలి కారు చీకటైనది బుధవారం సంతలో వ్యాపారస్తులు సరుకులు పాడై సంతకు వెళ్లిన వినియోగదారులు మరియు పెళ్లిళ్ల జరుపుకునే వారు కూడా చాలా ఇబ్బందులు గురైనారు విద్యుత్ సంస్థ కూడా పాక్షికంగా నష్టానికి గురయ్యానది అపార్ట్మెంట్ ఉన్న ప్రాంతంలో కొత్త విద్యుత్తు వైర్లు వేసినప్పటికీ అగనంపూడి పునరావాస కాలనీలో మూడు దశాబ్దాల క్రితం విద్యుత్ తీగలు పోల్స్ వేయడం జరిగింది. కావున ఆర్ఇసి ఎస్ వారు తక్షణమే పాత పోల్స్‌ని తీగల ట్రాన్స్ఫర్స్ ని తక్షణమే మార్చాలని కోరుచున్నాము స్థానిక ప్రజలు కూడా విద్యుత్ తీగల కింద మొక్కలను నాటరాదని నాటిన తక్కువ ఎత్తు గల మొక్కల్ని వేసుకోవాలని కోరారు. ఈదురు గాలులు భారీ వర్షాలు వచ్చినప్పుడు వెంటనే స్థానిక సచివాలయ అడ్మిన్స్ కార్యదర్శులు తమ ప్రాంతాల్లో సర్వే చేసి ప్రజలు విద్యుత్తుకు మంచినీటికి ఇబ్బంది కలగకుండా చూసి సంబంధించిన అధికారులకు తెలియజేయాలని అన్నారు. వర్షం వల్ల రోడ్లు వీధులు చెత్త పేర్కు పోవడంతో జీవీఎంసీ పారిశుద్ధ్యం కార్మికులు యుద్ద ప్రాతిక మీద పరిశుభ్రం కార్మికులు యుద్ధ ప్రాతిక మీద పరిశుభ్రం చేసినందుకు కూడా వారికి కూడా అభినందనలు తెలియజేశారు.

# విజయవంతంగా కోస్టల్ క్లీన్ ఆఫ్ కార్యక్రమం

ఆరిలోవ, జూన్ 8, ప్రభాతవార్త



ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల ఆధ్వర్యంలో కోస్టల్ క్లీన్ - ఆఫ్ అనే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జూ బీచ్ రోడ్డు గేటు ఎదురుగా సాగర్‌నగర్ బీచ్ వద్ద ఉదయం నుంచి సముద్ర జీవులకు ముప్పు కలిగించే ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు మరియు ఇతర వ్యర్థ పదార్థాలతో సహా వివిధ రకాల చెత్తను సేకరించి బీచ్‌ను సుభ్రపరిచారు. ప్రభుత్వ విభాగాలు, ఎన్‌జీఓలు, ఇతర సంస్థలు, విద్యా సంస్థలతో పాటు విశాఖ పౌరులు ఎంతో మంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహా సముద్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్యలు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేసి పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంలో జంతు ప్రదర్శనశాలల యొక్క కీలక పాత్ర గురించి క్యూరేటర్ నందనీ సలారియా తెలిపారు.

# వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

**ప్రధాన కార్యాలయాల్లో 798 సభ్యుల జాబితా ప్రకటన...**

**8 నుంచి 15 వరకు సభ్యత్వ పరిశీలన -కొత్త సభ్యులకు అవకాశం**

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త




ప్రతిష్టాత్మకమైన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది ఫోరమ్ ఎన్నికలు నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ మల్లికార్జున నియమించిన ఫైవ్ మాన్ కమిటీ సమావేశం తాజాగా ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో తన కార్యా లయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఉన్నతాధికారులు అంతా కూడా సభ్యత నమోదు పరిశీలన ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రస్తుత కార్యవర్గ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్ట్ ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫోరమ్ బైలా ప్రకారం ప్రస్తుతం ఉన్న 798 సభ్యులతో పాటు నూతన సభ్యత్వాలు ఇచ్చే అంశాన్ని కూడా అధికారులు చర్చించారు. ఈనెల 8నుంచి 15 వరకు సభ్యత్వాల పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఆర్డిఓ స్పష్టం చేశారు. మూడు ప్రాంతాల్లో సభ్యులకు సంబంధించిన జాబితాలు ప్రకటించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యాలయం జిల్లా ఫోర సంబంధాల శాఖ కార్యాలయం ఆర్డివో కార్యాలయాలోయల సభ్యుతాలు ప్రకటించాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే లికితపూర్వకంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నూతన సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని వైజాగ్ జర్నలిస్టులు ఫోరమ్ కార్యవర్గం ను ఆదేశించారు. ఈ ప్రక్రియ ప్రస్తుత కార్యవర్గం చేపట్టాలన్నారు. ఓటర్ జాబితా సిద్దము కాగానే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆర్డివో స్పష్టం చేశారు. తాజా సమావేశంలో స్టాంప ్స అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐ జి బాల కృష్ణ, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ ఆర్ డి డి మనిరామ్ తోపాటు వైజాగ్ జర్నలిస్టులు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు పట్నాయక్, కోశాధికారి పి ఎన్ మూర్తి పలువురు జర్నలిస్టు లు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు. విజేఎఫ్ ఆర్డిఓ ఐ అండ్ పి ఆర్ కార్యాలయంలో 798సభ్యులు జాబితా ప్రకటన గురువారం వైజాగ్ జర్నలిస్ట లు ఫోరమ్ ప్రధాన కార్యాలయం నోటిస్ బోర్డు లో 789సభ్యుల జాబితా ను అధికారులు కమిటీ సమక్షము లో ప్రకటించారు అలాగే ఆర్డిఓ కార్యాలయం ఐ అండ్ పి ఆర్ కారా ్యలయంలో ఇదే జాబితాను సభ్యులకు అందుబాటులో ఉంచారు. ఈకార్యక్రమంలో డీడీ మనిరామ్ డి ఆర్ కార్యాలయం అధికారి గోపినాథ్ పలువురు జర్నలిస్ట లు పాల్గొన్నారు.

**సభ్యులకు మెరుగైన సేవలు అందించాం-ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు**

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యులందరికీ తమ కార్యవర్గం హయాంలో పారదర్శకమైన సేవలు అందించామని ఫోరమ్ ప్రస్తుత అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. గురువారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఫోరం ఎన్నికల నిర్వహణ, సభ్యత్వ పరిశీలనతో పాటు పలు అంశాలను అధికారులకు తెలియజేసామన్నారు. వందల మంది సభ్యులు ఉండగా కేవలము ఐదుగురు మాత్రం అర్థము పర్థంలేని విమర్శలు ఫిర్యాదులు చేశారని అయితే వారికి ఇది అలవాటుగా మారిందని కొట్టిపారేశారు. ప్రతీ ఎన్నికలకు ముందు వారికి ఇదే పనిగా పెట్టు కుంటారన్నారు. ఆరోపణలు చేసే వారు తొలుత వారి సంఘాలు, వసూలు చేసిన మొత్తాలు వీజేఎఫ్ సభ్యులకి చెప్పి విలీనం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాలు లో ఫోరమ్ కార్యదర్శి దాడి రవికుమార్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ నాగరాజ్ పట్నాయక్, కోశాధికారి పి ఎన్ మూర్తి కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, గిరిబాబు, డేవిడ్, సనపల మాధవరావు, శేఖరమంత్రి, గయాజ్, సీనియర్ పాత్రికేయులు హేమసుందర్, కిల్లి ప్రకాష్‌రావు, గంటా చంద్రశేఖర్‌తో పాటు భారీగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రైతాంగానికి వినియోగదారులకు కరెంటు షాక్ మీద షాక్

**టీడీపీ నాయకులు బుద్ద నాగ జగదీష్**



అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి నవరత్నాల కోసం ప్రజలు నెత్తిన తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు వివిధ పేర్లతో వేల కోట్లు రూపాయలు వసూలు చేస్తున్నారని నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో సా ్మర్ట మీటర్లు కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం 17వేల కోట్లు కుంభకోణానికి తెర లేపారని ఇతర రాష్ట్రాల్లో కంటే అత్యధికరేటుకు సా ్మర్ట మీటర్లు కొనగోలుకు టెండర్లు వేశారని రైతాంగానికి మరోసారి షాక్‌ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రతినెల కరెంటు బిల్లులో ఎనర్జీ చార్జీలు ఫిక్సడ్ చార్జీలు కస్టమర్ చార్జీలు ఎలక్ట్రికల్ డ్యూటీ , సర్ చార్జీ ట్రూ ఆఫ్ చార్జీ, ఎఫ్ పీ సీ ఏ చార్జీలు , ప్రతి కస్టమర్ బిల్లులో వేసి వనియోగదారులనున పీడించుకు తింటున్నారని విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలు మేరకే ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేస్తున్నామని వెల్లడిస్తున్నారని నాగజగదీష్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ఇంధన నియంత్ర మండళ్ల అనుసరిస్తున్న మార్గదర్శకాల మేరకే నెలవారి సర్జుబాటు ను వసూలు చేస్తున్నామని డిస్కంలు చెబుతున్నాయని ఇక స్మార్ట మీటర్లు కొనుగోలులో రాష్ట్ర ప్రభుత ం 17వేల కోట్ల కుంభకోనానికి తెర లేపారని ఇతర రాష్ట్రాల్లో కంటే అత్యధిక రేటుకు స్మార్ట మీటర్ల కొనుగోలుకు టెండర్లు వేసారని ఒక సా ్మర్ట మీటర్ రేటు 7వేలు రూపాయలు ఉంటే ఇక్కడ36వేల రూపాయలకు కొనుగోలు ఏస్తున్నారని, ఈ భారం కరెంట్ బిల్లులో వేసి వసూలు చేసుకోవడానికి సిద్ధపడుతున్నారని డబ్బు కట్టేది ప్రజలు మింగేది వైసీపీ నేతలని ఘాటుగా విమర్శించారు. పొలాల్లో వ్యవసాయ బావులకు వాడుతున్నారని మోటార్ల రేటు కన్నా మీటర్ ధర రెట్టింపు ఉందని అన్నారు. ఇళ్లకు స్మార్ట మీటర్ టెండర కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ షిరిడిసాయి ఎలక్ట్రికల్ కు ఇచ్చారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారానిన ఇంటి పన్నులు చెత్త పనులు, ప్రతినెల పన్నులు వేసి ప్రజలనడ్డి విరుస్తున్నారని ఇప్పటికే జలు సహనం కోల్పోయి ఉన్నారని, ఇక ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని వా ్యఖ్యానించారు. దాడి ముసలి నాయుడు రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్ల వరహా నర్సింగరావు, నరసింహారావు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సాలాపపు నాయుడు, కర్రి మలేశ్వరరావు, విల్లూరి రమణబాబు, బోడి వెంకట్రావు సత్యనారాయాణ ఎలమంచిలి బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

# 'భారతీయతలో అమృత కాలం' అంశంపై 10, 11 తేదీల్లో జాతీయ సదస్సు

జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త



'భారతీయతలో అమృతకాలం' అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సును స్థానిక శివానంద సుపథ ఫౌండేషన్ భీమిలిపట్నం వారి ఆధ్వర్యంలో సద్గురు శివానందమూర్తి దివ్య ఆశీస్సులతో ఈనెల 10,11 తేదీల్లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు కనీవినీ ఎరుగని రీతిలో సదస్సును నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ ఎన్.రాధాకుమారి తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు, ఆచార్యులుపాల్గొని జ్యోతిష్యం, ఆరాధ్య వ్యవస్థ, ఆలయ వ్యవస్థ, రక్షణ వ్యవస్థ, విక్షణ వ్యవస్థ,ఆధ్యాత్మికత, భారతీయత, ఆర్త వ్యవస్థ ఇలా అనేక రకాల అంశాలపై మేధావులుప్రసంగాలు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. విశాఖపట్నంలో తొలిసారిగా మానవాళి మనుగడకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వమిస్తున్న జాతీయస్థాయి సదస్సుకు విశాఖవాసులంతా విచ్చేసి జయప్రదం చేయాలని ప్రోగ్రాం కన్వీనర్ ఎన్.రాధాకుమారి విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి - ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

ఆరిలోవ, జూన్ 8, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు పరిధిలోగల విశాలాక్షి నగర్‌లో విశాలక్షి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుతో వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, నల్లా ఈశ్వరరావు, చిన్నారావుతో పాటు విశాలాక్షినగర్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ

**మొదటి విడత మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలి**



చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో వెలమవీధిలో వున్న శ్రీ సీతారామ కల్యాణ మండపంలో చోడవరం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు. మహాశక్తి పథకంలో మహిళల జీవితాలలో వెలుగు నింపుతామన్నారు. టీడీపీ మొదటి విడత మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజలంతా చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని గుర్తు చేశారు. త్వరలో చేపట్టబోయే భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ పరిశీలకు పట్టాభి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సాయినాథుని దర్శించుకున్న పల్లా శ్రీనివాస్

ఆరిలోవ, జూన్ 8, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు నంజయ్ ్గాంధీ కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొని సాయినాధుని దర్శించుకున్నారు. స్వామి వారికి పాలాభిషేకం, ఆలంకరణ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఎస్టీసెల్ ఏర్పాటు చేయాలి

**అల్లూరిసీతారామరాజు జిల్లాకలెక్టర్‌కు గిరిజనోద్యోగుల సంఘం వినతి**

కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త



ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఎస్టీసెల్ ఏర్పాటుచేయాలని అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు గిరినోద్యోగులసంఘంనేతలు వినతినందించారు. ఈమేరకు గురువారం సంఘనేతలు ప్రధానకార్యదర్శి ఎస్.ధర్మరాజు, జె.సింహాచలం, వైస్‌ప్రెసిడెంట్ ఎస్.శ్రావణ్‌కుమార్, జనరల్‌సెక్రటరీ పంతులుబాబు, యాళ్లసింహాచలం, లోచెలసింహాచలం తదితరులు అల్లూరిజిల్లా కలెక్టర్‌ను కలిసి అభ్యర్థించారు. చింతపల్లి, కొయ్యూరు, గూడెంకొత్తవీధి ఈ మూడుమండలాల నుండి సీరియస్ రోగులను నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి రిఫర్‌చేసినప్పటికీ ఆసుపత్రిలో సరైన గైడెన్స్ లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, కావున ఆసుపత్రిలో ఎస్టీసెల్ ఏర్పాటు అనివార్యమని, గతంలో ఆసుపత్రిలో సెల్ ఉండేదని గిరిజనోద్యోగుల సంఘనేతలు కలెక్టర్‌కు వివరించారు. అలాగే అంబులెన్సు సౌకర్యం కూడా కల్పించాలని కోరారు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.56/2023/జిఎ/యుఎల్‌సి/తేది.04.04.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ వత్సవాయి వెంకటపతిరాజు, తండ్రి: తిరుపతిరాజు (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 179 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.57/2023/జిఎ/యుఎల్‌సి/తేది.04.04.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ గండి భాస్కరరావు, తండ్రి: సూర్యనారాయణ (లేటు) & శ్రీ బత్తి శేషగిరిరావు, తండ్రి: గోవిందరావు, గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 180 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

FORM NO.14 [See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/385/2017 in OA 519 of 2013** **17-05-2023**

Bank of Baroda, Main Branch, Visakhapatnam District
Versus
Smt. Bandaru Aruna Kumari and another

To:
**(CD -1) Smt. Bandaru Aruna Kumari,** W/o. B. Narsimha Naidu, R/at Kinthada Gram Panchayat, Jognnapalem Village, K.Kotapadu Mandalam, Visakhapatnam District - 531034.
**(CD -2) Sri Bandaru Narsimha Naidu,** S/o. Late Pydithalli, R/at Kinthada Gram Panchayat, Jognnapalem Village, K.Kotapadu Mandalam, Visakhapatnam District - 531034.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/519/2013** an amount of **Rs.24,61,075/-** (Rupees Twenty Four Lakhs Sixty One Thousand Seventy Five Only) along with pendentellite and future interest **@12%** p.a. compounded with monthly rests from **20.12.2013** till realization/date of payment along with costs of **Rs.69,005/-** has become due against you (Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **05/07/2023 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, .......

**a)** Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;

**b)** All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this date : 17/05/2023)**

**(AVASARALA ANIL)**
**RECOVERY OFFICER**

## జూన్ 12 లోగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ చేసుకోవాలి



మాధవధార, జూన్ 8, ప్రభాతవార్త

జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నందున స్కూల్, కళాశాల యాజమాన్యాలకు తెలియజేయడమైనది. స్కూలు, కళాశాల బస్సులలో డ్రైర్లకు కనీసం 5సం.లు సంబంధిత కాలానికి అనుభవంతో పాటు 60సం.ల మించకుండా ఉండాలని డ్రైవర్లకు విధిగా కంటి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలియజేయడమైనది. అంతేకాకుండా మెమో నెంబర్ 10236/ఆర్నెం.2/2003, 3.09.2003లోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వాహనాలకు గడువులోగా ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. జిల్లాలో ఇప్పటి వరకు 915 స్కూలు బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడమైనదని తెలిపారు.

**జూన్ 12 నుండి ప్రత్యేక తనిఖీలు...**

స్కూలు, పాఠశాలలో బస్సులపై జూన్ 12 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ చేయని బస్సులను సీజ చేయడంతో పాటుగా పాఠశాల, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొనను బడునని తెలియజేయడమైనది. కాబట్టి యాజమాన్యాలు ఎట్టి పరిస్థితుల్లో వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే వాహనాన్ని నడపాలని తెలిపి ఉప రవాణా కమీషనర్ తెలిపారు.

## హెచ్ఎస్ఆర్పి నంబర్ ప్లేటు అమర్చకుండా డీలరు వాహన యజమానికి వాహనం డెలివరీ ఇవ్వరాదు

మాధవధార, జూన్ 8, ప్రభాతవార్త

రవాణా కమిషనర్ ఆంధ్రప్రదేశ్ సెక్షన్ 41 (6) మోటార్ వాహనాల చట్టం, 1988 ప్రకారం కొత్త వాహనాలు డెలివరీ సమయంలో హెచ్ఎస్ఆర్పి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను అమర్చిన తర్వాతే సదరు వాహన యజమానికి వాహనాన్ని డీలర్లు డెలివరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంఆర్టిహెచ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎస్ఓ 6052 (ఈ) తేదీ 06.12.2018, ఎస్.ఓ.1018(ఈ) తేదీ 25.02.2019 ఇచ్చిన విధి విధానం ప్రకారం 01.04.2019 అన్ని క్రొత్త వాహనాలకు హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేటు కలిగి ఉండాలని ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. ఇప్పుడు హెచ్ఎస్ఆర్పీ నెంబర్ ప్లేటు వాహన తయారీదారులు వారి డీలర్లకు ఈ కొత్త వాహనాలకు సంబంధించిన నంబర్ ప్లేట్లను పంపించాలి అలాగే వాటిని డీలర్లు అమర్చాలి వాటి ధరను ఆ అమర్చారానికి అయ్యే ఖర్చును వాహనం ధరలోనే దాన్ని కూడా కలిపి తీసుకోవాలి. ఇకపై ప్రతి వాహనం కూడా డీలర్ వాహన యజమానికి డెలివరీ ఇచ్చే సమయంలో హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్ని అమర్చిన తర్వాతనే వాహన యజమానికి వాహనం డెలివరీ ఇవ్వాలని తెలియజేస్తున్నాము. డీలర్లు అందరూ ఇది గమనించి ప్రతి వాహనాన్ని హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్ బిగించిన తర్వాతే వాహన యజమానికి వాహనాన్ని అప్పగించాలి. హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్ లేకుండా ఏ కొత్త వాహనమైన తిరుగుతున్నట్లు గమనించినట్లయితే వాటిపై కేసు నమోదు చేస్తామని అలాగే డీలర్పై కూడా కేసులో నమోదు చేస్తామని తెలియజేయడమైనదని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

## సీతంలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం




మాధవధార,జూన్ 8, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.సునయన నాయుడు, ఎం.త్రివేణి ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సీతం కళాశాల యాజమాన్యం వారి తల్లిదండ్రులను కళాశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిన జేఎన్టీయూ గురజాడ విజయనగరం ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటసుబ్బయ్య అనివార్య కారణం వలన హాజరు కాలేకపోయారు. ఆయన విజేతలకు, విద్యార్థులకు ఆడియో సందేశాన్ని పంపించారు. ఒక్కో విద్యార్థి ఒక్కో సబ్జెక్టులో నైపుణ్యంగా ఉంటారు. అందువల్ల విద్యార్థులు చదువుకునేటప్పుడు ఒకరితో ఒకరు వివిధ అంశాలను పంచుకోవాలని, దాని వలన విద్యార్థులందరూ రాణిస్తారని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జె.ఎన్.టి.యు.గురజాడ విజయనగరం రిజిస్ట్రార్ డా.జి.స్వామినాయుడు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ముందుగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మిగతా విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు లభిస్తాయని వాటిని అందుకునేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ భారతదేశంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని మన దేశం ప్రపంచానికి ఇంజనీర్సను అందిస్తుందని మీకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం పరుచుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను, ముఖ్య అతిథులను సీతం యాజమాన్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



హుకుంపేట, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని బాకురు బొడ్డ పంచాయితీ ఎర్రగుప్పు, దబ్బబంధ, ముల్యాయిపుట్టు, బొర్ర మామిడి గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రావెల్ రోడ్ నిర్మాణానికి రూ.15 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని జడ్పీటిసి సభ్యులు రేగం మత్స్యాలింగం తెలిపారు. గురువారం ఆయా పంచాయితీ గ్రామాలను సందర్శించిన ఆయన గ్రామస్తులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నవరత్నాల వంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల వారిని ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసి విద్యార్థులకు మంచి విద్యను అందించే ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అమ్మ ఒడి, విద్య దీవెన వంటి పథకాలతో విద్యార్థి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను పెంచుతున్నారు. మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు లేనిపోని నిందలు మోపుతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్న వైసిపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో మరల పట్టం కట్టి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం ఖాయమని తెలిపారు. మండలంలోని మౌళిక సదుపాయాలు లేని గ్రామాలను గుర్తించి మంచినీటి సౌకర్యం, మురుగునీటి కాలువలు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. గ్రామస్తులు దేవుడు, కొండిభ, మత్స్యారాజు, పొరాబోయిని దేవుళ్ళు, సోములు బెటెరి, లచ్చన్న, కుర్మన్న పాల్గొన్నారు.

## సమ్మర్ టోర్నమెంటు క్రికెట్ పోటీలు



హుకుంపేట, జూన్ 8, ప్రభాతవార్త

హుకుంపేట మండలం గూడ గ్రామంలో గ్రామ పెద్దలు, ఉద్యోగుల సహకారంతో నిర్వహించిన సమ్మర్ టోర్నమెంటు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని గూడ సర్పంచ్ సరోజిని తెలిపారు. అలాగే ఈ పోటీలలో మొత్తం 26 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి పది వేల రూపాయలు, రెండవ బహుమతి రూ.5వేలు అందించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి గూడా బి టీం అందుకోగా, రెండో బహుమతి హుకుంపేట టీం గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే బెస్ట్ టీంగా డి.చింతల వీధి జట్టుకుఇవ్వడం జరిగిందని తెలిపారు. గెలిచిన జట్లకు బహుమతులను గ్రామపెద్దలు, సోషల్ మీడియా కో కన్వీనర్ కోటి బాబు చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు.

## జనసేన పార్టీలో చేరిన యువత



భీమునిపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

తగరపువలస బాలాజీ నగర్, భీమిలి తోటవీధి ప్రాంతానికి చెందిన యువకులు భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ డా.సందీప్ పంచకర్ల సమక్షంలో నీలాపు శంకర్ రెడ్డి చొరవతో 100కి పైగా యువత డా.సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. సందీప్ యువతతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపుకు అందరూ కలసి కష్టపడి పని చేయాలని, జనసేన పార్టీ అధికారంలోకి రాబోతుంది అని అన్నారు. నిజాయితీగా కష్టపడి పని చేయడమే జనసేన పార్టీ ప్రధానమని ప్రజలందరూ తెలుసుకొని ఈ పార్టీని గెలిపించుకొనుటకు అందరికీ కృషి చేస్తున్నామని యువకులు అందరూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను బాబు, భువనేశ్వరి, నానాజీ, అనిల్, శివ, జనసైనికులు పాల్గొన్నారు.

## 17, 18న మెల్లకన్నులకు క్షేత్రస్థాయి పరీక్షలు



విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

ఈ నెల 17,18న మెల్ల కన్నులకు స్థానిక ఏరియా ఆసుపత్రిలో క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించబడునని దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ ఓప్తో మెట్రిస్ట్(కంటి వైద్యాధికారి) గాలి జగన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మెల్ల కన్నులున్నవారికి పరీక్షలనంతరం ఈ నెల 19న విశాఖపట్నంలోని దృష్టి ఐ కేర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ వారి సహకారంతో 20 ఏళ్లు పైబడిన వారికి మొట్ట మొదటి సారిగా మెల్ల కన్నులున్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. విజయవంతమైన 500 శస్త్ర చికిత్సల అనుభవంతో ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో అనుభవజ్ఞులైన వైద్యులచే శస్త్ర చికిత్సలు నిర్వహించబడతాయన్నారు. శస్త్ర చికిత్సలకు ఈహెచ్ఎస్, ఈఎస్ఐ, ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్ కార్డు ఉన్నవారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 7013407421 నెం.సంప్రదించాలని, ఫేస్ బుక్లోని ఏ దృష్టి ఐ కేర్లో సందర్శించాలని ఆయన తెలిపారు.

## దేవరాపల్లిలో గడప గడపకు కుళాయిలు ఏర్పాటు : డిప్యూటీ సీఎం బూడి



మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

రానున్న 25 ఏళ్ళకు సరిపడే విధంగా మండలంలో నీటి సరఫరా వ్యవస్థ ఉండాలని, భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి మూలములన నీటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని 27 గ్రామ పంచాయితీలు పరిధిలో ఉన్న 96 శివారు గ్రామాలకు 219 జలజీవన్ మిషన్ పనులను మూడు దఫాలుగా మంజూరు చేశామని తెలిపారు. గురువారం సాయంత్రం దేవరాపల్లిలోని రైవాడ అతిధి గృహంలో గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు దశలో దేవరాపల్లి మండలానికి రూ.51 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులతో 96 గ్రామాలకు గాను సరిపడా మంచినీటి ట్యాంకులు, పైపులైన్లు, బోరుబావులు ద్వారా ఇంటింటికి కుళాయి నిర్మాణం ద్వారా సుమారు 16,570 ఇళ్లకు గాను ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయిలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా దేవరాపల్లి గ్రామపంచాయితీ పరిధిలో దేవరాపల్లి గ్రామానికి గాను రూ.4.83 కోట్లు మంజూరు చేశామని, ఆవాస గ్రామాలైన అల్లిపురం, ముత్యాలమ్మపాలెం, బంగారమ్మ పాలెం గ్రామాలకు సుమారు రూ.75 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చేసిన పనుల త్వరితగతిని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందులో ఎటువంటి అలసత్వం లేకుండా ఉండడం కొరకు ప్రతి నెల మొదటి వారంలో సమీక్ష సమావేశం విధిగా నిర్వహించి పనుల పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు. గ్రామాల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైపు లైను నిర్మాణం ఏకధాటిన సాగాలని కాంట్రాక్టులు అలసత్వం వహిస్తే విధులను వేరొకరికి మళ్లిస్తామని తెలిపారు. వాటర్ ట్యాంకు నిర్మాణానికి స్థల సేకరణలు పూర్తి చేశామని మిగిలిన ప్రాంతాలలో సేకరణ చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కర రావు, డి.ఈ అల్లు సూర్యనారాయణ, ఏ.ఈ.చంద్రశేఖర్, ఎలక్ట్రికల్ ఏ.ఈ.శంకర రావు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల మోత మోగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగ దారులపై రకరకాల చార్జీలతో రాష్ట్ర ప్రభుత్వం మోత మోగిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు విమర్శించారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ వినియోగ దారులపై ఎన్నో రకాల బాదుడులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను బేంబేలెత్తిస్తుందని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన ప్రభుత్వం లేనిపోని బాదుడులతో కంటిమీద కునుకులేకుండా చేస్తుందని అన్నారు. డిమాండ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఈడీ చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలతో మోత పెట్టిస్తుందని అన్నారు. ఇది చాలదు అన్నట్లు కొత్తగా ఫ్యూయల్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్ మెంట్ చార్జీ అంటూ తెరమీదకు తెచ్చిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పడమంటే అర్ధం ఇదా అని అన్నారు. వేసవి కాలం కావడంతో వినియోగదారుల బలహీనతను గుర్తించిన జగన్ సర్కార్ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో గమనించాలని అన్నారు. రూ.1000 విద్యుత్ బిల్లు వస్తే అందులో రూ.200 రాష్ట్ర ప్రభుత్వం విధించిన వివిధ రకాల చార్జీలే ఉంటున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా చార్జీల మోతలు మోగించి, ప్రజల నడ్డి విరుస్తున్నా ముఖ్యమంత్రిలో చలనం లేదని అన్నారు. ఇదేనా ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని గంటా నూకరాజు విమర్శించారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే కార్యక్రమం



చింతపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

వచ్చే వర్షా కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతకమైన రోగాలు ప్రబలే అవకాశం అధికంగా అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ అన్నారు. గురువారం మండలంలోని లంబసింగి పంచాయితీ, నూతిబంధ గ్రామంలో అల్లూరి యువ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీళ్లు కలుషితమవుతాయన్నారు. కాచి వడబోసిన నీళ్లను మాత్రమే సేవించాలని ఆయన సూచించారు. పరిసరాలు అన్నీ కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పనస, మామిడి పండ్ల వ్యర్థాలు, ఇళ్ల మధ్య పశువులను ఉంచడం వలన అవి విసర్జించే మల, మూత్రాల మీద ఈగలు, దోమలు చేరి అవి మనం సేవించే ఆహార పదార్థాలపై వాలి అనేక రోగాలకు కారణమౌతాయని అటువంటి వ్యర్థాలను ఇండ్లకు దూరంగా పారేయాలన్నారు. పశువులను ఇండ్లకు దూరంగా ఉంచాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆయన తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానించారు. యువతకు క్రీడల్లో ప్రోత్సహించడం కోసం వాలీబాల్ కిట్ బహుకరించారు. ఉపాధ్యాయులు కోటి ఆధ్వర్యంలో ఆటల్లో మంచి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి పి.సన్యాసిరావు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కోటిబాబు, సేవా సంఘం ప్రతినిధులు బి.సింహాచలం, లోవరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెదేపా అరకు పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులుగా నాగభూషణం నియామకం



చింతపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో పని చేసే కార్యకర్తలకు సముచిత స్థానం దక్కుతుందని అందుకు నిదర్శనమే తనను అరుకు పార్లమెంటరీ బిసి సెల్ ఉపాధ్యక్షుడుగా నియమించడమని ఆయన అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెదేపా పాడేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అరుకు పార్లమెంటరీ నియోజకవర్గంలో రానున్న శాసనసభ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఈ పదవిలో నియమించిన మాజీ ఎమ్ఎల్ఏకు తెలుగు దేశము నాయకులు నారాయణరావు సోమేష్కు కృతజ్ఞతలు తెలిపారు. చింతపల్లి గ్రామానికి చెందిన లక్కోజు నాగభూషణంను అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించడం పాఠకులకు తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికలలో తెదేపా విజయానికి కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు వెళ్లి గ్రామాలలో తెదేపా బలోపేతానికి కృషిచేసి విజయానికి నాంది పలకాలన్నారు. పార్టీ కార్యకర్తలు ఆయన నియమించడం పట్ల ఆనందం వక్తం చేశారు.

## 9న నర్సీపట్నంలో మెగా జాబ్ మేళా



మాడుగుల, జూన్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 9న సుమారు మెగా జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు గురువారం ఇక్కడ తెలిపారు. ఈ జాబ్ మేళాకు 15 పెద్ద కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. పదవ తరగతి నుండి పి.జి వరకు చదువుకొని 18 నుండి 35సం.ల లోపు యువతీ, యువకులు ఈ జాబ్ మేళాకు తగినన్ని విద్యా అర్హతలు గల ధృవపత్రాలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7036363272 నంబర్ను సంప్రదించ వచ్చున్నారు.

## కొత్త తహశీల్దార్ని కల్సిన వైసీపీ నాయకులు



చోడవరం, జూన్ 8, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం నూతన తహశీల్దార్గా గురువారం బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర రావునీ వైసిపి సీనియర్ నాయకుడు, న్యాయవాది జీ.వర ప్రసాద్ మర్యాదపూర్వ కలుసుకుని శాలువతో సత్కరించారు. మండలంలో నెలకున్న సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే మండల సర్వేయార్ సింహాచలం విఆర్ఓ బాలాజీ తదితరులు కూడా తహశీల్దార్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈయన రోలుగుంట మండలం నుంచి బుచ్చయ్యపేటకు బదిలీపై వచ్చారు.

## మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమం



నర్సీపట్నం, జూన్8, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 9ఏళ్ల సేవా, సూపరిపాలన, పేదల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మహాజన సంపర్క అబియాన్ కార్యక్రమంను గురువారం నర్సీపట్నం మండలం దుగ్గాడ పంచాయితీలో నిర్వహించారు. గ్రామంలోని రామన్న చెరువు దగ్గర నర్సీపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బోలెం శివ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సమస్యలను ఫిర్యాదులను సేకరించి అధికారులు దృష్టికి తీసుకువెళతామన్నారు. అనంతరం వేములపూడి గ్రామంలో అంగన్వాడి స్కూల్ సందర్శించి అక్కడ కేంద్ర ప్రభుత్వం ద్వారా పోషక అభియాన్ ద్వారా బాల బాలికలకు బాలింతలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమం గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం సీనియర్ నాయకులు కాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ పేదలకు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్నవేనన్నారు. వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, నాయకులు కేంద్రం ఇస్తున్న పథకాలకు తన స్టిక్కర్ అంటించుకోవడం తప్ప ప్రజలకు తాను చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిందాడ నూకేశ్వరరావు, బిజెవైఎం రాష్ట్ర పథాధికారి అడిగర్ల సతీష్, నాతవరం మండలం బిజెపి అధ్యక్షులు లాలం వెంకట రమణరావు పాల్గొన్నారు.

## నేడు పద్మనాభం మండలంలోని వివిధ పంచాయితీలకు విద్యుత్ అంతరాయం

పద్మనాభం, జూన్ 8, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో నేడు వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, సూచనల మేరకు 9న 33/11కెవి బోని సబ్స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని ప్రతిపాదన చేయడం జరిగింది. ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు పాత కొవ్వాడ రౌతలపాలెం, గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించగలరని డి.జె.రమేష్ కుమార్ తెలిపారు.

## గ్రామంలో మొక్కలు నాటిన సర్పంచ్ సురేష్ వర్మ



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని నెల్లిపూడి సచివాలయం పరిధిలో అన్ని వీధిలోని మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద మంచి మొక్కలను నాటడం వల్ల ఇంటిలో అందరూ సంపూర్ణమైన ఆరోగ్యం పొందిన వాళ్ళు అవుతారని సూచించారు. పంచాయితీ కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి వసంతరావు తదితరులున్నారు.

## ముగిసిన జీసీఎం వాలీబాల్ పోటీలు...విజేత ఏటికొప్పాక



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని కొండవెనుకపాలెం గ్రామంలో జీసీఎం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు గుర నక్కపల్లి, వారం సాయంత్రంతో ముగిశాయి. యలమంచిలి, పాయకరావుపేట, విజయనగరం తదితర ప్రాంతాల నుంచి 22 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఆద్యంతం పోటీలు ఆకట్టుకున్నాయి. జీసీఎం అధినేత గెద్దాడ ప్రవీణ్ రత్నకుమార్, డైరెక్టర్లు ఇందిరా దేవి, యహిత ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆద్యంతం అలరించాయి. రెండు రోజుల పాటు సాగిన పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఫైనల్లో ఏటికొప్పాక, రేబాక జట్లు తలపడగా ఏటికొప్పాక జట్టు విన్నర్, రేబాక రన్నర్గా నిలిచాయి. ఆర్గనైజర్లు గొర్లరాజు, యోహాన్ పర్య వేక్షణలో ఈ పోటీలు జరిగాయి. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు జీసీఎం అధినేత ప్రవీణ్ రత్నకుమార్ బహుమ తులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోవున్న క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహించామని చెప్పారు. పోటీల్లో పాల్గొనడం వల్ల మెలకువలు తెలుస్తాయని, ఓటమి వచ్చినప్పుడు నిరుత్సాహ పడకూడదని చెప్పారు. విన్నర్సగా నిలిచిన ఏటికొప్పాక క్రీడాకారులు పి.జయవర్ధన్, పి.చిన్న, చిన్ను, ప్రసాద్, కెశివ, ప్రభాకర్, టీ.నాగేంద్ర, పి.ప్రతాప్లను అభినందించారు.

## గ్రామాల అభివృద్ధే జగనన్న ధ్యేయం...




ఎస్.రాయవరం, జూన్ 8, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని పాయకరావు పేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలతో ఆరోగ్య కేంద్రాలను, పాఠశాలలను నిర్మించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని, గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం అందేలా పాలన సాగిస్తున్నామని ఆయన అన్నారు. సర్వసిద్ధి ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని నాడు నేడు పథకంలో భాగంగా సుమారు నూట ఎనభై ఏడు లక్షల రూపాయల తో నిర్మించామని, అత్యాధునిక సదుపాయలతో చుట్టుపక్కల గ్రామ ప్రజ లకు వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్వసిద్ధి హాస్పిటల్ వైద్యులుగా పనిచేస్తున్న డా.ఎస్.ఎస్.వి.శక్తిప్రియ, డా.ఎన్. వాసంతిలు, ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నిత్యం ప్రజలకు అం దుబాటులో ఉంటూ మంచి సేవలు అందచేస్తున్నారని వారిని అభి నందించారు.



ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో మొక్కను నాటిన ఆయన ప్రతీ ఒక్కరు మొక్కలు పెంచడం వల్ల పర్యా వరణాన్ని కాపాడిన వారమౌతామని, ప్రకృతిని, పర్యావరణాన్ని ఒక బాధ్యతగా తీసుకుని ప్రతీఒక్కరు మెలగాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎన్.హెచ్.ఎం.లూసి కార్డిలియా, సర్వసిద్ధి మెడికల్ ఆఫీసర్లు డా.శక్తిప్రియ, డా.వాసంతి, డా.సుజాత (ఆయుష్ విభాగం), ఆరోగ్య విస్తరణాధికారులు నాగేశ్వర్రావు, సత్యన్నారాయణ, మలేరియా ఇన్చార్జ్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్, సర్పంచ్ గణేష్, జెడ్పిటిసి కాకర దేవి, ఎంపిపి కోన లోవలక్ష్మి, పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాస్, పోలిశెట్టి పెద ఈశ్వర్రావు, మాతా గురునాధరావు, శ్రీపతిరాజు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్గా సుబ్బలక్ష్మి, వైస్చైర్మన్గా రామకృష్ణ



నర్సీపట్నం, జూన్8, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నిక జరిగింది. నర్సీపట్నం ఆర్డీవో హెచ్.జయరాం రిటర్నింగ్ ఆఫీసర్గా, మున్సిపల్ కమిషనర్ కనకారావు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్గా, వ్యవహరించి వారి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. చైర్పర్మన్గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్గా 8వ వార్డు కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 మంది కౌన్సిలర్లతో పాటు, కౌన్సిల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ కూడా హాజరయ్యారు. ఈ ఎన్నికకు ఈయనకు టిడిపి కౌన్సిలర్లు 12 మంది, జనసేన కౌన్సిలర్ ఒకరు హాజరు కాలేదు. గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండేళ్ల కాలపరిమితికి మున్సిపల్ చైర్పర్శన్ ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్గా గొలుసు నరసింహమూర్తి ఇప్పటివరకు పని చేశారు. వీరిద్దరూ రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరిగింది. దీంతో 17 మంది కౌన్సిలర్లు చైర్ పర్శన్ గా బోడపాటి సుబ్బలక్ష్మిని, వైస్ చైర్మన్గా కోనేటి రామకృష్ణను చేతులెత్తి ఎన్నుకున్నారు. దీంతో ఆర్డీవో జయరాం వీరికి ఎన్నిక పత్రాలు అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు నింజాస్ అకాడమీ క్రీడాకారులు



నర్సీపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

విజయవాడ లీల కళాశాలలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే ఏపి బాక్సింగ్ అసోసియేషన్ వారు జూనియర్ బాలుర, బాలికల బాక్సింగ్ పోటీలకు నర్సీపట్నం నింజాస్ అకాడమీ నుంచి ఆరుగురు క్రీడాకారులు వెళ్లనున్నారు. వీరిలో ఆర్.లిఖిత(44-46 కేజీల విభాగం), కె.జాహ్నవి (52-54 కేజీల విభాగం), బి.రాజేశ్వరి (54-56 కేజీల విభాగం), కెబిఎం.తేజ (44-46 కేజీల విభాగం), ఎస్.జశ్వంతాఘవేంద్ర (46-48. కేజీల విభాగం), ఎస్.శశికుమార్ (54-57 కేజీల విభాగంలో వెళ్లనున్నారు. ఈ మేరకు నింజాస్ అకాడమీ డైరెక్టర్ పారుపల్లి శ్రీనివాస్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్, బాక్సింగ్ కోచ్లు సన్యాసిరావు (మాజీ ఆర్మీ కోచ్), ఎస్ఐఎస్ కోచ్ పాపాని మౌనిక, వుషు కోచ్ వి.ప్రియాంక క్రీడాకారులను అభినందించి మెడల్స్ తీసుకురావాలన్నారు. దీనిలో గోల్డ్ మెడల్ సాధించిన వారు 5వ జూనియర్ నేషనల్ అరుణాచలప్రదేశ్కు వెళ్లనున్నారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు.

## జిల్లాలో నాలుగు పసుపు కొనుగోలు కేంద్రాలు : మార్క్ఫెడ్ డిఎం రమేష్



పాడేరు, జూన్ 8,ప్రభాతవార్త

జిల్లాలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో పసుపు మద్దతు ధర క్వింటాలుకు రూ. 6850లకు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కె.రమేష్ స్పష్టం చేశారు. గురువారం చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో విఎలు, విహెచ్ఓలకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో డిఎం మాట్లాడుతూ జిల్లాలో చింతపల్లి, జికె వీధి, జి.మాడుగల మండలాలలో వెలుగు ద్వారా పసుపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలలో ఉన్న పసుపును మాత్రమే కేంద్రాలలో కొనుగోలు చేయబడతాయని రైతులు తప్పనిసరిగా తమ పంటను ఎటువంటి వ్యర్థపదార్థలు లేకుండా శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందవలసినదిగా కోరుతూ రైతులకు పసుపు నాణ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పసుపు అమ్మిన రైతులుకు నగదు వారి ఆధార్కు అనుసందానం అయిన బ్యాంక్ ఖాతాలకు పది రోజులలో జమ చేయబడతాయని ఆయన స్పష్టం చేశారు. రైతులు ముందుగా ఈ క్రాప్లో పసుపు పంట నమోదు చేసుకోవలసి ఉంటుందని, అదేవిధంగా తప్పనిసరిగా సంబధిత రైతుభరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ శిక్షణా శిబిరంలో మార్కెఫెడ్ స్పెషల్ ఆఫీసర్ ప్రొక్యూర్మెంట్ కె అరుణ, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు కర్ణ, శోభ, మదు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

09-06Pg5:Layout 1 6/9/23 12:17 AM Page 1



# మెర్సీ కిల్లింగ్‌కు అనుమతి కోరిన జ్ఞానవాపి పిటిషనర్



**లక్నో, జూన్8:** వారణాసి జ్ఞానవాపి మసీదు కేసుకు సంబంధించి పిటిషన్లు వేసిన అయిదుగురు బృందంలోని రాఖీసింగ్ అనే మహిళ తన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. తనకు అనాయాస మరణం ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆమెలేఖ రాయడం సంచలనంగా మారింది. జ్ఞానవాపిపై కేసు దాఖలు చేసిన అయిదుగురు మహిళల మధ్య విభేదాలు తలెత్తడం వల్లే రాఖీసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురవుతున్నానని, అందుకే మెర్సీ కిల్లింగ్‌కు అనుమతించాలని ఆమె కోరారు. అయితే ఈ విషయంలో రాష్ట్రపతి స్పందన కోసం వేచి చూస్తానని ఆ తర్వాతతాను ఓ నిర్ణయాన్ని తీసుకుంటారని ఆమె వెల్లడించారు. తోటి పిటిషనర్లు తనను వేధిస్తున్నట్లు రేఖాసింగ్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జ్ఞానవాపి మసీదు కేసులో హిందువుల తరఫున పిటిషన్ వేసిన విశ్వవేదిక్ సనాతన సంఘం అధ్యక్షుడు జితేంద్రసింగ్‌విసేన్‌కు రాఖీసింగ్ బంధువు. తమ కుటుంబం ఆకేసు నుంచి విత్‌డ్రా చేసుకుంటున్నట్లు జితేంద్ర విసేన్ గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన భార్య కిరణ్‌సింగ్, కోడలురాఖీసింగ్ కూడాజ్ఞానవాపి సంబంధితకేసుల ఉంచి విముక్తి కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జానవాపిపై కేసు వేయడం పెద్ద తప్పు అని, హిందూ పిటిషనర్లతో పాటు అనేక మంది నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆయన వాపోయారు. అటువంటి పరిస్థితిలో పరిమిత బలం, వనరులకారణంగా నేను ఇకపై ధర్మం కోసం ఈ యుద్ధం చేయను. అందుకే నేనుఈ కేసు నుంచి వైదొలగుతున్నాను. మతం పేరుతో జిమ్మిక్కులుచేసి తప్పుదోవ పట్టించే వారి చుట్టూ మాత్రమే ఈ సమాజం తిరుగుతోంది అని ఆరోపించారు.

# భారత సంతతినుద్దేశించి 23న అమెరికాలో మోడీ ప్రసంగం

**వాషింగ్టన్, జూన్ 8:** ప్రధాని మోడీ తన అమెరికా పర్యటనలో ఈనెల 23వ తేదీ ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అమెరికాలో ఈనెల 21నుంచి 24 వరకూ ప్రధాని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆహ్వానం మేరకు పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌లు మోడీ గౌరవార్థం శ్వేతసౌధంలో విందును కూడా ఇస్తున్నారు. అలాగే అదేరోజు ప్రధాని అమెరికా పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అదే క్రమంలో ఈనెల 23వ తేదీ భారతీయ అమెరికా సంతతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రవాస భారతీయప్రజల నాయకుడు డా.హరత్ బారాయి వెల్లడించారు. అమెరికా మాజీ అద్యక్షుడు రొనాల్డ్ రీగన్ పేరిట ఈ వేదికను ఏర్పాటుచేసారు. 23వ తేదీ సాయంత్రం ప్రధానిమోడీ ఈ వేదికపై ప్రవాసభారతీయులతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. ఇదిలా ఉంటే ప్రధాని మోడీ రాకను అటు



రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లుకూడా స్వాగతిస్తున్నారు. అమెరికా ప్రతినిధులసభ సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యతను హైలేట్‌చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపి జో విల్సన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అమెరికాపర్యటనకు రావడం సంతోషకరమని, రెండుదేశాలమధ్య ఉన్న ఉన్నతస్థాయి సంబంధాలకు ఇదొక నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను రెండుదేశాలు ఎంతో గౌరవించుకుంటాయని, చట్టాలను గౌరవించే సాంప్రదాయం ఉన్న రెండుదేశాలమధ్య మరింత సంబంధాలు పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో హూస్టన్‌లో జరిగిన హౌడీమోడీ ఈవెంట్, గార్డెన్స్ హౌస్ ఛాంబర్ కార్యక్రమంలో మోడీకి లభించిన ఆదరణలే ఇందుకు నిదర్శనమని ఈసందర్భంగా పార్లమెంటు ప్రతినిధులు వెల్లడించారు. అమెరికాలో అత్యంత బిజీ షెడ్యూలులో పర్యటిస్తున్న ప్రధానిమోడీ భారతీయ పారిశ్రామిక వేత్తలనుద్దేశించి ప్రసంగించడంతోపాటు పారిశ్రామిక సిఇఒలతో భేటీ అవుతారు. అనంతరం భారతీయ సంతతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రసంగించనున్నారు.



## కెనడాలో ఇందిర హత్యను వేడుక చేసుకున్న ఖలిస్థానీలు

**న్యూఢిల్లీ,జూన్ 8:** దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యను కెనడాలో ఖలిస్థాన్ మద్దతుదారులు వేడుకలు చేసుకున్నారన్న వార్తలపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఆగ్రహం వ్యక్తంచేసారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత్‌తో మంచి సంబందాలు కోరుకునే కెనడాకు ఇది సరికాదని స్పష్టంచేసారు. కెనడాలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు హింసను సమర్థించే వ్యక్తులకు అవకాశం ఇవ్వడం సరికాదని, ఇది భారత్‌తోను సత్సంబంధాలకు మంచిది కాదన్నారు. ఇందిర హత్యను కెనడాలో వేడుకచేసుకున్నవారిపై స్పందిస్తూ ఇందులో పెద్ద సమస్య ఉన్నట్లు తాను భావిస్తున్నానన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల అవసరాలు కాకుండా ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారో మనం అర్థంచేసు కోలేకపోతున్నామన్నారు. వేర్పాటువాదులకు, తీవ్రవాదులకు హింసను సమర్థించే వ్యక్తులకు చోటు కల్పించడం సమంజసం కాదని, ఇది కెనడాకు మంచి సాంప్రదాయం కాదని అన్నారు. కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో ఇందిరాగాంధీ హత్యను వేడుకగా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై కాంగ్రెస్‌పార్టీ స్పందించింది. ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి కెనడాతో మాట్లాడాలని కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. బ్రాంప్టన్ నగరంలో ఇందిర హత్యను వేడుకలుచేసుకున్న విడియోను కాంగ్రెస్‌నేత మిలింద్ డియోరా సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో ఈ వివాదం పతాకస్థాయికి చేరింది.



## ట్రంప్‌తో పోటీకి పెన్స్ సై!

**వాషింగ్టన్, జూన్ 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఊహించని వైపు నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరఫున రంగంలోకి దిగాలని భావిస్తున్న ట్రంప్‌ను ఆయన సన్నిహితుడు, మాజీ ఉపాధ్యక్షుడు పెన్స్ సవాలు చేస్తున్నారు. తాజాగా అధ్యక్ష ఎన్నికల కోసం పెన్స్ తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూనే ప్రచారాన్ని ప్రారంభించారు. 2021లో ట్రంప్ మద్దతుదారులు కేపిటల్ హిల్స్ భవనంపై చేసిన దాడిని తీవ్రంగా విమర్శించారు. ఐయోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్స్ మాట్లాడుతూ, ఎవరైనా రాజ్యాంగం కంటే తాము అధికులమని భావిస్తే వారు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవ్వకూడదు. అంతేకాకుండా తమను రాజ్యాంగం కన్నా అధికులుగా చూడాలని కోరిన వారిని కూడా మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకోకూడదు అని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వానికి దీంతో పోటీ మొదలైనట్లయింది. వాస్తవానికి పెన్స్ వాఖ్యలు ట్రంప్ ఏమాత్రం జీర్ణించుకోలేనివిగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ట్రంప్‌ను విమర్శించడానికి పెన్స్ దూరంగా ఉన్నారు. దీనికి తోడు చాలా మంది రిపబ్లికన్ ఆశావహులు కూడా జనవరి 6 నాటి ఘటనను ప్రస్తావించేందుకు వెనుకాడారు.

## కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ దాల్‌లేక్
## సాలీనా 70వేల టన్నుల వ్యర్థాల శుద్ధి

**శ్రీనగర్, జూన్ 8:** శ్రీనగర్‌లోని దాల్ సరస్సును కాలుష్యరహిత సరస్సుగా మార్చేందుకు కేంద్ర పాలితప్రాంతప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న కంపెనీ క్లీన్ ఎఫెన్‌టెక్ ఇంటర్నేషనల్ సంస్థ నాఫెడ్‌తో కలిసి వృథా నిర్వహణ కార్యాచరణను చేపట్టింది. సరస్సునుంచి వెలికి తీసిన వ్యర్థాలు లిల్లీలను సేంద్రియ ఎరువుగా మారుస్తోంది. ఈ వ్యర్థాలనుంచి తయారుచేసిన ఎరువులను రైతులకు కనీసధరలకే విక్రయించనున్నట్లు వెల్లడించింది.



సెఫ్‌గ్రూప్ సిఇఒ మనీందర్‌సింగ్ నయ్యర్ మాట్లాడుతూ కంపెనీ గుప్త్ గంగా ప్రాంతంలో ఒక వ్యర్థాల శుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేసిందని, దాల్ సరస్సులో ఘనవ్యర్థాలను శుద్ధిచేసేందుకు ఈ ప్లాంట్ పనిచేస్తోందన్నారు. దాల్ సరస్సునుంచి సాలీనా 70వేల టన్నుల వ్యర్థాలు బయటకు వస్తున్నట్లు సిఇఒ తెలిపారు. కాశ్మీర్ సరస్సు సంరక్షణ పర్యవేక్షణ అథారిటీ ఎల్సీఎంఎ వివరాలప్రకారం వ్యర్థాలను శుద్ధిచేసి ఎరువులుగా మారుస్తున్నట్లు తెలిపారు. సెఫ్‌గ్రూప్ అద్యయనంలో వ్యర్థాలు అత్యధికంగా రావడానికి కల అసలు కారణాలను అన్వేషించి పరిష్కారం కూడా గుర్తించింది. ఈ ఏడాది ఆగస్టునుంచే 70వేల టన్నులనుసైతం శుద్ధిచేస్తామని 24వేల టన్నుల సేంద్రీయ ఎరువును ఇతర ఉత్పత్తులను రూపొందించనున్నట్లు నయ్యర్ తెలిపారు. తాము ఏర్పాటుచేసిన యూనిట్‌లో రోజుకు 300 టన్నులు వేస్ట్‌ను శుద్ధిచేస్తామని, సాలీనా 90వేల టన్నుల వ్యర్థాలను శుద్ధిచేసే సామర్థ్యం ఉందని అన్నారు. నాఫెడ్ ఎంపికచేసిన ఆర్థిక, సాంకేతిక భాగస్వాములతో ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోందని, నాఫెడ్ ఇప్పటికే బయో ఎరువులను సొంతంగా తయారుచేస్తోందని, వాటి సొంత యూనిట్ ఇండోర్‌లో ఉందని తెలిపారు. తాము ఉత్పత్తిచేసే శుద్ధిచేసిన ఎరువులను రైతులు నామమాత్రపు ధరలకే కొనుగోలుచేసుకోవచ్చన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వానికి కూడా తక్కువ రేట్లకే అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుద్వారా శ్రీనగర్‌లోని దాల్‌సరస్సును పూర్తిగా పర్యావరణ హితంగా మార్చనున్నట్లు తెలిపారు.

## నాకూతురు మైనర్ కాదు
## రెజ్లర్ల ఆందోళనలో మరో బిగ్ ట్విస్ట్

**న్యూఢిల్లీ, జూన్8:** రాజదాని ఢిల్లీలో రెజ్లర్ల ఆందోళన రోజుకో మలుపు తిరుగుతోంది. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లలో ఒకరు మైనర్ ఉన్న విషయం తెలిసిందే. అయితే తనపై బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడే



సమయానికి తాను మైనర్‌ను కాదని తాజాగా కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించారు. ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆమె తండ్రి ఈ విషయాన్ని తెలిపారు. వయసుకు సంబంధించిన విషయం మాత్రమే మారిందని చెప్పారు. లైంగిక వేధింపుల ఫిర్యాదు అలాగే ఉందన్నారు. ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని మీడియాలో వస్తున్న కథాలను ఆయన ఖండించారు. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవని తేల్చి చెప్పారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తాను మైనర్ అని చెప్పడంతో పోస్కో చట్టం కింద కేసు నమోదుచేశారు. కోర్టుకు ఆమె తాను మైనర్‌ను కాదని చెప్పడంతో బ్రిజ్ భూషణ్‌పై ఉన్న కేసులో పోస్కో సెక్షన్‌ను తొలగించనున్నారు. ఒకవేళ నిందితుడిపై పోస్కో చట్టం కింద కేసు నమోదై దోషిగా నిర్ధారణ అయితే గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. మహిళలపై అత్యాచారం అయితే రెండేళ్ల శిక్ష ఉంటుంది. బ్రిజ్‌భూషన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ఏడుగురు రెజ్లర్లు ఏప్రిల్ 29 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆయనపై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాక పోవడంతో సుప్రీంకోర్టు స్పందించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో జూన్15లోగా చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌తో జరిగిన చర్చల్లో పాల్గొన్న రెజ్లర్ల డిమాండ్‌లో ఇదీ ఒకటి. తమకు మద్దతిచ్చే వ్యక్తులు, సంస్థల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత తమ స్పందనను తెలియచేస్తామని రెజ్లర్లు చెప్పారు. ఈ సందర్భంగా రెజ్లర్లు ప్రధానంగా 5 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయడంతో పాటు రెజ్లింగ్ సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలిని నియమించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.

## ప్రపంచదేశాల్లో 69.06 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు
## 68.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిద రకాల వేరియంట్లతోమానవాళిని సతమతంచేస్తున్న ఈవైరస్‌కు సర్వత్రా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 69.06కోట్లమందికికరోనాసోకి వారిలో 68.89 లక్షలమందిచనిపోయారు. మరో 37,656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాదితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6015 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.23 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు.15,229 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మృతుల్ని గుర్తించేందుకు కృత్రిమ మేధ



## 45 మంది విషయంలో కచ్చితమైన సమాచారం
## కీలకంగా 'సంచార్ సా' పోర్టల్ సేవలు
## సిమ్‌ల ద్వారా దొరికిన ఆచూకీ

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొట్టిన ప్రమాద ఘటనలో గుర్తింపునకు నోచుకోని మృతుల విషయంలో అధునాతన సాంకేతికతపై రైల్వేశాఖ ఆధారపడుతోంది. వేలిముద్రలు, సిమ్‌కార్డులు సహా సాంకేతికంగా ఏ చిన్న ఆధారం లభ్యమైనా మృతదేహాలను ఆయా కుటుంబాల వారికి అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది మృతుల్లో 83 మంది గుర్తింపు ఇంతవరకు పూర్తికాలేదు. మృతుల వేలిముద్రలు సేకరించి, వారి ఆధార్ వివరాల ద్వారా కుటుంబసభ్యుల గురించి తెలుసుకునేందుకు 'విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) బృందాన్ని బాలేశ్వర్‌కు పిలిపించాలని తొలుత భావించారు. చాలా మంది చేతుల వేళ్లు బాగా దెబ్బతినడంతో అది ఫలించలేదు. దీంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా పనిచేసే సంచార్ సాథీ పోర్టల్‌ను ఉపయోగిస్తునానరు. 64 మృతదేహాల విషయంలో ఈ పోర్టల్‌పై ఆధారపడగా 45 కేసుల్ని విజయ వంతంగా గుర్తించగలిగింది. వినియోగదారులు తమ పేరుపై ఎన్ని సిమ్ కార్డులు జారీ అయ్యాయో తెలుసుకునేందుకు, పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్లను బ్లాక్ చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను ఉద్దేశించిన విషయం విదితమే. ఐటి శాఖకూ మంత్రిగా ఉన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే దీనిని ఇటీవల ప్రారంభించారు. మృతుల ఫొటోల ఆధారంగా వారి ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలను ఈ పోర్టల్ సమకూర్చింది. వీటి ఆధారంగా కుటుంబసభ్యుల్ని సంప్రదించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి కొద్దిసేపటి ముందు అక్కడి సెల్‌ఫోన్ టవర్ల ద్వారా ఏయే కాల్స్ వెళ్లాయో తెలుసుకుని, ఆ తర్వాత ఆగిపోయిన ఫోన్లతో ఆ వివరాలను క్రోడీకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే కోరమండల్ దుర్ఘటన జరిగాక అక్కడ తీవ్రంగా దెబ్బతిన్న రైలు మార్గాన్ని 51 గంటల్లోనే పునరుద్ధరించిన విషయం విదితమే.

దీని కోసం మంత్రిత్వ శాఖ ఎనిమిది బృందాలను నియ మించింది. ఒక్కో దానిలో 70 మంది ఉన్నారు. నాలుగు బృందాలకు డిఆర్‌ఎంలు, మరో నాలుగు బృందాలకు జీఎంలు నేతృత్వం వహిం చారు.

ఐదు కెమెరాలు నిరంతరం ప్రత్యక్ష ప్రసా రాన్ని ఢిల్లీలోని రైల్‌భవన్‌కు అందించాయి. ఈ సమన్వయం వల్లనే రికార్డు సమయంలో రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించగలిగామని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో జర్మనీలోని హానోవెర్‌లో రెండు గూడ్స్ రైళ్లు ఢీకొంటే పునరుద్ధరణకు 24 రోజులు పట్టిందనీ, గ్రీస్‌లో ఒక ప్రయాణికుల రైలు, గూడ్స్ రైలు ఢీకొంటే ఐదు వారాల తర్వాతే అక్కడ మళ్లీ రైళ్లు నడిచాయనీ గుర్తుచేశాయి.

# ముక్కలుగా కోశాడు కుక్కర్‌లో ఉడికించాడు

## శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య
## ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని నిర్వాకం
## పక్కింటి వాళ్లకు అనుమానం రావడంతో వెలుగులోకి

**ముంబయి, జూన్8:** ముంబయిలో సహజీవన భాగస్వామిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలంగా మారింది. మహిళను కొట్టి చంపి చెట్లను నరికే యంత్రంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసిన నిందితుడు కొన్నింటిని కుక్కలకు ఆహారంగా వేశాడు. మరికొన్ని శరీరభాగాలను ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికించి ప్లాస్టిక్ కవర్లో వేసి పడేశాడు. నిందితుడు మనోజ్ సహనీను పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్లుగా హతురాలు సరస్వతి వైద్య సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిరీ రోడ్డులోని ఆకాశగంగ అపార్ట్‌మెంట్ ఏడో అంతస్తులోని ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు తెలిపారు. ఫ్లాట్ నుండి దుర్వాసన రావడంతో పోరుగువారు గమనించిన అధికారులకు సమాచారం అందించడంతో హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. దుర్వాసన రావడంతో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు కాలింగ్ బెల్‌కొట్టినా ఎవరూ తలుపు తీయలేదు. స్ప్రే శబ్దం వినిపించింది. మనోజ్‌సేన్ బయటకు వచ్చాడు. పనిమీద నేను బయటకు వెళుతున్నాను అని చెప్పాడు. అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ యాజమాన్యాన్ని అప్రమత్తం చేయగా పోలీసులకు సమాచారం ఇచ్చారు అని శ్రీవాస్తవ వెల్లడించారు. పోలీసులు ఫ్లాట్‌లోకి వెళ్లేసరికి రెండు కట్టర్లు ఉన్నాయని, అందులో ఒకటి ఎలక్ట్రిక్‌ది ఉందన్నారు. అలాగే మృతదేహాన్ని ముక్కలు చేసి వేసిన మూడు బకెట్లను కిచెన్‌లో గుర్తించారు. కొన్ని శరీరబాగాలు కనిపించకుండా పోయాయని, ఆ వ్యక్తి వాటిని క్రమంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో పడేసి ఉంటాడని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫ్లాట్‌లో దుర్వాసన రావడంతో పోలీసులు వెతకడం కష్టంగా ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. నేరం తనమీదకు రాకుండా నిందితుడు ఆధారాలను నాశనం చేసే ప్రయత్నం చేశాడన్నారు.

మనోజ్‌సహనీ, సరస్వతి వైద్య గత మూడేళ్లుగా అక్కడ ఉంటున్నా ఎప్పుడూ తమను కలిసేవారు కాదని శ్రీవాస్తవ, మరో పక్కింటి ఆయన చెప్పారు. గత ఏడాది మే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో శ్రద్ధావాకర్‌ను ఈ విధంగానే ఆమెప్రియుడు అఫ్తాబ్ పునావాలా దారుణంగా హత్యచేసి మృతదేహాన్ని ముక్కలు చేసి వేర్వేరు ప్రాంతాల్లో విసిరేసిన విషయం తెలిసిందే. హత్య జరిగిన ఆరు నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది. మే 18న శ్రద్ధా హత్యకు గురికాగా ఆమె తల్లిదండ్రులు అక్టోబరులో పోలీసులను ఆశ్రయించడంతో ఉదంతం బయటపడింది. దేశవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది. ప్రస్తుత కేసులో నిందితుడు తన పైశాచికత్వాన్ని బయటపెట్టాడు. ముక్కలు కోసి కొన్ని కుక్కలు ఇతర జంతువులకు ఆహారంగా వేయడంతోపాటు మరికొన్నింటిని కుక్కర్‌లో వేసి ఉడికించి ప్లాస్టిక్ బాగ్‌లలో కట్టి పడేసినట్లు తెలుస్తోంది. ఆతడి మానసిక ప్రవృత్తిని ఈచర్యలు స్పష్టంచేస్తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడికి 56 ఏళ్లుకాగా హతురాలికి 32 ఏళ్లుమాత్రమే. వీరిద్దరికి ఎలా పరిచయం అయిందో తెలియదని, గతమూడేళ్లుగా కలిసి జీవిస్తున్నట్లుపోలీసులకు తెలిపారు.



## తొలితరం న్యూస్‌ప్రెజంటర్ గీతాంజలి అయ్యర్ కన్నుమూత

**న్యూఢిల్లీ,జూన్ 8:** దూరదర్శన్‌లో ఆంగ్లవార్తల ప్రసారంలో కీలక యాంకర్‌గా పనిచేసిన గీతాంజలి అయ్యర్ కన్నుమూసారు. 71 ఏళ్ల అయ్యర్ గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వ రంగపరిధిలోని ప్రసార మాధ్యమం దూరదర్శన్‌లో ఇంగ్లీషు వార్తలు చదివే యాంకర్‌గా గీతాంజలి చిరపరిచితురాలు. న్యూస ప్రెజెంటర్‌గా ఆమె ధారాళంగా వార్తలు చదవడంలో ప్రసిద్ధి గాంచారు. అప్పట్లో దూరదర్శన్‌లో గీతాంజలితోపాటు నీతి రవీంద్రన్, రినిసైమన్‌లు బహుముఖ ప్రచారం పొందారు. వారి తరహాలోనే ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకోవాలని అప్పట్లో టీచర్లుసైతం విద్యార్థులకు బోధించేవారు. గీతాంజలి పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. బుధవారం మార్నింగ్ వాక్ అనంతరం ఆమె ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.



## గ్యాంగ్‌స్టర్ హత్యకు 20 లక్షల సుపారీ
### పోలీస్ విచారణలో హంతకుడు వెల్లడి

**లక్నో, జూన్ 8:** జిల్లాకోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ సంజీవ్‌జీవా హత్యపై పోలీసులు ప్రాథమిక నివేదికనుపూర్తిచేసారు. హంతకుడు విజయ్‌యాదవ్ అనే 24 ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. విచారణలో ఆతడు సంజీవ్‌ను హత్యచేసేందుకు 20 లక్షలరూపాయలు ఆఫర్ ఇచ్చారన్నాడు. ఏడునుంచి తొమ్మిదిరౌండ్ల బుల్లెట్లను కాల్చినట్లు తెలిపాడు. చెకోస్లేవేకియాలో తయారుచేసిన మాగ్నమ్ ఆల్ఫా రివాల్వర్‌ను వినియోగించాడు. ఆతడినుంచే పోలీసులు రివాల్వర్‌ను స్వాధీనంచేసుకున్నారు. పోస్టు మార్టం నివేదికప్రకారం సంజీవ్ శరీరంలో ఎనిమిది బుల్లెట్ గాయాలున్నట్లు తేలింది. మరో ఆరు బుల్లెట్లు శరీరంలోకి దూసుకువచ్చి మరోవైపునుంచి బయటకు వచ్చేసాయి. రెండు బుల్లెట్లు చెరొకచేతిలోను గాయాలుచేసాయి. అన్ని బుల్లెట్లు కూడా సంజీవ్ వెనుకవైపు ఎడమభాగంలోనే తగిలినట్లు వెల్లడించారు. జానుపూర్‌ప్రాంతంలోని కేరాకత్‌కు చెందిన విజయ్ ఉపాధికోసం అన్వేషిస్తుండగా సంజీవ్‌జీవాను హత్యచేసే ఆఫర్ వచ్చిందని చెప్పాడు. అయితే ఎవరు ఆఫర్ ఇచ్చిందీ మాత్రం చెప్పలేదు. ఆతడు తనకు గుర్తులేదని చెపుతున్నాడు. యాదవ్‌కు రెండు క్రిమినల్ కసులున్నాయి. పోక్సో చట్టం కింద ఆజామ్ఘర్‌లో 2016లో ఒక మైనర్‌పై అత్యాచారం చేసినందుకుగాను ఆరునెలలపాటు జైలులో గడిపాడు. కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను జాన్‌పూర్‌లో 2021లో మరోసారి ఆతనిపై కేసునమోదయింది. ఆతని తమ్ముడు సత్యం యాదవ్ 11వ తరగతి చదువుతున్నాడు. విజయ్ నిరంతరం విలాసంగా గడపాలన్న కాంక్షతో ఉండేవాడు. కొన్నిరోజులనుంచి ఆతని మొబైల్ స్విచాఫ్‌లో ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 199, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,293

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 199 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,293కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు కోలుకోగా 2687 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,886 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,428కి చేరగా,80,20,706మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,597కి చేరింది.అందులో 68,33,271మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,484కి చేరింది.అందులో 40,48,042మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,531కి చేరింది.అందులో 35,72,423మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

# పాక్ మాజీ ప్రధానిపై 'ఉగ్ర'చట్టం కింద కేసు

**కరాచి, జూన్ 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నో ఉగ్ర' కేసులు వెంటాడుతున్నాయి. ఇపుడాయన మెడకు సుప్రీంకోర్టు న్యాయవాది అబ్దుల్‌రజాక్ హత్యకేసు చుట్టుకుంది. పోలీసులు ఆయనపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసునమోదుచేసారు.



అబ్దుల్‌రజాక్ రెండురోజులక్రితం హైకోర్టుకువెళుతుండగా బెలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గుర్తుతెలియని దుండుగులు ఆయనపై కాల్పులుజరిపి హతమార్చారు. తన తండ్రి హత్యవెనక ఇమ్రాన్ హస్తం ఉందని ఆయన కుమారుడు సిరాజ్ అహ్మద్ ఆరోపిస్తూ కేసునమోదుచేసారు. ఇమ్రాన్‌పై కేసునమోదయిన విషయాన్ని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ధారించింది. 2022 ఏప్రిల్‌లో జాతీయ అసెంబ్లీని చట్టవిరుద్ధంగా రద్దుచేసారని ఆరోపిస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్, డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరికి వ్యతిరేకంగా న్యాయవాది అబ్దుల్ రజాక్ బెలూచిస్తాన్ హైకోర్టులో రాజ్యాంగపిటిషన్ దాఖలుచేసారు. ఈ ఘటన తర్వాత తన తండ్రిని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు ఆయనకుమారుడు సిరాజ్ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. కాగా ప్రభుత్వ బహుమతులను తక్కువ ధరలకు కొనుగోలుచేసి బహిరంగ మార్కెట్‌లో అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ ఇప్పటికే తోషాఖానా కేసు ఎదుర్కొంటున్నారు. అలాగే ఖదీర్‌ట్రస్టు భూముల కేటాయింపు వ్యవహారంలో భారీ అవినీతికి పాల్పడ్డారంటూ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో కూడా ఆయనపై కేసులునమోదుచేసింది. ఈకేసులో బెయిల్‌మంజూరయినప్పటికీ మరికొన్ని కేసులు ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. కాగా తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను ఈనెల 21వరకూ అరెస్టుచేయకుండా పాక్ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.

# 'భోళా శంకర్' సంగీత్ వేడుక

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈమూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో మెగాస్టార్‌కు జోడీగా తమన్నా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి చెల్లెలు పాత్రలో కన్పించనుంది.. కీర్తికి జోడీగా హీరో సుమంత్ కన్పించబోతున్నారు. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ అందుకున్న తర్వాత మెగాస్టార్ చేస్తున్న చిత్రమిది.. భారీ అంచనాలు ఈచిత్రంపై ఏర్పాడ్డాయి. గత నెలలో స్విడ్జర్లాండ్‌లో తమన్నా, చిరంజీవిపై డ్యూయెట్ సాంగ్ షూట్‌ను కంప్లీట్ చేశారు. ఈసందర భ్ంగా మెగాస్టార్



చిరంజీవి చిరు లీక్స్ పేరుతో అక్కడి ఫొటోలను పంచుకున్నారు.. ప్రస్తుతం కీర్తిసురేష్, సంగీత్ ఈవెంట్ సాంగ్‌ను షూట్ చేస్తున్నారు. సినిమాలో నటిస్తున్న నటీనటులందరూ కూడ ఈ సాంగ్‌లో కన్పించబోతున్నారు.. తాజాగా ఈసాంగ్‌ను లీక్ చేస్తున్నట్టు మెగాస్టార్ ట్విట్టర్‌లో ఒక ఆడియో రిలీజ్ చేశారు. చెప్పినట్టుగానే 5 గంటలకు ఇన్‌స్టాగ్రామ్‌లో సంగీత్ సాంగ్ షూట్‌కు సంబంధించిన దృశ్యాలు అన్ని కూడ వీడియో రూపంలో పంచుకున్నారు. షూటింగ్ సెట్‌లో మెగాస్టార్ చిరంజీవి అందరితో ఫుల్‌గా కలిసిపోయి కుర్రాడిలో మారిపోయి ఎంజాయ్‌చేస్తూ కన్పించారు. దర్శకుడు మెహర్ రమేష్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్‌తో కూడ చిరంజీవి మాట్లాడుతూ కన్పించారు. వీడియో ఫైనల్‌గా తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్‌తో కలిసి డ్యాన్స్ స్టెప్పులు వేసిఅలరించారు. ఈ వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది.

# బాలకృష్ణ మూవీకి 'భగవంత్ కేసరి' టైటిల్



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ బ్యానర్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది, డెడ్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం ఎన్‌బికె108కు 'భగవంత్ కేసరి' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఇది ఈచిత్రంలో బాలకృష్ణ పాత్ర పేరు.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది.. టైటిల్ లోగో భారతదేశ చిహ్నం (అశోక సింహ రాజధాని)తో అద్భుతంగా డిజైన్ చేశారు. బాలకృష్ణ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో డిఫరెంట్ డ్రెస్సింగ్ స్టైల్‌లో కన్పించారు. బ్రౌన్ కలర్ కుర్తా, ఫార్మల్ ప్యాంట్ ధరించారు. అయన చేతులకు ఒక బ్రాస్‌లెట్, ఒక వాచ్, మెడలో స్టోన్ కన్పించాయి.. మోకాళ్లపై కూర్చున్న బాలకృష్ణ ఆవేశంతో ఒక ఆయుధాన్ని నేలపై కొట్టారు.. బ్యాగ్రౌండ , బాలకృష్ణ ఎక్స్ ప్రెషన్స్ చూస్తే ఈ పిక్చర్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లోనిదని తెలుస్తోంది.. అనిల్ రావిపూడి ఈసిని మాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని గెటప్, క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు.. టైటిల్ లాగే పోస్టర్ కూడ మన దృష్టిని ఆకర్షిస్తోంది.. నిర్మాతలు దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.. టైటిల్ పోస్టర్‌ను ప్రత్యేక పద్ధతిలోలాంచ్ చేశారు.. టైటిల్ పోస్టర్ల 108 లొకేషన్లలో 108 హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. అంతే కాదు బాలకృష్ణ పుట్టినరోజు జూన్ 10 కోసం మరిన్ని సర్‌ప్రైజ్‌లు అందించబోతున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలకపాత్రలో కన్పిం చనుంది.. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌కు పరిచయం అవుతు న్నారు.థమన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. భగవంత్ కేసరి విజయదశమి (దసరా) కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఫ్యామిలీ అంతా కలిసిఎంజాయ్ చేసేలా 'అన్‌స్టాపబుల్'

హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్... బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న (శుక్రవారం) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈసందర్భంగా తాజాగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ నిర్మాత రజిత్‌రావుగారు సినిమా అంటే అంకిత భావం ఉన్న నిర్మాత అన్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ తప్పకుండా



ప్రముఖ సంస్థల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. భీమ్స్ మంచి సంగీతం అందించారని అన్నారు.. ఈచిత్రానికి పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.. పోస్టర్‌ను చూస్తుంటే ఈవివిగారి సినిమా లాంటి అనుభూతి కలుగుతుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. తొలి షో ఎక్కడ పడినా ఒక సీట్‌ను ఈవివిగారి కోసం ఉంచుతామని అన్నారు.. ఇది ఆయనకు మేము ఇచ్చే ఓ చిరుకానుక అన్నారు. నేను నవ్వించిన సినిమా విజయాన్ని సాధించిందని, ఈసినిమా కూడ తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని అన్నారు. నిర్మాత రజిత్‌రావు మాట్లాడుతూ, మా అబ్బాయి పేరుతో ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌ను స్థాపించటం జరిగిందన్నారు.
ఈసినిమాలో పనిచేసిన సన్నీ, సప్తగిరి, దర్శకుడు రత్నబాబుఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా ఫ్యామిలీ అంతా కలిసి చూసే క్లీన్ ఎంటర్‌టైనర్ అన్నారు. క్వాలిటీ కామెడీ ఉంటుం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, హీరోలు విజే సన్నీ, సప్తగిరి తదితరులు మాట్లాడారు.

# తెలంగాణ సిఎంకు శర్వానంద్ ఆహ్వానం



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఇటీవల రక్షితను వివాహం చేసుకున్నారు. జైపూర్‌లోని లీలా ప్యాలెస్ లోని విక్రమ్ ఆదిత య్ బాల్‌రూమ్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్‌చరణ్, సిద్ధార్థ్, ఆదితి రావు హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ , విక్రమ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కాగా ఈనెల 9 (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో సాయంత్రం 7.30 గంటలకు వివాహ రిసెప్షన్ జరగనుంది.. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కాగా ఈ రిసెప్షన్‌కు తెలంగాణ సిఎం కేసిఆర్‌ను శర్వానంద్ స్వయంగా ఆహ్వానించారు.. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతున్నాయి..

# 'కాలింగ్ సహస్త్ర'లో కొత్త సుధీర్‌ను చూస్తారు

యాక్టర్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'.. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహిస్తున్నారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సుధీర్ సరసన డాలిశ్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం నుంచి



తాజాగా కలయా నిజ మా.. అనే లిరికల్ సాంగ్‌ను మీడియా వారి చేతులమీదుగా విడుదల చేశారు.. అనంతరం సుడిగాలి సుధీర్ మాటా్లడారు. మీడియాఫ్యామిలీకి థాంక్స్ అన్నారు. మోహిత్, లక్ష్మీప్రియాంకగారికి ధన్యవాదాలుఅని తెలిపారు. చిత్రమ్మగారి ఆశీస్సులు మాకెపుడూ ఉంటాయ న్నారు.. సన్నీ బ్యూటిఫుల్ విజువల్స్ అందించారని అన్నారు.. మూడేళ్ల కష్టం ఈచిత్రమన్నారు.. చాలా స్ట్రగుల్స్ దాటి ఈ స్టేజ్‌కి చేరుకున్నామని తెలిపారు. దర్శకుడు కథ చెప్పే సమయలో బ్లూటూత్ స్పీకర్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ కథను చెబుతూ వచ్చారన్నారు. అంత రేంజ్‌లో మూడ్ క్రియేట్ చేసిన సినిమా అన్నారు. ఇప్పటి వరకు తానుచేసిన సినిమాలకు భిన్నంగా డిఫరెంట్ జానర్‌లో చేసిన సినిమా అన్నారు. అందరూ చాలా కష్టపడ్డార న్నారు..కార్యక్రమంలో కెవెస్ చిత్ర, లిరిసిస్ట్ లక్ష్మీ ప్రియాంక, సంగీత దర్శకుడు మోహిత్, సినిమాటోగ్రాఫర్ సన్నీ.డి, యూ ట్యూబర్ రవితేజ, నిర్మాత వెంకటేశ్వరులు, నటుడు శివబాలాజీ, చిత్ర దర్శకుడు అరుణ్ విక్కిరాలా, హీరోయిన్ డాలిశ్య తదితరులు మాట్లాడారు.




# నాగశౌర్య 'రంగబలి' టీజర్




యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య తాజా చిత్రం రంగబలి.. ఈచిత్రం ద్వారా పవన్ దాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఎస ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధ మవుతోంది.. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. తాజాగా మేకర్స్ అన్ని ప్రధాన పాత్రలు, బ్యాక్‌డ్రాప్‌ను పరిచయం చేస్తూ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.. దూకుడు స్వభావం, లోకల్ ఫీలింగ్స్ ఉన్న హీరో చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతూ ఉంటాడు.. తనని అందరూ విమర్శి స్తుంటే హీరోయిన్‌మాత్రం తను చాలా సాఫ్ట్ అని భావిస్తుంది.. హీరో తండ్రికి మెడికల్ షాప్ ఉంది.. కానీ హీరోకి మెడిసిన్‌కి సంబంధించిన బేసిక్స్ తెలియవు.. హీరోయిన్ వృత్తిరీత్యా డాక్టర్.. నాగశౌర్యఈ పాత్రను చాలా యీజ్‌తో డైనమిక్‌గా పోషించారు. గోదావరి యాసలో డైలాగులు చెప్పి అలరించారు.. యుక్తి తరేజా కూల్‌గా కన్పించింది. సత్య, సప్తగిరి, ఇతర హాస్య నటులు తగిన వినోదాన్ని పంచారు. వినోదం, రొమాన్స్‌తోపాటు యాక్షన్ కూడ ఉంటుంది. పవన్ భాసంశెట్టి అన్ని కమర్షియల్ హంగులతో కూడిన చిత్రంతో ముందుకు వచ్చారు. ఈచిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.. టీజర్ సినిమాపై మంచి అంచనాలను పెంచేసింది.

# 'నరసింహనాయుడు' రీరిలీజ్



నందమూరి బాలకృష్ణ హీరోగా బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం నరసింహనాయుడు మరో సారి ప్రేక్షకులను అలరించనుంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 10న 4కె వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ప్రసన్నకుమార్ మాట్లాడారు.. నరసింహనాయుడు హిస్టరీ సృష్టించిన చిత్రమన్నారు. ఇపుడీ చిత్రాన్ని డిజిటలైజ్ ఏసి ప్రపంచ వ్యాప్తంగా 750నుంచి 1000 థియేటర్లలో ఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. మేడికొండ మురళీకృష్ణ మాట్లాడుతూ, బాలకృష్ణ, బి.గోపాల్ ఎంత పెద్దహిట్ కాంబినేషనో అందరికీ తెలిసిందే అన్నారు.. ఆ రోజుల్లో ఎంత ఘన విజయం సాధించిందోవిదితమే అన్నారు. ఇపుడు రీరిలీజ్ చేస్తున్నామని మళ్లీ ఈచిత్రం ఓసెన్సే షన్ అవుతుందన్నారు.




# వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్ డేట్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఇపుడు పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కొన్నిరోజుల నుంచి వరుణ్ , తన కోస్టార్ హీరోయిన్ లావణ్య త్రిపాఠిలకు సంబంధించి కొన్ని రూమర్స్ విన్పిస్తూ వచ్చాయి.



త్వరలో వీరు పెళ్లిచేసుకోను న్నారని ప్రస్తుతానికి ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే టాక్ వచ్చింది.. అయితే ఇపుడు అఫీషియల్‌గా క్లారిటీ బయటకు వచ్చింది. ఈ ఇద్దరూ అతి త్వరలోనే వివాహ బంధంతో ఒకటి కానున్నారు. ఈనెల 9న వీరు పెద్దల సమక్షంలో ఎంగేజ్ మెంట్‌కు రెడీ అవుతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది. దీంతో ఈ శుభవార్త రాగానే ఫ్యాన్స్‌తోపాటు సినీవర్గాలకు ఈ యంగ్ జోడీకి ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు.



# స్వయంశక్తి సంఘాలు ప్రభుత్వపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఇచ్ఛాపురం, జూన్ 8 ప్రభాతవార్త

స్వయంశక్తి సంఘాల మహిళలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి అన్నారు. 5 సంఘాలతో సమావేశం నిర్వహించారు. సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసరా, సున్నావడ్డీ, రుణమాఫీ, చేయూత పథకాలు గురించి సమీక్షించి ఒక్కో కుటుంబానికి 3 నుంచి 4 పథకాలు అందుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌పిలు పాల్గొన్నారు.

# పాఠశాలలకు చేరుతున్న విద్యాకానుక కిట్లు

ఇచ్ఛాపురం, జూన్ 8 ప్రభాతవార్త



జగనన్న విద్యాకానుక 4వ విడత కిట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మండలస్టాక్ పాయింట్ నుంచి పాఠశాలలకు చేరుస్తున్నారు. ఎంఇఓ కె.అప్పారావు, ఎంఆర్‌సి సిబ్బంది, ఆర్‌పిలు, సిఆర్‌పిలతో రూట్‌ఆఫీసర్లుగా నియమించి 12వ తేదీలోగా పాఠశాలలు తెరిచే నాటికి కిట్లు అందజేయనున్నట్లు చెప్పారు. ఇటీవల వీటిని డిప్యూటీ ఇఓ పగడాలమ్మ పరిశీలించారు.

# 11న మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష

ఇచ్ఛాపురం, జూన్ 8 ప్రభాతవార్త

ఈ నెల 11న పురుషోత్తపురం ఏపీ మోడల్‌స్కూల్ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ చెప్పారు. 6వ తరగతి ప్రవేశానికి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌చేసుకుని పరీక్షకు హాజరుకావాలని చెప్పారు. ఈ నెల 9, 10తేదీల్లో ఉచిత శిక్షణ తరగతులు పరీక్షకు హాజరయ్యే విధానంపై శిక్షణ ఇస్తామని తెలిపారు.

# రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలిసిన వైఎస్సార్‌సిపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్

రణస్థలం, జూన్ 8 ప్రభాతవార్త



శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు మూడు జిల్లాల వైఎస్సార్‌సిపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డిని తాడేపల్లిలోని వైఎస్సార్‌సిపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ మూడు జిల్లాల్లోని విద్యార్థుల సమస్యలను విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వైఎస్సార్‌సిపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి 2024 ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌కి ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సూచించారు. శాసనమండలి సభ్యులు లీలాఅప్పిరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, పలువురు విద్యార్థి విభాగం నాయకులు విజయసాయిరెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# జిల్లా అగ్నిమాపక కార్యాలయానికి పిపిఈ పరికరాలను అందించిన అరబిందో ఫార్మా

రణస్థలం, జూన్ 8 ప్రభాతవార్త



జిల్లా విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక కార్యాలయానికి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిత్యానందరెడ్డి ఆధ్వర్యంలో రూ.5లక్షలు విలువ చేసే పర్సనల్ ప్రొటెక్టీవ్ ఎక్విప్మెంట్ (పిపిఈ) కిట్లును రీజనల్ ఫైర్ అధికారి నిరంజన్‌రెడ్డి చేతుల మీదగా డిఎఫ్ఓ జె మోహనరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మోహనరావు మాట్లాడుతూ అరబిందో ఫార్మా అందించిన సామాగ్రి విపత్తులు సంబవించే సమయాల్లో ఎంతో ఉపయోగ పడతాయని అలాగే కార్యాలయానికి అందించే కంప్యూటర్లు, ప్రింటర్లు కూడా కార్యాలయ పనులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయని అన్నారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ అరబిందో ఫార్మా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నిత్యానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు అగ్నిమాఫక అధికారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయుడు విగ్రహానికి భూమిపూజ



మందస, జూన్ 8 ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన అంబుగాం శివాలయం ఎదురుగా మృత్యుంజయుడు విగ్రహం నిర్మాణం కొరకు శివాలయం ప్రధాన అర్చకులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులతో పాటు అంబుగాం గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫైనాన్స్ మణి నూతన బ్రాంచ్ ప్రారంభం

హిరమండలం, జూన్ 8 ప్రభాతవార్త



ప్రముఖ బంగారు రుణ సంస్థ ముత్తూట్ ఫైనాన్స్ అనుబంధ సంస్థ ముత్తూట్ మణి 156వ శాఖను హిరమండలంలో గురువారం ప్రారంభించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని జిల్లా కళింగకోమటి సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు ప్రారంభించారు. అనంతరం రీజనల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ బ్రాంచ్‌లో బంగారు రుణాలతో పాటు వెహికల్ లోన్స్, మెడికల్ ఇన్సురెన్స్, గోల్డ్ కాయిన్స్, జీవిత బీమా, మెడికల్ ఇన్సురెన్స్ తదితర సర్వీసులుఅందిచనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వినోద్, పిఎసిఎస్ చైర్మన్ అందవరం వెంకట్ సురేష్, టీడీపీ మండలాధ్యక్షులు యాళ్ల నాగేశ్వరావు, హిరమండలం టీడీపీ అధ్యక్షులు లాడె శ్రీకృష్ణ, వ్యాపారవత్తే లాడె భాస్కరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో చదువే గొప్ప సంపద : ఎంఈఓ కె.రాంబాబు



హిరమండలం, జూన్ 8 ప్రభాతవార్త

సమాజంలో చదువే గొప్ప సంపదని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని మండల విద్యాధికారి కె.రాంబాబు అన్నారు.పది ఫలితాల్లో మండలస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన హిరమండలం పెద్దకోరాడ సన్‌స్కూల్ విద్యార్థులు పొన్నాన సుమంత్ 584, పోతల మోహన్‌కృష్ణ 581లను పాఠశాల కరస్పాండెంట్ జి.జ్యోతి అభినందన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ఎంఈఓ రాంబాబు, పిహెచ్‌సి వైద్యాధికారి సాయిగీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఎంఈఓ కె.రాంబాబు, వైద్యాధికారి సాయిగీత అభినందించి జ్ఞాపికను బహుకరించారు. పాఠశాల కరస్పాండెంట్ జి.జ్యోతి రూ.13వేల నగదు ప్రోత్సాహాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎల్.తవిటినాయుడు, ఎఎన్నార్, తల్లిదండ్రులు పోతల జగన్నాధరావు, సైలాడ పాపారావు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనీలమణి దుర్గ 14వ వార్షికోత్సవం

మెళియాపుట్టి, జూన్ 8 ప్రభాతవార్త



మండలం జోడూరు నీలమణి దుర్గమ్మ చల్లని దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని గ్రామస్తులు పలువురు కోరారు. మెళియాపుట్టి మండలంలోని జోడూరు గ్రామంలో గురువారం శ్రీనీలమణి దుర్గ పాతపట్నం అమ్మతల్లి 14వ వార్షికోత్సవం గ్రామ సహకారంతో ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామం పచ్చదనంగా ఉండాలని ఆలోచనతోనే ప్రతి సంవత్సరం వార్షికోత్సవం జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా పూజలు మరియు హోమము జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంతులు, చుట్టుప్రక్కల గ్రామస్తులు, గ్రామంలో చిన్న,పెద్ద పాలు పంచుకుని ఆలయ గర్భగుడి దగ్గర సందడి నెలకొంది.

# సదా మీ సేవలో ఆ నలుగురు సేవా సంఘం



మందస, జూన్ 8 ప్రభాతవార్త

మండలంలో పెద్దకేశుపురం గ్రామానికి చెందిన తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న గణేష్ అనే చిన్నారికి ప్రతినెల ఆ నలుగురు సేవాసంఘం ఆధ్వర్యంలో రక్తం ఇస్తున్న సంగతి విధితమే. గురువారం ఈ చిన్నారికి భావనపాడు గ్రామానికి చెందిన ఆ నలుగురు సభ్యులు రమేష్‌కుమార్ తమ రక్తాన్ని దానం చేశారు. రమేష్‌కుమార్‌కు ఆ నలుగురు వ్యవస్థాపకులు పిచ్చుక పాపారావు అభినందించారు. నిత్యం రక్తదానం చేస్తున్న ఆ నలుగురు సభ్యులకు మందస ఉద్దాన ప్రాంత వాసులు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్‌తో పాటు ఈశ్వరరావు, తేజ, ఆ నలుగురు సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూరీసర్వే

పలాస, జూన్ 8 ప్రభాతవార్త



భూసమస్యల పరిష్కారం కోసమే డ్రోన్‌తో భూరీసర్వే ప్రభుత్వం పారదర్శకంగా నిర వ్హిస్తుందని మున్సిపల్ చైర్మన్ గిరిబాబు అన్నారు. గురువారం పలాస, కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో టౌన్‌ప్లానింగ్ అధికారి సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించిన భూరీసర్వే కార్యక్రమంలో చైర్మన్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సరిహద్దు, భూసమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూరీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యాధునికమైన డ్రోన్ ద్వారా రీసర్వే చేయడంవలన పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా సరిహద్దులను గుర్తించడం జరుగుతుందని గ్రామంలో రీసర్వే చేయడానికి సిబ్బంది వచ్చినప్పుడు రైతులు తమ పాస్ పుస్తకాలను,డాక్యుమెంట్లును వారికి చూపించాలని కోరారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన డ్రోన్‌ఫ్లైలో మున్సిపల్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల భీభత్సం

నందిగాం, జూన్ 8 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఈదురుగాలులు భీభత్సం సృష్టించాయి. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్‌స్తంభాలు, చెట్లు కూలిపోయాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈదురుగాలులకు మామిడి తదితర పంటలు నేలరాలాయి. ఉదయం నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉండి వాతావరణంలో ఒక్కసారి మార్పులు చోటు చేసుకుని ఈదురుగాలులు వీయడంతో కంచివూరు, కామధేనువు, కృష్ణరాయపురం, హరిదాసుపురం, పెద్దలవునిపల్లి, కొండతెంబూరు, లట్టిగాం తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి నేలకొరిగాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిబ్బంది పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. లట్టిగాం నుంచి హరిదాసుపురం వెళ్లే మార్గంలో కంచివూరు వద్ద రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడంతో స్థానికులు స్పందించి వాటిని తొలగించారు.

# రానున్న ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



## టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

ఆమదాలవలస, జూన్ 8 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేసి టీడీపీ విజయానికి కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం శారదకళ్యాణ మండపంలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ మేనిఫెస్టోపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహానాడులో టీడీపీ పథకాలపై మేనిఫెస్టోలో పొందుపరిచారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లవల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందన్నారు. పేదలను ధనికులుగా మార్చే పథకం మహిళ సాధికారతకు దీపం పథకం, పలు పథకాలు రూపకల్పనతో వైసీపీ ప్రభుత్వంనకు వణుకు పుట్టుకొచ్చిందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యేవరకు శ్రమించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇప్పటి నుండే సైకో పాలనను, సైకో ముఖ్యమంత్రి పోయే వరకు ప్రతి కార్యకర్త శ్రమించాలని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపు జగదీష్, మరో మాజీ ఎమ్మెల్యే పీరుకట్ల విశ్వప్రసాద్, టీడీపీ నాయకులు పిఎంజి బాబు, మొదలవలస రమేష్, మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, నూకరాజు, అంబళ్ల రాంబాబు, బోర గోవిందరావు, శివ్వాల సూర్యం, అన్నెపు భాస్కరరావు, బోయిన సునీత, ప్రసాద్, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కంచిలిలో నీటిఎద్దడి

కంచిలి, జూన్ 8 ప్రభాతవార్త

కంచిలితో పాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. అత్యధిక వేసవి దృష్ట్యా కంచిలి, గొల్లకంచిలి, మెయిన్‌రోడ్డు, బల్యాపుట్టుగ కాలనీ, చుట్టుప్రక్కల గ్రామాల్లో నూతులు, బోరుబావులు చెరువులు ఎండిపోవడంతో మంచినీరు కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. మంచినీరు లేకపోయినప్పటికి సంబంధిత శాఖాధికారులు మంచినీరు కోసం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు లేనటువంటి ఎండలు తీవ్రత కావడంతో నీరు లేక గట్లు ఎండిపోయి నీరు కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీరు పంపిణీ కోసం అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. నీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. బోరుబావులు సైతం అడుగంటి పోవడంతో దాహార్తి తీరడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీరు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# దాన్ననపేటలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, జూన్ 8 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం దాన్ననపేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ రమణమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది, సిహెచ్.వెంకటేష్, రామారావు నిర్వహించారు.

# రోడ్డుకు ఓవైపుగుడి... మరోవైపు బార్



## -ఆందోళన వ్యక్తం చేస్తున్న పేట వాసులు

నరసన్నపేట, జూన్ 8 ప్రభాతవార్త

నరసన్నపేట పట్టణం పల్లిపేట జంక్షన్ వద్దనున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయం సమీపంలోనే బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. రోడ్డు ఇవతల శివాలయం ఉంటే అవతల బార్ ఉంది. మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయాల్సిన బార్‌ను పంచాయతీలో అనుమతులు ఇవ్వడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో బార్లను షిఫ్ట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఇందులో భాగంగా ఇచ్ఛాపురం నుంచి నరసన్నపేటకు షిఫ్టింగ్ చేశామని ఎక్సైజ్‌సిఐ రమణమూర్తి తెలిపారు.

# ప్రాథమిక సహకార పరపతి సంఘం సిబ్బంది పనితీరు భేష్

కొత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని సహకార పరపతి సంఘాల జిల్లా సహకార అధికారి ఎస్.సుబ్బారావు సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం కొత్తూరు సహకార సంఘంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం పరిధిలోని రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. సంఘం సిబ్బంది పనితీరు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఇదిలా ఉండగా సంఘం నందు గల గొడౌన్‌లను అద్దెకు తీసుకున్న శ్రీకాకుళం సివిల్‌సప్లయ్ వారు రూ.1,76,400 అలాగే మండల పరిషత్ కార్యాలయం వారు రూ.5,30,000లు నేటికి అద్దె బకాయి ఉండడం పట్ల అటు సివిల్ సప్లయ్ డిఎం శ్రీకాకుళం పట్ల ఇటు మండల పరిషత్ కార్యాలయం కొత్తూరు అధికారుల తీరు పట్ల ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్త పరుస్తూ తక్షణమే నోటీసులు జారీ చేయమని ఆదేశించినట్లు చింతాడ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సుబ్బారావుతో పాటు పిఆర్‌జెఓ ఎస్‌డి జి.శ్రీనివాసరావు, టెక్కలి ఎస్‌డిఎల్ సిఓ కె.రవిలిషార్, డిసిసిబి బ్యాంక్ ఏజిఎం రామకృష్ణ, డీసీసీబీ సూపర్‌వైజర్ ధర్మారావు, సంఘ సీఈఓ ఎస్.కృష్ణారావు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తి మృతి

జలుమూరు, జూన్ 8 ప్రభాతవార్త

మండలంలోని జోనంకి పంచాయతీ గంగాధరపేట వద్ద చల్లవానిపేట నుంచిసారవకోట వైపు వెళ్లే కారు అబ్బాయిపేటకు చెందిన కూన సూర్యనారాయణకు ఈ నెల 7 రాత్రి కారు ఢీకొంది. భార్య కూన అమ్మడమ్మ ఫిర్యాదు మేరకు జలుమూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సైపారినాయుడు వివరాలు మేరకు గంగాధరపేట జంక్షన్ వద్ద కిరాణా సామాన్లు తీసుకుని వచ్చుటకుగాను షాపుకు వచ్చి తిరిగి ఇంటికి వస్తుండగా ఎపి 30ఎన్ 8055 నెంబరు గల కారు గుద్దడంతో తల కుడివైపు బలమైన గాయం, కుడిపక్కటెముకులకు వాపుగాయము తగిలింది. శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. దీనిపై ఎస్సైపారినాయుడు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా పంపిణీ



సంతబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ కూర్మనాధపురం గ్రామానికి చెందిన కర్రి అప్పారావు కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకంను సర్పంచ్ పిలక బృందాదేవి రవికుమార్ గురువారం అందించారు. ఇటీవల అప్పారావు రహదారి ప్రమాదంలో మరణించిన విషయం తెల్సిందే. ఈ మేరకు వైఎస్సార్ ప్రమాదబీమా కింద మంజూరైన ఐదు లక్షలు రూపాయలు మృతుని భార్య ఈశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాడరేవు రవికుమార్, ఎంపీటీసీ లోపింటి రాములు, పంచాయతీ కార్యదర్శి ఉప్పాడ ఉమాపతి, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు కోళ్ల శ్రీరామ్, అక్కురపల్లి గవరయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సిబ్బందిపై చిందులేసిన వైద్యాధికారిణి

సంతబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఓ.పరిమళ గురువారం ఆసుపత్రి సిబ్బందిపై చిందులు వేసినట్లు తెలిసింది. విధులకు గైర్హాజరు అవుతున్న డమ్మీ సెలవు ధరఖాస్తుతో కాలం నెట్టుకొస్తున్న విషయం పలు పత్రికలు వెలుగులోకి తేవడంతో పై విధంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. మన ఆసుపత్రిలో రికార్డులు మీకు తెలియకుండా పాత్రికేయులకు సమాచారం ఎలా వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా విధుల దుమ్మాకు సంబంధించి ఉన్నత స్థాయి అధికారులు వైద్యాధికారిణిని మందలించి గైర్హాజరుకు గల కారణాలు అడిగినట్లు తెలిసింది. ఏది ఏమైనా దుమ్మా కొట్టి డమ్మీ సెలవు చీటీ పెట్టి విధులు నిర్వహిస్తున్న నౌపడ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణిపై ఉన్నతస్థాయి అధికారులు శాఖపరమైన దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# డీజీపురం హైస్కూల్ హెచ్ఎంగా చైతన్య

సంతబొమ్మాళి, జూన్8 ప్రభాతవార్త



మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కోత చైతన్య గురువారం బాధ్యతలు స్వీకరిస్తూ విధుల్లో చేరారు. ఈయన అంప్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న పి.జానకిరామయ్య మర్రిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రధానోపాధ్యాయులు చైతన్య సిబ్బంది పుష్పగుచ్చం అందించిస్వాగతం పలికారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యాప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సంతబొమ్మాళి మండలపరిధిలోని కొల్లిపాడు హైస్కూల్ హెచ్ఎం వాల్తేరుకి, బోరుభద్ర హెచ్ఎం నిమ్మాడకు, మర్రిపాడు హెచ్ఎం మాకివలసకి వల్లేవలస హెచ్ఎం ఇసకలపాలెంకు, జగన్నాధపురం హెచ్ఎం తాడివలస హైస్కూల్‌కి బదిలీ అయ్యారు.

# గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష కార్యక్రమం

సంతబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళిలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి ఆధ్వర్యంలో మలగాం పంచాయతీ, మలగాం సచివాలయం, మలగాం గ్రామంలో శుక్రవారం జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై ముందస్తు సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మలగాం సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మండల నాయకులు, అధికారులతో మాట్లాడుతూ అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నుల వివరాలు, సంక్షేమ పథకాలు అందని అర్హులు ఉన్నారా అని తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కార మార్గాలు తదితర అంశాలపై ఆమె పూర్తిస్థాయిలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, టెక్కలి ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సంతబొమ్మాళి ఎంపీపీ ప్రతినిధి మేరుగ అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కిల్లి గోవింద్, ఎఎంసీ చైర్మన్ ప్రతినిధి పరపతి మేనకేతనరెడ్డి, సచివాలయ సిబ్బంది మలగాం సర్పంచ్, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# వాలంటీర్లుకు నియామకం ఉత్తర్వులు అందజేత

కోటబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త



మండలంలోని పలు పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేస్తూ గురువారం ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు కస్తూరిపాడు, దంత, కిష్టపురం, అక్కయ్యవలస గ్రామాలకు చెందిన అర్హులను తన చాంబర్‌లో ఈ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్.వినోద్‌లు ఉన్నారు.



# రికార్డులు పరిశీలన

కోటబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త

వార్షికతనిఖీల్లో భాగంగా స్థానికపోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను గురువారం జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక పరిశీలిం చారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆరా తీసారు. సిసి కెమెరాల ఏర్పాటు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# మృతిచెందిన మహిళది నరసన్నపేట



కోటబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త

మండలం వాండ్రాడపంచాయతీ నర్సింగపల్లి గ్రామం సమీపంలో రాళ్లచెరువు గట్టుపై బుధవారం మృతి చెందిన మహిళ నరసన్నపేట హడ్కోకాలనీకిచెందిన జి.నీలమ్మగా గుర్తించారు. మృతురాలు భర్త ఐదేళ్ల క్రితం మృతి చెందగా నీలమ్మ గత కొంత కాలంగా మతిస్థిమితం లేక సంచరిస్తుందని తరచూ ఆమె ఇలాగే బయటకు వెళ్తుంటే విఆర్ఎగా పని చేస్తున్న తన కుమారుడు సింహాచలం వెతికి ఇంటికి చేర్చేవాడని అయితే గత మూడు రోజులుగా నీలమ్మ జాడ తెలియక ఆచూకీ తెలియలేదని మూడు రోజులు భోజనం కూడా లేకపోవడంతో నర్సింగపల్లి రాళ్ల చెరువు దగ్గర మృతి చెంది ఉందని పోలీసులు తెలిపారు. గురువారం పత్రికలు చూసి సమాచారం తెలుసుకుని తన కుటుంబ సభ్యులు రావడంతో మృతదేహం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై ఎస్‌కె మహమ్మద్ అలి తెలిపారు.

# పాతపట్నం నూతన ఎస్సైగా మహమ్మద్ యాసీన్

పాతపట్నం, జూన్ 8 ప్రభాతవార్త

పాతపట్నం మండల నూత ఎస్సైగా మహమ్మద్ యాసీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో శ్రీకాకుళం వన్‌టౌన్‌లో పని చేస్తూ పాతపట్నం ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గుట్కా, గంజాయి, అక్రమ మద్యం తరలింపు వంటివి అరికట్టేందుకు ఏఓబి బోర్డర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి.ప్రభాకరరావు డిపిటిసి శ్రీకాకుళంకు బదిలీఅయ్యారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ యాసీన్‌కు ఎస్సై జి.ప్రభాకరరావు, పోలీస్‌సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకే ఆసీస్ ఆలౌట్!

## ఓవల్ మ్యాచ్‌లో పుంజుకున్న భారత్ బౌలర్లు



**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఒకదశలో 73 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియాను ఆదుకున్నారు ఇద్దరూ భారత బౌలర్లను ఎదుర్కొనడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లనష్టానికి 327 పరుగులుచేసింది. మొదటిరోజే హెడ్‌సెంచరీచేస్తే స్మిత్ 95 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండోరోజు ఆటప్రారంభం అయిన కాసేపటికేస్మిత్‌సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో హెడ్ దూకుడుగా ఆడి 150 పరుగులుపూర్తిచేసాడు. ఈజోడీని విడదీసేందుకు షమీ, సిరాజ్ బౌన్సర్లు సంధించి విజయం సాధించారు. సిరాజ్ విసిరిన బౌన్సర్‌ను ఆడేక్రమంలో వికెట్‌కీపర్‌భరత్‌కు క్యాచ్ ఇచ్చిన హెడ్ 163 పరుగులతో పెవిలియన్‌చేరాడు. దీనితో 285 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే గ్రీన్‌ను ఆరుపరుగులకే షమీ ఔట్‌చేయగా స్టీవ్‌స్మిత్‌ను 121 పరుగుల వద్ద శార్దూల్ ఠాకూర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌స్టార్క్‌ను సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ డైరెక్ట్‌త్రో విసిరి రనౌట్‌చేసాడు. దీనితో రెండోరోజు లంచ్‌విరామం సమయానికి ఆసీస్ ఏడు వికెట్లనష్టానికి 422పరుగులుచేసింది. రెండోసెషన్‌లో అలెక్స్ కేరీ 48 జడేజా బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడాడు. అంపైర్ ఔటివ్వకపోవడంతో రివ్యూకోరిన రోహిత్ ఫలితం సాధించాడు. ప్యాట్‌కమిన్స్ తొమ్మిది, నాథన్ లియాన్‌తొమ్మిది కాసేపు ఢీకొన్నా సిరాజ్ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు పరిమితం అయింది. రెండోరోజు 108 పరుగుల వ్యవధిలో భారత బౌలర్లు ఏడు వికెట్లుతీసారు. మహ్మద్‌సిరాజ్‌కు నాలుగు వికెట్లు దక్కగా షమీ, శార్దూల్‌ఠాకూర్ చెరో రెండు వికెట్లుతీసారు. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. మొదటిరోజు ఆస్ట్రేలియా ఆడిన తీరుచూస్తే 550 ఆరువందలపరుగులుచేస్తుందనిపించింది. రెండోరోజు భారత్ బౌలర్లు పుంజుకుని వారిని కట్టడిచేసారు.



# 50 వికెట్ల రికార్డు సాధించిన సిరాజ్

## బిసిసిఐ అభినందనల ట్వీట్

**లండన్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ మహ్మద్‌సిరాజ్ అద్భుత ప్రదర్శనచేసాడు. తొలిరోజు ఖవాజాను డకౌట్‌చేసి వికెట్ల ఖాతా తెరిచిన సిరాజ్ రెండోరోజు ఉదయాన్నే హెడ్‌ను ఔట్‌చేసి భారత్‌కు కీలకబ్రేక్ ఇచ్చాడు. తర్వాత టెయిలెండర్లను పెవిలియన్‌చేర్చి ఆస్ట్రేలియాను 469 పరుగులకు పరిమితంచేయడంలో కీలకంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 28.3 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 108 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు.

దీనితో టెస్టుల్లో 50 వికెట్లను తీసిన రికార్డుసాధించాడు. 42వ భారత బౌలర్‌గా సిరాజ్‌నిలిచాడు. బిసిసిఐ హైదరాబాద్‌పేసర్‌ను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో చక్కగా బౌలింగ్‌చేసినసిరాజ్ ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు.

2020 డిసెంబరులో మెల్‌బోర్న్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన టెస్టుద్వారా సిరాజ్ టెస్టుల్లోకి అడుగుపెట్టాడు. 19వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సిరాజ్ ఇప్పటివరకూ 51 వికెట్లను తీసాడు.

తొలిటెస్టులోనే ఐదు వికెట్లు తీసిన సిరాజ్ అందివచ్చిన ఛాన్స్‌లన్నీ వినియోగించాడు. తొలిసిరీస్‌లోనే 13 వికెట్లుతీసినసిరాజ్ 2021లో ఇంగ్లండ్ గడ్డపై 21 వికెట్లు తీసాడు. సిరాజ్ తీసిన 50 వికెట్లలో 35 వికెట్లు విదేశాల్లోనే తీసాడు. దూకుడుగా ఆడే తత్వం ఉన్న సిరాజ్ ఆటలోనేకాకుండా మాటల్లోకూడా దూకుడుగానే ఉంటాడు.

# యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టులోకి మళ్లీ మొయిన్ ఆలీ



**లండన్:** ఇంగ్లండ్‌జట్టులోని ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీ సంచలన నిర్ణయం ప్రకటించాడు. టెస్టు రిటైర్మెంట్‌పై తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. 35 ఏళ్లమొయిన్ ఆలీ 2021 సెప్టెంబరులో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ కోచ్ మెక్‌కలమ్‌లు నచ్చచెప్పడంతో ఆతడు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు అంగీకరించాడు. దీనితో ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు మొయిన్ ఆలీనిఈనెల 16నుంచి ప్రనారంభం అవుతున్న యాషెస్ సిరీస్‌కు ఎంపికచేసింది. వాస్తవానికి యాషెస్ తొలి రెండు టెస్టులకు ఇంగ్లండ్ ఇదివరకేజట్టునుప్రకటించింది. ఐర్లాండ్‌తోమ్యాచ్ సందర్భంగా ఆజట్టు కీలకస్పిన్నర్ జాకలీచ్ గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో యాషెస్ మొత్తానికి దూరం అయ్యాడు. లీచ్‌స్థానంలో ఆల్‌రౌండర్లు రెహాన్ అహ్మద్, విల్‌జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లలో ఎవరో ఒకరిని ఇసిబి జట్టులోకి తీసుకుంటుందని భావించారు. కానీ మొయిన్ ఆలీమాదనే ఇసిబి నమ్మకం పెంచుకోవడంతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకునేలా ఒప్పించి జట్టులోకి తీసుకుంది. 2021లో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆలీ అప్పటినుంచి కనీసం రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఆడలేదు. ఆలీరాకతో ఇంగ్లండ్ స్పిన్ యూనిట్ బలం అవుతుందనిఇసిబి విశ్వసిస్తోంది. ఇప్పటివరకూ 64 టెస్టులాడిన ఆలీ ఐదు సెంచరీలతో 2914 పరుగులుచేసాడు. 112 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 195 వికెట్లుతీసాడు. యాషెస్‌లోభాగంగా తొలిరెండు టెస్టులకు ఇంగ్లండ్‌జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, జానీ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, డాన్‌లారెన్స్, ఒలిపోప్, మాథ్యూపాట్స్, ఒలిరాబిన్‌సన్, జోరూట్, జోష్‌టంగ్, క్రిస్‌వోకన్స, మార్క్‌వుడ్, మొయిన్ ఆలీలు ఉన్నారు.



# టీమిండియాకు సవాల్ విసిరిన స్టీవ్‌స్మిత్

**లండన్:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌కు టీమిండియాతో మ్యాచ్ ఆడటం అంటే ఎంతో తహతహలాడతాడు. టీమిండియాతో టెస్టుల్లో మంచి ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ ఒక్కసారి క్రీజులోకి వచ్చాడంటే ఔట్‌చేయడం మహాకష్టం. టీమిండియాకు కొరకరాని కొయ్యగా తయారయిన స్మిత్ తాజాగా మరో సెంచరీతో మెరిసాడు. టెస్టుల్లో టీమిండియాపై మంచి రికార్డు కలిగిన స్మిత్ ఈసారి ప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌లో సెంచరీమార్క్ అందుకున్నాడు. 229 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్న స్మిత్‌కు టెస్టుల్లో ఇది 31వ సెంచరీకాగా టీమిండియాపై తొమ్మిదోసెంచరీ. ఈనేపథ్యంలో స్మిత్ ఒక అరుదైన రికార్డుసాధించాడు. టీమిండియాపై టెస్టుల్లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్లలో రూట్‌తోకలిసి స్మిత్ తొమ్మిదిసెంచరీలు సంయుక్తంగాచేసి తొలిస్థానంలో నిలిచాడు. తర్వాతస్థానంలో రికీ పాంటింగ్, వివ్‌రిచర్డ్స్, సర్ గ్యారీ ఫీల్డ్‌సోబర్స్‌లు ఎనిమిదేసి సెంచరీలతో నిలిచారు. కాగా స్టీవ్‌స్మిత్ 111 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టాడు.

# ఆసియాకప్ టోర్నీకోసం ఐసిసిని ఆశ్రయించిన పాక్‌బోర్డు



**కరాచి:** ఆసియాకప్ నిర్వహణపై కొనసాగుతున్న వివాదంపై జోక్యంచేసుకుని పరిష్కరించాలని పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించింది. పాకిస్థాన్‌కు ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కాయి. తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించడం కుదరదని బిసిసిఐ తేల్చిచెప్పినసంగతి తెలిసిందే. భారత్ పాకిస్థాన్‌రాకుంటే భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్ తాము బాయ్‌కాట్‌చేస్తామని పాక్ బెదిరించింది. అయినా కూడా బిసిసిఐ దిగిరాలేదు. తమ జట్టును పాక్‌కు పంపించలేమని, ఆసియాకప్‌ను తటస్థ వేదికలో నిర్వహించాలని డిమాండ్‌చేసింది. తమ ఆతిథ్య హక్కులు కోల్పోడానికి పాక్ సుముఖంగా లేదు. ఈక్రమంలో పిసిబి ఛైర్మన్ నజామ్‌సేథీ కొత్తప్రతిపాదనచేసారు. రెండుదశల్లో ఆసియాకప్‌నిర్వహించాలని సూచించాడు. ఒకదశలో పాకిస్థాన్ మిగిలిన జట్లమ్యాచ్‌లు జరుగుతాయని, భారత్‌తో జరిగే మ్యాచ్‌లు అన్నింటినీ యుఎఇలో నిర్వహిస్తామని అలాగే టోర్నీ ఫైనల్‌కూడా అక్కడే ఉంటుందని తెలిపింది. భారత్‌ఫైనల్‌కు చేరకపోయినా ఆమ్యాచ్‌మాత్రం యుఎఇ వేదికగానే కొనసాగిస్తామని చెప్పింది. ఈ హైబ్రిడ్‌మోడల్‌పైనా బిసిసిఐ స్పందించలేదు. ఈమోడల్‌పై ఆసియా మండలిలోని ఇతర సభ్యదేశాలు కూడా ఆసక్తిచూపించలేదు. ఈ క్రమంలో టోర్నీని శ్రీలంక వేదికగా నిర్వహించాలన్న వాదన వచ్చింది. ఇందుకు పాకిస్థాన్ సుతరామూ అంగీకరించలేదు. తమకు న్యాయంచేయాలంటూ పిసిబి చీఫ్ నజామ్‌సేథీ ఇపుడు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించాడు. తమ హైబ్రిడ్‌మోడల్‌కు ఆమోదం లభించేలాచూడాలనికోరాడు. లేదంటే తర్వాతపాక్‌లోజరిగే ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలోకూడా సమస్య వస్తుందని ఐసిసి టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది.

# ఆర్‌బిఐ రెపో రేట్లు యధాతథం

# టెక్ మహీంద్రాలో ఎల్ఐసి వాటాల పెంపు

**ముంబై, జూన్ 8:** దేశంలోని ప్రభుత్వ బీమా సంస్థ ఎల్ఐసి అనేక కంపెనీల్లో పెట్టుబడులను పెడుతుంటుంది. పాలసీని విక్రయం ద్వారా ప్రజల నుంచి సేకరించిన సొమ్మును ఈక్విటీ మార్కెట్లలో, ప్రభుత్వ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది. ఈ క్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓపెన్ మార్కెట్ కొనుగోలు ద్వారా ఐటి సంస్థ టెక్ మహీంద్రా లిమిటెడ్‌లో తన పెట్టుబడుల వాటాను సుమారు 2శాతం మేర పెంచుకుంది. ఈ క్రమంలో ఎల్ఐసి 1.9 కోట్ల షేర్లను సగటున రూ.1,050.77 ధరకు కొనుగోలు చేసినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. నవంబరు 21, 2022- జూన్ 6, 2023 మధ్య కాలంలో ఇన్సూరెన్స్ దిగ్గజం రూ.2వేల కోట్ల విలువైన అదనపు షేర్లను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో ఎల్ఐసి హోల్డింగ్స్ 8.84 శాతానికి పెరిగాయి. ఈ వార్తలు వెలువడిన నేపథ్యంలో టెక్ మహీంద్రా షేర్లపై ఇన్వెస్టర్ల ఫోకస్ పెరిగింది. అనేక మంది టెక్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గురువారం మార్కెట్లో టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం ఎన్ఎస్ఇలో రూ.1,101 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన షేర్లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో షేరు ధర రూ.1,091.60 వద్ద కొనసాగుతోంది. 2023లో ఇప్పటివరకు స్టాక్ దాదాపు 8శాతానికిపైగా రాబడిని అందించింది. అలాగే స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,165వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర 943.70 రూపాయలు వద్ద ఉంది.



**ముంబై, జూన్ 8:** నిపుణులు, పరిశ్రమ వర్గాలు, మార్కెట్లు ఊహించినట్లుగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి కూడా వడ్డీరేట్లను పెంచకూడదని నిర్ణయించింది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేస్తూ ఊరటను ప్రకటించింది. ఎంపిసి తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. ఎంపిసి సమావేశంలో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు తాజా ప్రకటన వెలువడింది. నేటి పాలసీలో



వడ్డీరేట్లను హోల్డ్‌లో ఉంచడానికి ప్రధాన కారణం దేశ సెంట్రల్ బ్యాంకు ద్రవ్యోల్బణం అంచనాలను తగ్గించడం. దీనికి తోడు వినియోగదారుల ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి 2023లో 5.7శాతం నుంచి ఏప్రిల్ 2023లో 18 నెలల కనిష్టమైన 4.7శాతానికి తగ్గింది. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం తగ్గింపు కోసం వడ్డీరేట్లను స్థిరంగా ఉంచాలని కమిటీ నిర్ణయించింది. మార్కెట్లో అనేక మంది ఆర్థికవేత్తలతో పాటు, ఇండస్ట్రీ వర్గాలు గత కొన్ని రోజులుగా వడ్డీరేట్ల పెంపు బ్రేక్ కొనసాగుతుందని ఆశించారు. ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్టస్థాయిల వద్ద ఉన్నందున ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతోంది. రానున్న సమావేశాల్లో కూడా ఇదే ధోరణిని రిజర్వ్ బ్యాంకు కొనసాగించవచ్చని తెలుస్తోంది. తద్వారా వచ్చే యేడాది ప్రారంభంలో రేట్ల తగ్గింపులకు వెళ్లవచ్చని నిపుణులు ప్రస్తుతానికి అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో ద్రవ్యోల్బణం అంచనాలను 5.2శాతం నుంచి 5.1శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. రానున్న కాలంలో నమోదయ్యే ద్రవ్యోల్బణం డేటా ప్రకారం నిర్ణయాలు వేగంగా మారే అవకాశం ఉంది. అలాగే రానున్న యేడాది కాలంలో బ్యాంక్ ఫిక్స్డ్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది.

# డిపాజిట్లపై వడ్డీరేట్ల ఎఫెక్ట్ నిల్

**ముంబై, జూన్ 8:** జూన్ 8న ముగిసిన మానిటరీ పాలసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంకు ప్రజలకు అతిపెద్ద ఊరటను ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే ఈ సారి కూడా రెపోరేటును 6.50 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. తాజా ప్రకటన పర్సనల్ లోన్, హోమ్ లోన్, కార్ లోన్ వంటి రుణాలు పొందిన వారికి పెద్ద ఊరటను అందిస్తోంది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేయడం వల్ల వారిపై కొత్త భారం పడలేదు. ఇప్పటికే యేడాదికి పైగా అధిక వడ్డీ రేట్లు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం విదితమే. ఇకపై రేట్ల పెంపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. కాబట్టి గృహ రుణాలు పొందాలనుకునే వారు ఇప్పుడు కలలను నెరవేర్చుకునేందుకు ముందుకు వెళ్లొచ్చు. మే 2022 నుంచి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటును 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. తాజాగా రేట్లలో మార్పులుండవని చెప్పడం ఫిక్స్‌డ్ డిపాజిటర్లకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. ఇకపై డిపా జిట్ రేట్లు పెరిగే అవకాశం కనిపించడం లేదు కాబట్టి, ఇప్పుడు డబ్బులు డిపాజిట్ చేయాలనుకునే వారికి మంచి సమయంగా చెప్పుకోవచ్చు. రానున్న కాలంలో రేట్లు తగ్గే అవకాశం ఉన్నందున హోమ్ లోన్ తీసుకోవాలనుకునే వారు కూడా ముందుకు వెళ్లొచ్చని ఫైనాన్స్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం 7-8 శాతం వడ్డీని, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 9శాతానికిపైగా వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ఇదే సమయంలో సీనియర్ సిటిజన్లకు సాధారణ కస్టమర్ల కంటే 0.50 శాతం అదనంగా రేట్లను అందిస్తున్నాయి. దేశంలోని వివిధ బ్యాంకులు అందిస్తున్న వడ్డీరేట్లను గమనిస్తే, ఆర్‌బిఎల్ బ్యాంకు 3.50 శాతం నుంచి 7.80శాతం, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.75శాతం, కరూర్ వైశ్యా బ్యాంకు 4శాతం నుంచి 7.50శాతం, కెనరా బ్యాంకు 4శాతం నుంచి 7.25శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.25శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3శాతం నుంచి 7.25శాతం, ఎస్‌బిఐ 3శాతం నుంచి 7.10 శాతం, బంధన్‌బ్యాంకు 3శాతం నుంచి 8శాతం, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 9.10శాతం, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.25శాతం, ఐఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4 శాతం నుంచి 8.50శాతం, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి 9శాతం, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8.25శాతం, ఈక్విటీస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.50శాతం నుంచి 8.50 శాతంగా ఉన్నాయి.



# రూ.500 నోట్లు కొనసాగిస్తాం: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, జూన్ 8:** నరేంద్ర మోడీ ప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసి, ఆ వెంటనే రూ.500, రూ.2000 కొత్త నోట్లను తీసుకొచ్చింది. పెద్ద నోట్ల రూపంలో నల్లధనం పేరుకుపోతుందని చెప్పి రద్దు చేసిన ప్రభుత్వం, రూ.2వేల నోటును తేవడం ఏంటనే విమర్శలు వచ్చాయి. రూ.2వేల నోటును కూడా తర్వాత రద్దు చేస్తారనే అంచనాలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. వాటిని నిజం చేస్తూ రూ.2వేల నోటును ఉపసంహరించుకుంటున్నట్లు ఇటీవలే ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసింది. ఈ యేడాది సెప్టెంబర్ చివరి వరకు బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం కల్పించడం తెలిసిందే. ఇక రూ.500 నోటును కూడా రద్దు చేయవచ్చనే అభిప్రాయాలు ఇప్పుడు తెగ వ్యాప్తిలోకి వస్తున్నాయి. ఇదే ప్రశ్నను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్‌ను మీడియా ప్రతినిధులు గురువారం అడిగారు. ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటించే సమావేశంలో ఇది చోటు చేసుకుంది. దీనికి గవర్నర్ శక్తికాంతదాస్ సూటిగా సమాధానం ఇచ్చారు. 'ఆర్‌బిఐ రూ.500 నోట్లను వెనక్కి తీసుకోవాలని అనుకోవడం లేదు. లేదా రూ.1000 నోట్లను ప్రవేశపెట్టాలని కూడా అనుకోవడం లేదు. దయచేసి దీనిపై వదంతులు తీసుకురావద్దని ప్రజలను కోరుతున్నాను' అని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ప్రతిపాదన లేని విషయాన్నే గవర్నర్ చెప్పగలరు కానీ, భవిష్యత్తులో ఇది జరగబోదని ఎవరూ చెప్పలేరన్నది విశేషం. ఇక వ్యవస్థలో ఉన్న రూ.2వేల నోట్లలో సగం మేర ఇప్పటికే బ్యాంకుల్లోకి వచ్చాయని శక్తికాంతదాస్ తెలిపారు. వెనక్కి వచ్చిన రూ.2వేల నోట్ల విలువ రూ.1.80 లక్షల కోట్లు ఉంటుందన్నారు. అంటే మొత్తం మీద వ్యవస్థలో రూ.3.62 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు ఉన్నాయి. వెనక్కి వచ్చిన రూ.1,80 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లలో 85శాతాన్ని ప్రజలు ఖాతాల్లో డిపాజిట్ చేసుకోగా, మిగిలిన 15 శాతాన్ని బ్యాంకులకు వచ్చి మార్చుకుని తీసుకెళ్లినట్లు దాస్ తెలిపారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఉదయం అప్రమత్తంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాల ప్రకటన తర్వాత పుంజుకున్నాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు లాభాల్లోకి మళ్లాయి. కానీ ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయడం కోసం కఠిన విధాన వైఖరిని అవలంబిస్తామని ఆర్‌బిఐ ప్రకటించడం సెంటిమెంటును దెబ్బతీసింది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ అనిశ్చితులు ఎదుర్కొంటోందని, అది భారత్‌పై కూడా ప్రభావం చూపుతుందనడం కూడా ఇన్వెస్టర్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స్ 294.32 పాయింట్లు క్షీణించి 62,848.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 91.85 పాయింట్లు నష్టపోయి 18,634.55 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్ర బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి.

# వాణిజ్యం

## రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులకు ఆర్‌బిఐ ఓకే

**ముంబై, జూన్ 8:** కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు ఆర్‌బిఐ తాజా ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇ-రూపీ వోచర్ల జారీ, రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డుల జారీ వాటిలో ముఖ్యమైనవి. బ్యాంకింగేతర ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్లు (పిపిఐ) జారీదారులు కూడా ఇ-రూపీ వోచర్లను ఇచ్చేందుకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే ఇ-రూపీ జారీ, రిడెమ్షన్‌ను మరింత సులభతరం చేసేలా, వీటిని వ్యక్తుల తరపున కూడా జారీచేసేందుకు అనుమతించింది. ఇ-రూపీ వోచర్ల ప్రయోజనాలను మరింత ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని ఆర్‌బిఐ తెలిపింది.




తద్వారా డిజిటల్ చెల్లింపులు మరింత పుంజుకుంటాయని పేర్కొంది. ఇప్పటి వరకు ఇ-రూపీని ఎన్‌పిసిఐ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 11 బ్యాంకులు మాత్రమే జారీచేస్తున్నాయి. ఈ వ్యవస్థలో ఒక క్యూఆర్ కోడ్ లేదా ఎస్ఎంఎస్ స్ట్రింగ్ వోచర్‌లను లబ్ధిదారుడి మొబైల్ ఫోన్‌కి పంపిస్తారు. వీటినే ఇ-రూపీగా భావించవచ్చు. అందులో నిర్దేశిత డబ్బును ముందే లోడ్ చేసి పెడతారు. ఒక రకంగా చెప్పాలంటే ఇవి ప్రీపెయిడ్ గిఫ్ట్ వోచర్ల లాంటివే. ఈ వోచర్ లేదా క్యూఆర్ కోడ్‌ను లబ్ధిదారుడు తనకు అవసరమైన చోట అంటే సంబంధిత సేవలు అందేచోట వినియోగించుకోవచ్చు. దీనికి బ్యాంకు, యాప్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి మధ్యవర్తిత్వ వేదికలేవీ అవసరం లేదు. విదేశాలకు ప్రయాణిస్తున్న భారతీయులకు అందుబాటులో ఉండే చెల్లింపుల వ్యవస్థను ఆర్‌బిఐ మరింత విస్తరించింది. విదేశాల్లోని ఎటిఎంలు, పిఒఎస్ మెషీన్లు, ఆన్‌లైన్ మర్చంట్ల వద్ద ఉపయోగించుకునేలా రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను జారీచేసేందుకు బ్యాంకులకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే రూపే డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డులను విదేశీ భూభాగాల్లోనూ జారీచేసేందుకు అనుమతించింది. ప్రపంచ వ్యాప్తంగా రూపే కార్డుల వినియోగం పెరుగుతుందని శక్తికాంత దాస్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.